

**ఆస్తులను ప్రైవేట్ సంస్థలకు ఎలా ధారాదత్తం చేస్తారు?**


Yuvatharam Telugu Daily

RNI APTEL/2023/88231

# యువతరం

ఎడిటర్ : ఆర్. చంద్రశేఖర్ రావు

The Voice of youth

Postal Regd.No. KNL/3-77(D)/2025-2027

తెలుగు దినపత్రిక



**విలేఖరులు కావలెను**

రెండు తెలుగు రాష్ట్రాలలో నూతనంగా ప్రారంభించిన **యువతరం** తెలుగు దినపత్రిక లో పనిచేయడానికి జిల్లా ప్రతినిధులు, నియోజకవర్గ ప్రతినిధులు, మండల స్థాయి విలేఖరులు కావలెను.

సంప్రదించవలసిన నెంబర్

**9989924749**
**7013007309**



ప్రచురణ : కర్నూలు, అనంతపురం | సంపుటి : 03 | సంచిక : 265, | పేజీలు : 08, | వెల రూ. 4 రూ/ | గురువారం 23- 04 - 2026

PUBILSHED FROM RANGAREDDY, HYDERABAD, circulated by Adilabad,Bhadradri Kothagudem,Hanumakonda. Jagtial,,Jangoan,Jayashankar Bhupalapally,Jogulamba Gadwal, Kamareddy,Karimnagar,Khammam, Kumuram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak ,Medchal Malkajgiri, Mulugu, Nagarkurnool,Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad,


## 'ఇరాన్ మాతో ఒప్పందానికి రావడం తప్ప వారికి మరో మార్గం లేదు.

- కాల్పుల విరమణపై ట్రంప్ కీలక ప్రకటన!
- ఇరాన్, అమెరికా మధ్య రెండో విడత శాంతి చర్చలపై సందిగ్ధత కొనసాగుతున్న వేళ కాల్పుల విరమణ ఒప్పందంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటన చేశారు.



ఇరాన్, అమెరికా మధ్య రెండో విడత శాంతి చర్చలపై సందిగ్ధత కొనసాగుతున్న వేళ కాల్పుల విరమణ ఒప్పందంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటన చేశారు. పాకిస్తాన్ అభ్యర్థన మేరకు కాల్పుల విరమణను మరోసారి పొడిగిస్తూ మిగతా 2లో

## మధ్యప్రాచ్య దేశాలు తమ భవిష్యత్తును తామే నిర్ణయించుకోవాలి

- ప్రస్తుతం హర్ముజ్ విషయంలో తీవ్ర ప్రతిష్టంభన నడుస్తోంది. అమెరికా, ఇరాన్ రెండు దేశాలు పట్టు వదలకుండా భీష్మించుకొని కూర్చువడంతో తీవ్ర ఉద్రిక్తకర పరిస్థితులు నెలకొన్నాయి
- హర్ముజ్ జలసంధిలో రవాణాను పునరుద్ధరించాలని ఇరు దేశాలు యుద్ధాన్ని వీడి శాంతి బాట పట్టాలని హితవు పలికారు.



ప్రస్తుతం హర్ముజ్ విషయంలో తీవ్ర ప్రతిష్టంభన నడుస్తోంది. అమెరికా, ఇరాన్ రెండు దేశాలు పట్టు వదలకుండా భీష్మించుకొని కూర్చువడంతో తీవ్ర ఉద్రిక్తకర పరిస్థితులు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో ఎట్టకేలకు చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ స్పందించారు. హర్ముజ్ జలసంధిలో మిగతా 2లో

## షా ఫార్ములాతో ఏపీకి 38 ఎంపీ సీట్లు



- నియోజకవర్గాల పునర్విభజన విషయంలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా ప్రతిపాదించిన 50 శాతం పెంపు ఫార్ములా ఏపీకి మేలు చేస్తుందని రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు.
- అలా కాకుండా 2026 జనాభా లెక్కల ప్రకారం అయితే.. ప్రస్తుతమున్న 25 స్థానాల్లో 5 సీట్లకు కోతపడుతున్నారు
- చట్ట సభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లు వీగిపోవాలనే ఒకే లక్ష్యంతో విపక్షాలు పనిచేశాయని, మహిళలకు అన్యాయం చేసిన విపక్షాలు క్షమాపణ చెప్పాలని పురందేశ్వరి డిమాండ్ చేశారు.

నియోజకవర్గాల పునర్విభజన విషయంలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా మిగతా 2లో

- ★ జిల్లాల వారీగా ఫెర్టిలిటీ రేట్ వివరాలను వివరించిన అధికారులు
- ★ అత్యధికంగా కడపలో 1.99, అత్యల్పంగా విశాఖలో 1.32 శాతంగా టోటల్ ఫెర్టిలిటీ రేటు
- ★ ప్రస్తుతం రాష్ట్రంలో 1.5 సగటుతో టోటల్ ఫెర్టిలిటీ రేటు నమోదు అయినట్టు వెల్లడించిన అధికారులు
- ★ ఈ లక్ష్యం 2.1కి పెంచడానికి తగిన కార్యాచరణ చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు దిశానిర్దేశం
- ★ ఈ సమీక్షకు హాజరైన వైద్యారోగ్యశాఖ, ఆర్థిక, స్వర్ణవార్డు గ్రామ శాఖ, కార్మిక, మహిళా శిశు సంక్షేమ శాఖ ఉన్నతాధికారులు
- ★ పిఠాపురంలో జరిగిన ప్రొటోకాల్ అంశంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పందించారు.
- ★ ఈ ఘటనపై ఆయన తీవ్ర అసహనం వ్యక్తం చేస్తూ, పార్టీ నేతలు ఐక్యంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు.

రాష్ట్రంలో పాపులేషన్ మేనేజ్మెంట్ విధానం అమలుపై ముఖ్యమంత్రి

## చంద్రబాబు నాయుడు సమీక్ష

**నేతల తీరుపై సీఎం చంద్రబాబు ఆగ్రహం**

**గొడవలు పడటం సరైన పద్ధతి కాదు: సీఎం**

**అమరావతి పనులకు వేగంగ ఇసుక, కంకర**

**పాపులేషన్ మేనేజ్మెంట్‌పై చేపట్టాల్సిన చర్యలపై చర్చ**



పిఠాపురంలో జరిగిన ప్రొటోకాల్ అంశంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పందించారు. ఈ ఘటనపై ఆయన తీవ్ర అసహనం వ్యక్తం చేస్తూ, పార్టీ నేతలు ఐక్యంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. ఈ అంశంపై తెలుగుదేశం పార్టీ ఏపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావుతో సీఎం మాట్లాడి పూర్తి వివరాలు తెలుసుకున్నారు. టీడీపీ నేతలు ప్రొటోకాల్ పేరుతో, ఫ్లెక్సీల్లో ఫొటోల ప్రాధాన్యం కోసం ఘర్షణ పడటం సరికాదని సీఎం వ్యాఖ్యానించారు .పిఠాపురం ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ సమావేశం సందర్భంగా జరిగిన ఈ వివాదంలో మాజీ ఎమ్మెల్యే వర్మ వ్యవహరించిన తీరు సరికాదని మిగతా 2లో

దస్తగిరి హత్యతో చంద్రబాబు

## డైవర్షన్ రాజకీయం

ఈ కేసులో నిత్యానందరెడ్డిని ఇరికించడమే ధ్యేయం
మంత్రుల తప్పుడు ఆరోపణలు, ఎల్లో మీడియా కట్టు కథలు
సుప్రీం స్టేట్మెంట్ నేపథ్యంలో వివేకా హత్యను ఇకపై వాడుకోలేమనే నిర్ణయం
అందులో భాగంగానే రియల్ ఎస్టేట్ వ్యాపారి దస్తగిరి హత్యను తెరపైకి తెచ్చారు
పదే పదే మంత్రులతో మట్లాడించి వైయస్సార్సీపీ మీద బురదజల్లే కుట్ర



మావిగన్ పై ప్రజల్లో జరుగుతున్న చర్చ వల్ల ప్రభుత్వానికి నష్టమని గ్రహించి ప్రభుత్వ వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించడానికి దస్తగిరి హత్యతో కూటమి ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్‌కి తెర లేపిందని వైయస్సార్సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జూపూడి ప్రభాకర్‌రావు ఆరోపించారు. తాడేపల్లి పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ రెండు వర్గాల ఘర్షణ నేపథ్యంలో దస్తగిరిని కడప రిమ్స్‌లో నరికి చంపితే, దిగజారిన శాంతిభద్రతలకు సమాధానం చెప్పాల్సిన మిగతా 2లో

## భారత్‌ను తాకితే 'డాట్ డాట్ డాట్'..



- పహల్గాం ఉగ్రదాడికి ఏడాది
- జర్మనీ నుంచి పాక్‌కు హెచ్చరికలు జారీ చేసిన రాజ్‌నాథ్
- భారత్ సైనిక శక్తి మరింత పెరిగిందని వ్యాఖ్య

పహల్గాం ఉగ్రదాడి జరిగి నేటికి సరిగ్గా ఏడాది. పహల్గాం సమీపంలోని బైసరణ్ వ్యాలీలో పర్యాటకులపై జరిగిన ఘోర ఉగ్రదాడిలో 26 మంది అమాయకులు మిగతా 2లో

చంద్రబాబు, రేవంత్ రెడ్డి మధ్య

## రహస్య ఒప్పందాలు ఉన్నాయి

**సీమ ప్రాజెక్టులను చంద్రబాబు గాలికి వదిలేశారు.**

- సీమ నీటి హక్కుల కోసం వైసీపీ పోరాటానికి సిద్ధమవుతోందన్న కాకాణి
- రాష్ట్ర ప్రయోజనాల విషయంలో చంద్రబాబు మెతక వైఖరి ప్రదర్శిస్తున్నారని విమర్శ
- రాయలసీమ నీటి హక్కుల కోసం వైసీపీ పోరాటానికి సిద్ధమవుతోందని మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ప్రకటించారు.



రాయలసీమ నీటి హక్కుల కోసం వైసీపీ పోరాటానికి సిద్ధమవుతోందని మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ప్రకటించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు మిగతా 2లో

మాజీ సీఎం నాదెండ్ల

## భాస్కర్ రావు కన్నుమూత

**హైదరాబాద్ కాంటినెంటల్ ఆసుపత్రిలో కన్నుమూత**

- అనారోగ్య, వృద్ధాప్య సమస్యలతో నాదెండ్ల కన్నుమూత
- సాయంత్రం 4 గంటలకు పంజాగుట్ట శ్మశానవాటికలో అంత్యక్రియలు
- 1984లో నెల రోజుల పాటు సీఎంగా ఉన్న నాదెండ్ల
- నాదెండ్ల వయసు 90 సంవత్సరాలు




సీనియర్ నేత, మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కర్‌రావు ఇక లేరు. కొంతకాలంగా అనారోగ్యంగా ఉన్న ఆయన ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స మిగతా 2లో

## అద్భుత ఆంధ్రాను చూడండి



- ఆంధ్రప్రదేశ్ పర్యాటకంపై నీతి ఆయోగ్ ప్రశంసలు కురిపించింది.
- దేశంలోని వివిధ రాష్ట్రాల వైవిధ్య భరితమైన సాంస్కృతిక, ఆధ్యాత్మిక, సహజ సౌందర్యాన్ని ప్రపంచానికి పరిచయం చేస్తూ...ఆంధ్రప్రదేశ్ పర్యాటకంపై నీతి ఆయోగ్ ప్రశంసలు కురిపించింది.
- దేశంలోని వివిధ రాష్ట్రాల వైవిధ్య భరితమైన సాంస్కృతిక, ఆధ్యాత్మిక, సహజ సౌందర్యాన్ని ప్రపంచానికి పరిచయం చేస్తూ విడుదల చేసిన 'దివ్య భారత్ – ఏ విండో టు ది సోషల్ ఆఫ్ ఇండియా' నివేదికలో రాష్ట్ర పర్యాటక రంగానికి నీతి ఆయోగ్ పెద్దపీట వేసింది. మిగతా 2లో

- ఆయన రాజకీయ అనుభవం తరతరాలకు ఆదర్శమని వ్యాఖ్య
- పులివెందులలో ఘన స్వాగతం పలికిన ప్రజలు
- నేతలు, కార్యకర్తలకు పేరు పేరునా పలకరింపు
- సెల్ఫీలు, కరచాలనానికి పోటీపడిన జనం
- అందుకే ప్రజలకు, ప్రశ్నించే గొంతుకలకు భయపడుతున్నారు
- ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య అధ్యక్షుడు కాకర్ల వెంకట్రామిరెడ్డి చేసిన తప్పేంటి?
- సీఎంను సూటిగా ప్ర శ్నించిన వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్
- ఉద్యోగుల సమస్యలు పరిష్కరించమని అడగడమే ఆయన చేసిన నేరమా?
- హామీలు ఎప్పుడు అమలు చేస్తారని అడిగితే రెడ్‌బుక్ రాజ్యాంగాన్ని ప్రయోగిస్తారా?
- అతన్ని డిస్మిస్ చేశారంటే మీరు భయపడిపోతున్నారనే కదా..

## ధైర్యంగా ఉండండి

**నాదెండ్ల భాస్కరరావు మరణం రాష్ట్రానికి తీరని లోటు: జగన్**

**ఏపీ రాజకీయాల్లో నాదెండ్లది విశిష్ట స్థానమని కితాబు**

**కష్టాల్లో ఉన్న వారికి వైఎస్ జగన్ భరోసా**

**చంద్రబాబూ.. తప్పు చేస్తున్నారు**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కరరావు ఈ రోజు కన్నుమూసిన సంగతి తెలిసిందే. వృద్ధాప్య సమస్యలతో బాధపడుతున్న ఆయన హైదరాబాద్ లోని కాంటినెంటల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూశారు. ఆయన మృతి పట్ల మిగతా 2లో



శవరాజకీయాలు మంచిది కాదు..

## ఇకనైనా మానుకోండి



- మంత్రి సవిత భావోద్వేగ వ్యాఖ్యలు
- ఇకనైనా మానుకోండి..
- వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడి పై మంత్రి సవిత తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.
- జగన్‌కు కేవలం దోచుకోవడం, దాచుకోవడం మాత్రమే తెలుసని, ఆయన ఇకనైనా తన "సైకో" ఆలోచనలను మానేయాలని హితవు పలికారు.

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడి పై మంత్రి సవిత తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మిగతా 2లో

## ‘ఇరాన్ మాతో ఒప్పందానికి రావడం తప్ప వారికి మరో మార్గం లేదు.

నిర్ణయం తీసుకున్నట్లు ట్రంప్ తన సామాజిక మాధ్యమం ట్రూత్ వేదికగా పోస్టు చేశారు. అయితే ఇరాన్ పోర్టుల దిగ్బంధనం మాత్రం కొనసాగుతుందని తెలిపారు.ఇరాన్ తమతో ఏకీకృత ఒప్పందానికి వచ్చే వరకు, శాంతి చర్చలు ముగిసేవరకు కాల్పుల విమరణ కొనసాగుతుందని స్పష్టం చేశారు. పాక్ ఫీల్డ్ మార్షల్ ఆసిమ్ మునీర్, ప్రధాని షెహబాజ్ షరీఫ్‌ల నుంచి పదే పదే విజ్ఞప్తులు రావడంతో కాల్పుల విరమణ పొడిగింపుపై నిర్ణయం తీసుకున్నట్లు ప్రకటించారు.ట్రూత్ వేదికగా ట్రంప్ స్పందిస్తూ.. ‘పాకిస్తాన్ ఫీల్డ్ మార్షల్ ఆసిమ్ మునీర్, ప్రధానమంత్రి షెహబాజ్ షరీఫ్‌ల అభ్యర్థన మేరకు ఇరాన్ ఏకీకృత ప్రతిపాదనతో ముందుకు వచ్చే వరకు, చర్చలు ఒక కొలిక్కి వచ్చే వరకు కాల్పుల విరమణ కొనసాగుతుంది. అయితే ఇరాన్ పోర్టుల దిగ్బంధనం మాత్రం యాథావిధిగా ఉంటుంది.

## మధ్యప్రాచ్య దేశాలు తమ భవిష్యత్తును తామే నిర్ణయించుకోవాలి

రవాణాను పునరుద్ధరించాలని ఇరు దేశాలు యుద్ధాన్ని వీడి శాంతి బాట పట్టాలని హితవు పలికారు.ప్రస్తుతం యుద్ధం విషయంలో చైనాపై అమెరికా అనుమానం వ్యక్తం చేస్తోంది. యూఎస్‌ఏ నిఘా ఏజెన్సీలు ఇరాన్‌కు చైనా ఆయుధాల తరలింపు చేస్తోందని సమాచారం అందించాయి. వాటిలోనూ మ్యాన్‌పాడ్ (భుజంపై మోసుకెళ్లగలిగే ఆయుధాలు) తరలింపు చేపడుతుందని వీటితోనే అమెరికా క్షిపణులపై ఇరాన్ దాడి చేయగలిగిందని పేర్కొన్నాయి. అయితే దీనిని చైనా ఖండించింది. ఇదిలా ఉండగా ప్రస్తుతం ఆ దేశ అధ్యక్షుడు జిన్‌పింగ్ తొలిసారిగా హర్మూజ్ విషయంలో స్పందించారు.ఈ మేరకు సౌదీ యువరాజు మహమ్మద్ బిన్ సల్మాన్‌తో ఫోన్‌లో మాట్లాడారు. ఫోన్‌లో సంభాషించారు. ఇరు దేశాలు శాంతి కోసం వివాదాలను, రాజకీయ మరియు దౌత్య మార్గాల్లో పరిష్కరించుకోవాలని, తక్షణమే సమగ్ర కాల్పుల విరమణ జరగాలని జిన్‌పింగ్ కోరినట్లు బీజింగ్ కథనాలు వెల్లడించాయి. హర్మూజ్ జలసంధి తెరిచి ఉండటం అంతర్జాతీయ సమాజంతో పాటు ఎంతో ప్రయోజనకరమని కోరినట్లు తెలుస్తోంది.

## షా ఫార్ములాతో ఏపీకి 38 ఎంపీ సీట్లు

ప్రతిపాదించిన 50 శాతం పెంపు ఫార్ములా ఏపీకి మేలు చేస్తుందని రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. అలా కాకుండా 2026 జనాభా లెక్కల ప్రకారం అయితే.. ప్రస్తుతమున్న 25 స్థానాల్లో 5 సీట్లకు కోతపడుతున్నారు. చట్ట సభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లు వీగిపోవాలనే ఒకే లక్ష్యంతో విపక్షాలు పనిచేశాయని, మహిళలకు అన్యాయం చేసిన విపక్షాలు క్షమాపణ చెప్పాలని పురందేశ్వరి డిమాండ్ చేశారు. రాజమహేంద్రవరంలో మీడియాతో ఆమె మాట్లాడారు. మహిళా రిజర్వేషన్లు మూడు దశాబ్దాల కల అని, ఇప్పటికే ఆలస్యం జరిగిందని అన్నారు. మహిళా బిల్లు 2023లోనే పార్లమెంట్‌లో పాస్ అయిందని, దీనిని డీలిమిటేషన్ బిల్లుతో ఎందుకు కలిపారనే అనుమానాలు చాలా మందిలో ఉన్నాయన్నారు. కానీ, 2026 జనాభా లెక్కల ప్రకారమే రిజర్వేషన్లు అమలు చేయాలని ఆ బిల్లులో పొందుపరిచారన్నారు.

## భారత్‌ను తాకితే ‘డాట్ డాట్ డాట్’..

ప్రాణాలు కోల్పోయారు. ఈ సందర్భంగా రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ జర్మనీ పర్యటనలో ఉన్నప్పటికీ, అక్కడి నుంచే పాకిస్థాన్‌కు అత్యంత శక్తిమంతమైన హెచ్చరికలు జారీ చేశారు. “భారత్ తనంతట తానుగా ఎవరిపైనా దాడి చేయదు. కానీ మా పొరుగున ఒకే ఒక దేశం ఎప్పుడూ సమస్యలు సృష్టిస్తుంది. ఆ దేశం భారత్‌ను ప్రమాదంలో పడేయాలని చూస్తే... మన ప్రతిస్పందన ‘డాట్, డాట్, డాట్’ స్థాయిలో ఉంటుంది” అంటూ పాక్ పేరు ఎత్తకుండానే రాజ్‌నాథ్ గట్టిగా హెచ్చరించారు.పహల్గాం దాడికి ప్రతీకారంగా గతేడాది మే నెలలో భారత సైన్యం చేపట్టిన ‘ఆపరేషన్ సిందూర్’ గురించి ఆయన ప్రస్తావించారు. ఆ ఆపరేషన్‌లో భాగంగా పాక్ భూభాగంలోని 9 ఉగ్రవాద శిబిరాలను, 11 వైమానిక స్థావరాలను మన సైన్యం ధ్వంసం చేసిన విషయాన్ని గుర్తు చేస్తూ.. ఇప్పుడు మన సైనిక శక్తి మరింత పెరిగిందని స్పష్టం చేశారు.ఇటీవల పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ ‘కోల్‌కతాపై దాడి చేస్తాం’ అంటూ చేసిన రెచ్చగొట్టే వ్యాఖ్యలపై కూడా రాజ్‌నాథ్ స్పందిస్తూ, భారత్ సార్వభౌమత్వానికి భంగం కలిగిస్తే తగిన బుద్ధి చెబుతామని పరోక్షంగా సమాధానమిచ్చారు.భారత్‌ను ప్రమాదంలో పడెయ్యాలని చూస్తే ప్రతిస్పందన ఎలా ఉంటుందో చూస్తారంటూ పొరుగు దేశం పాకిస్థాన్‌కు కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పరోక్షంగా వార్నింగ్ ఇచ్చారు. పహల్గాం ఉగ్రదాడి జరిగి నేటితో ఏడాది పూర్తయింది. ఈ నేపథ్యంలో జర్మనీలో ఏర్పాటు చేసిన ఓ సభలో ఆయన మాట్లాడుతూ.. పాకిస్థాన్‌కు పరోక్షంగా వార్నింగ్ ఇచ్చారు ‘ఇప్పటివరకు భారత్ ఎవరిపై అయినా మొదటి సారి కావాలని దాడి చేయలేదు. పొరుగు దేశాలు భారత్‌ను ప్రమాదంలో పడేయ్యాలని చూస్తే.. ‘డాట్.. డాట్.. డాట్..’ తీవ్ర స్థాయిలో ఉంటుంది. పొరుగు దేశాలన్నీ భారత్‌తో సఖ్యంగానే ఉన్నాయి. సమస్యలను సృష్టించాలని ప్రయత్నించేది ఆ ఒక్కటి మాత్రమే’ అని పాక్ పేరును ప్రస్తావించకుండా రాజ్‌నాథ్ విమర్శలు గుప్పించారు ప్రస్తుతం భారత సైనిక వ్యవస్థ ఇంతకు ముందు కంటే చాలా దృఢంగా ఉందని, ఆపరేషన్ సిందూర్ సమయంలో ఏం జరిగిందో తెలిసే ఉంటుంది కదా అని రాజ్‌నాథ్ అన్నారు ‘గతేడాది ఏప్రిల్ 22న కొందరు పిరికిపందలు చేసిన ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన అమాయకులకు నా నివాళులు. వారి కుటుంబాల బాధను మేం ఎల్లప్పుడూ పంచుకుంటాం. జాతికి తగిలిన దెబ్బను ఎప్పటికీ మర్చిపోలేం’ అని రాజ్‌నాథ్ ఎక్స్ వేదికగా ఓ పోస్ట్ చేశారు.మరోవైపు పశ్చిమాసియాలోని ఉద్రిక్తతల గురించి కూడా రాజ్‌నాథ్ మాట్లాడారు. ఇరు పక్షాల మధ్య మధ్యవర్తిత్వం చేయడానికి భారత్ సిద్ధంగా ఉందని రాజ్‌నాథ్ పేర్కొన్నారు. అమెరికా, ఇరాన్ దేశాధినేతలతో ప్రధాని మోదీ మాట్లాడారని తెలిపారు. ఇరుదేశాల మధ్య శాంతి చర్చలు కొనసాగి, పరిస్థితులు సద్దుమణగాలని ఆకాంక్షించారు.

## అద్భుత ఆంధ్రాను చూడండి

ఆంధ్రప్రదేశ్ పర్యాటకంపై నీతి ఆయోగ్ ప్రశంసలు కురిపించింది. దేశంలోని వివిధ రాష్ట్రాల వైవిధ్య భరితమైన సాంస్కృతిక, ఆధ్యాత్మిక, సహజ సౌందర్యాన్ని ప్రపంచానికి పరిచయం చేస్తూ...ఆంధ్రప్రదేశ్ పర్యాటకంపై నీతి ఆయోగ్ ప్రశంసలు కురిపించింది. దేశంలోని వివిధ రాష్ట్రాల వైవిధ్య భరితమైన సాంస్కృతిక, ఆధ్యాత్మిక, సహజ సౌందర్యాన్ని ప్రపంచానికి పరిచయం చేస్తూ విడుదల చేసిన ‘దివ్య భారత్ – ఏ విండో టు ది సోషల్ ఆఫ్ ఇండియా’ నివేదికలో రాష్ట్ర పర్యాటక రంగానికి నీతి ఆయోగ్ పెద్దపీట వేసింది. విడుదల చేసిన 13 పేజీల సమగ్ర నివేదిక, 1.20 నిమిషాల నిడివి ఉన్న ప్రత్యేక వీడియో ద్వారా ఏపీ పర్యాటక గమ్యస్థానాలను ప్రపంచానికి పరిచయం చేసింది. ఏపీని సందర్శించేందుకు అక్టోబరు నుంచి ఫిబ్రవరి వరకు అత్యంత అనువైన సమయని పేర్కొన్న నీతి ఆయోగ్, ఏయే నెలల్లో ఏ ప్రాంతాలను సందర్శించాలో ఈ నివేదికలో విపులంగా వివరించింది. నీతి ఆయోగ్ నివేదికపై పర్యాటక మంత్రి కందుల దుర్గేష్ హర్షం వ్యక్తం చేశారు. కూటమి పాలనలో ప్రపంచ పర్యాటక చిత్రపటంపై ఏపీ వైభవంగా వెలుగుతోందన్నారు. 2030 నాటికి దేశంలోనే అగ్రగామి పర్యాటక రాష్ట్రంగా ఏపీని నిలుపుతామని చెప్పారు.

## కాళేశ్వరం విచారణలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం విఫలం: కిషన్‌రెడ్డి

కాళేశ్వరం ప్రాజెక్టులో అవకతవకలపై ఏర్పాటు చేసిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికకు సంబంధించి తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పు ఈ ప్రభుత్వ వైఫల్యాన్ని మరోసారి బట్టబయలు చేసిందని పేర్కొన్నారు. ఈ మేరకు కిషన్‌రెడ్డి ఓ పత్రికా ప్రకటన విడుదల చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భారీ అవినీతి జరిగినట్లు ఆధారాలు ఉన్నప్పటికీ.. వాటిని చట్టపరంగా సమర్థవంతంగా కోర్టు ముందు ప్రవేశపెట్టడంలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ధ్వజమెత్తారు. చట్టపరమైన ప్రమాణాలకు అనుగుణంగా తగిన ఆధారాలను సమర్పించలేకపోవడం వల్ల, కమిషన్ నివేదిక ఆధారంగా తదుపరి చర్యల విషయంలో కోర్టు ఇచ్చిన తీర్పు ప్రభుత్వ నిర్లక్ష్యానికి, అసమర్థతకు నిదర్శనమని విమర్శించారు. కాంగ్రెస్ మాటల ప్రభుత్వమే తప్ప చేతల ప్రభుత్వం కాదని మరోసారి నిరూపితమైందని ఎద్దేవా చేశారు.

## శవరాజకీయాలు మంచిది కాదు.. ఇకనైనా మానుకోండి

జగన్‌కు కేవలం దోచుకోవడం, దాచుకోవడం మాత్రమే తెలుసని, ఆయన ఇకనైనా తన “సైకో” ఆలోచనలను మానేయాలని హితవు పలికారు. వైసీపీ గుర్తు ఫ్యాన్ కాదని, అది నరకడానికే పనికొచ్చే గొడ్డలిగా మారిపోయిందని ఆమె ఎద్దేవా చేశారు. కేవలం అధికారం, కుర్చీ కోసం సొంత మనుషులను కూడా బలితీసుకోవడానికి జగన్ వెనుకాడరని మంత్రి సవిత ఆరోపించారు.హత్యకు గురైన పెద్దదస్తగిరి కుటుంబాన్ని ప్రస్తావిస్తూ మంత్రి సవిత భావోద్వేగ వ్యాఖ్యలు చేశారు. “జగన్ ఏం చెబితే ఆ అరాచకాలన్నీ చేశాం.. కానీ చివరికి నా భర్త శవాన్ని గిఫ్ట్‌గా పంపారు” అని పెద్దదస్తగిరి భార్య ఆవేదన చెందుతుంటే చూడటం బాధాకరమని పేర్కొన్నారు. నమ్మిన వారిని వాడుకుని వదిలేయడం జగన్ నైజమని, ఆ కుటుంబం పడుతున్న బాధకు జగన్ సమాధానం చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. శవాల మీద రాజకీయాలు చేయడం జగన్‌కు వెన్నతో పెట్టిన విద్య అని మంత్రి సవిత విమర్శించారు.ప్రాంతాల మధ్య, కులాల మధ్య చిచ్చు పెట్టి రాజకీయ పబ్బం గడుపుకోవడం మానుకోవాలని మంత్రి సవిత హెచ్చరించారు. పెద్దదస్తగిరి కుటుంబాన్ని జగన్ ఎందుకు పరామర్శించలేదని ఆమె ప్రశ్నించారు. బాధితులను పరామర్శించకుండా కేవలం రాజకీయ ప్రయోజనాల కోసమే పాకులాడటం సరికాదని హితవు పలికారు. ఇప్పటికైనా వినాశకర ఆలోచనలు పక్కనపెట్టి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

## ఆస్తులను ప్రైవేట్ సంస్థలకు ఎలా ధారాదత్తం చేస్తారు?

తెలంగాణలో ఆర్టీసీ సమ్మె ప్రారంభమయింది. బస్సులు ఎక్కడికక్కడ డిపోలకే పరిమితమయ్యాయి. ఆర్టీసీ సమ్మె కారణంగా సాధారణ ప్రజలు, విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ స్పందించారు. ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి వల్లే ఈ పరిస్థితి దాపురించిందని ఆయన మండిపడ్డారు.కొత్తగా ప్రవేశపెడుతున్న ఎలక్ట్రిక్ బస్సుల్లో ప్రైవేట్ డ్రైవర్లు, కండక్టర్లను ఎందుకు నియమిస్తున్నారని ఆయన ప్రశ్నించారు. అనుభవం ఉన్న ఆర్టీసీ ఉద్యోగులనే ఆ బస్సులకు కేటాయించాలని, తద్వారా వారి ఉపాధిని కాపాడాలని డిమాండ్ చేశారు. ఆర్టీసీకి చెందిన విలువైన డిపోలు, ఆస్తులను ప్రైవేట్ సంస్థలపరం చేయడం ఏంటని నిలదీశారు. ఇది సంస్థను నిర్వీర్యం చేయడమేనని ఆరోపించారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అని చెప్పి, ఇప్పుడు సమ్మె వల్ల వారిని ఇబ్బందుల్లోకి నెట్టారని విమర్శించారు. పేదలు, విద్యార్థులు, ఉద్యోగులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, ప్రభుత్వం తక్షణమే స్పందించి కార్మికుల సమస్యలను పరిష్కరించి సమ్మెను విరమింపజేయాలని అన్నారు.

## రాష్ట్రంలో పాపులేషన్ మేనేజ్మెంట్ విధానం అమలుపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్ష

సీఎం చంద్రబాబు అభిప్రాయపడ్డారు. పార్టీ నాయకులు ప్రజలకు ఆదర్శంగా ఉండాల్సిన అవసరం ఉందని, ఇలాంటి సంఘటనలు పార్టీ ప్రతిష్ఠను దెబ్బతీస్తాయని ఆయన పేర్కొన్నారు.ఈ ఘటనపై సీఎం చంద్రబాబు టీడీపీ నేతలకు కొన్ని కీలక సూచనలు చేశారు. ఏదైనా సమస్య ఉంటే పార్టీ పెద్దలకు లేదా ప్రభుత్వ దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు. ప్రత్యక్షంగా గొడవలు పడటం సరైన పద్ధతి కాదని తెలిపారు. ఇలాంటి ఘటనలు కేడర్‌కు తప్పుడు సంకేతాలు పంపుతాయని హెచ్చరించారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని హుకుం జారీ చేశారు. ఈ వ్యవహారంలో మాజీ ఎమ్మెల్యే వర్మకు తగిన సూచనలు ఇవ్వాలని పల్లా శ్రీనివాసరావును ఆదేశించారు. పార్టీ అంతర్గత క్రమశిక్షణను కాపాడాలని, నేతలు వ్యక్తిగత ప్రాధాన్యం కోసం పోటీ పడకూడదని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. పార్టీలో ఐక్యత, క్రమశిక్షణ అత్యంత ముఖ్యమని.. వ్యక్తిగత ఘర్షణలు పార్టీ ప్రతిష్ఠను దెబ్బతీస్తాయని సీఎం హెచ్చరించారు.ఏమాత్రం జాప్యం లేకుండా రాజధాని అమరావతి పనులు పరుగులు పెట్టించడానికి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. నిర్మాణాల కోసం ఉపయోగించే ఇసుక, కంకర, ఎర్రమట్టి తదితర ఖనిజాల సరఫరాకు పాలనాపరమైన అనుమతులు...ఏమాత్రం జాప్యం లేకుండా రాజధాని అమరావతి పనులు పరుగులు పెట్టించడానికి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. నిర్మాణాల కోసం ఉపయోగించే ఇసుక, కంకర, ఎర్రమట్టి తదితర ఖనిజాల సరఫరాకు పాలనాపరమైన అనుమతులు వేగంగా అందించాలని సర్కారు ఆదేశాలు జారీ చేసింది. నిర్మాణ సంస్థలు ఆ ఖనిజాల తవ్వకం, సరఫరా కోసం దరఖాస్తుచేసిన తర్వాత గరిష్ఠంగా వారం రోజుల్లోనే అన్ని రకాల అనుమతులు ఇచ్చేలా నిబంధనలను సులభతరం చేస్తూ గనుల శాఖ ముఖ్యకార్యదర్శి ముఖేశ్‌కుమార్ మీనా మంగళవారం ఉత్తర్వులు (జీఓ 84) జారీ చేశారు. గతంలో అంటే 2016-17లో ఖనిజాల అనుమతుల కోసం నిర్దేశించిన గడువు చాలా ఎక్కువగా ఉంది. ఇప్పటికీ ఆ ఉత్తర్వులే అమల్లో ఉండటం వల్ల అమరావతి నిర్మాణంలో పాలుపంచుకొంటున్న కంపెనీలు ఇసుక, కంకర, ఎర్రమట్టి తదితర వాటి కోసం దరఖాస్తు చేసుకుంటే అన్నిరకాల అనుమతులు, ఎన్‌ఓసీలు ఇవ్వడానికి కనీసం మూడు నుంచి ఐదు నెలల సమయం పడుతోంది. దీంతో సకాలంలో మెటీరియల్ అందక నిర్మాణ పనులు ఆలస్యం అవుతున్నాయి. దీన్ని గుర్తించి ప్రభుత్వం దిద్దుబాటు చర్యలు చేపట్టింది. రాజధాని నిర్మాణ ప్రాజెక్టుల్లో భాగస్వామ్యమైన కంపెనీలు ఖనిజాల అనుమతుల కోసం దరఖాస్తు చేస్తే వారం రోజుల్లోపు నిర్ణయం తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పలు సందర్భాల్లో అధికారులకు సూచించారు. ఈ నేపథ్యంలో ముఖేశ్‌కుమార్ మీనా రాజధాని నిర్మాణ పనులు చేస్తున్న కంపెనీల ప్రతినిధులతో మాట్లాడి పలు అంశాలపై చర్చించారు. ఇందులో ఖనిజాల తవ్వకం, రవాణా అనుమతుల్లో నెలకొంటున్న జాప్యాన్ని నివారించాలని వారు కూడా కోరారు. అనుమతులను సులభతరం చేసే అంశంపై గనుల శాఖ డైరెక్టర్ చంద్రశేఖర్ ఇచ్చిన ప్రతిపాదనలను పరిశీలించి నూతన విధివిధానాలు రూపొందించారు.అవినీతి నిరోధక చట్టం కింద కాకుండా ఎన్నికల చట్టాల ప్రకారమే విచారించాలని కోరారు. ఈ కేసును క్రిమినల్ అవినీతి కేసుగా కాకుండా ఎన్నికల ఉల్లంఘనగా పరిగణించాలని ఆయన వాదించారు.మరోవైపు, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య తనపై నమోదైన ఈ కేసులో తన పేరును పూర్తిగా తొలగించాలని సుప్రీంకోర్టును అభ్యర్థించారు. తనపై ఉన్న ఆరోపణలకు తగిన ఆధారాలు లేవని ఆయన వాదించారు. ఈ రెండు పిటిషన్లను కలిపి విచారించాలని సుప్రీంకోర్టు నిర్ణయించింది. దీంతో ఈ కేసు మరింత ప్రాధాన్యం సంతరించుకుంది. ఓటుకు నోటు కేసు గతంలో కూడా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. ఓటుకు నోటు కేసు విచారణ వాయిదా పడినప్పటికీ, ఈ కేసు ప్రాధాన్యం మాత్రం తగ్గలేదు. వచ్చే విచారణలో కోర్టు తీసుకునే నిర్ణయాలు రాజకీయంగా కూడా ప్రభావం చూపే అవకాశం ఉంది. ప్రజాస్వామ్య వ్యవస్థలో పారదర్శకత, నైతిక విలువలపై ఈ కేసు కీలకంగా నిలుస్తోంది.పహల్గామ్ ఉగ్రదాడితో భారతదేశ ఐక్యతను దెబ్బతీయలేరని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా దేశం ఒక్కటిగా నిలుస్తోందన్నారు. జమ్మూకాశ్మీర్‌లోని అనంతనాగ్ జిల్లా పహల్గామ్ ఉగ్రదాడి ఘటనకు నేటితో ఏడాది పూర్తయింది. గతేడాది ఏప్రిల్ 22న పర్యాటకులపై దాడికి పాల్పడిన ముగ్గురు ఉగ్రవాదులు ఏకంగా 26 మందిని తుపాకులతో కాల్చి చంపారు.ఈ సందర్భంగా అమరులకు సీఎం రేవంత్ రెడ్డి నివాళులు అర్పించారు. వీరుల త్యాగం దేశానికి శాశ్వత రుణంగా నిలుస్తోందని.. ఉగ్రకుట్రలు ఎప్పటికీ విఫలమవుతూనే ఉంటాయన్నారు. దేశ ప్రజలు అప్రమత్తంగా ఐక్యంగా ఉన్నారన్నారు సీఎం రేవంత్. బాధిత కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ విషాద సమయంలో దేశం మట్మొత్తం మీతోనే ఉందంటూ బాధిత కుటుంబాలకు ముఖ్యమంత్రి రేవంత్ భరోసా ఇచ్చారు.మరోవైపు ప్రధాని నరేంద్ర మోదీ కూడా పహల్గామ్ ఉగ్రదాడిపై స్పందించారు. బాధిత కుటుంబాలకు దేశం అండగా ఉందన్నారు. దాడికి ఏడాది పూర్తయిన సందర్భంగా ప్రాణాలు కోల్పోయిన వారిని స్మరించుకున్నారు. దాడిలో మృతిచెందిన వారిని ఎన్నటికీ మరచిపోలేమని అన్నారు. ఈ బాధ నుంచి ఇప్పుడిప్పుడే కోలుకుంటున్న బాధిత కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. దుఃఖం, సంకల్పంలో దేశ ప్రజలమంతా ఐక్యంగా నిలబడ్డామని ప్రధాని పేర్కొన్నారు. భారతదేశం ఉగ్రవాదానికి తలొగ్గదని.. వారి హేయమైన కుట్రలు ఎన్నటికీ సఫలం కావన్నారు.తెలంగాణ రాజకీయాల్లో మరోసారి కాళేశ్వరం ప్రాజెక్టు అంశం హాట్ టాపిక్?గా మారింది. ఈ ప్రాజెక్టు అవకతవకలపై విచారణ నిమిత్తం ఏర్పాటు చేసిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ రిపోర్టు విషయంలో ఇవాళ తెలంగాణ హైకోర్టు కీలక తీర్పు ఇచ్చింది. పీసీ ఘోష్ కమిషన్ నివేదిక ఆధారంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌తో పాటు పలువురు అధికారులపై ఎలాంటి చర్యలూ చేపట్టవద్దంటూ ఆదేశించింది. అయితే హైకోర్టు ఇచ్చిన తీర్పుపై రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. ఈ తీర్పుపై సుప్రీంకోర్టులో అప్పీల్ చేయాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది.రేపు మధ్యాహ్నం 3 గంటలకు సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన రాష్ట్ర క్యాబినెట్ భేటీ జరగబోతోంది. ఈ సమావేశంలో పీసీ ఘోష్ కమిషన్ నివేదికపై హైకోర్టు ఇచ్చిన తీర్పు అంశంపై చర్చించి నిర్ణయం తీసుకోబోతున్నట్లు తెలుస్తోంది. అలాగే రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నిర్వహణతో పాటు, ఆర్టీసీ సమ్మె తదితర అంశాలపై చర్చించి నిర్ణయం తీసుకోబోతున్నట్లు తెలుస్తోంది మహిళలకు 33% రిజర్వేషన్లు కల్పించాలనేది మా ఫార్ములా. దీనివల్ల మహిళలకు న్యాయం జరుగుతుంది, దక్షిణాది రాష్ట్రాలకు ఎలాంటి నష్టం వాటిల్లదు.

## ధైర్యంగా ఉండండి

రాజకీయ ప్రముఖులు సంతాపం వ్యక్తం చేస్తున్నారు.వైసీపీ అధినేత జగన్ ఎక్స్ వేదికగా స్పందిస్తూ... నాదెండ్ల భాస్కరరావు మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు. ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలిపారు. ఏపీ రాజకీయాల్లో నాదెండ్ల భాస్కరరావు విశిష్ట స్థానం సంపాదించారని అన్నారు. ప్రజాసేవలో ఆయన నిబద్ధత, రాజకీయ అనుభవం తరతరాలకు ఆదర్శమని చెప్పారు. ఆయన మరణం రాష్ట్రానికి తీరని లోటు అని ఆవేదన వ్యక్తం చేశారు.కష్టాలు చెప్పుకున్న వారందరికీ నేనున్నానంటూ వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ధైర్యం చెప్పారు. వచ్చేది మన ప్రభుత్వమేనని, అందరికీ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. మంగళవారం సాయంత్రం వైఎస్సార్ కడప జిల్లా పులివెందులకు చేరుకున్న జగన్‌కు స్థానిక ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. భాకరాపురం సమీపంలోని హెలిప్యాడ్ నుంచి ఇంటికి చేరుకునే వరకు జగన్‌ను చూసేందుకు దారి పొడవునా ప్రజలు పెద్ద సంఖ్యలో రోడ్డుకు ఇరువైపులా బారులుతీరారు. యువత జై జగన్ నినాదాలతో హోరెత్తించారు.ఈ సందర్భంగా వైఎస్ జగన్.. నాయకులు, కార్యకర్తలు, స్థానికులను పేరు పేరునా పలుకరించారు. పలువురితో సెల్ఫీలు దిగారు. మధ్యలో కాన్వాయ్‌ని ఆపిన అభిమానులతో కరచాలనం చేశారు. ప్రజల నుంచి వినతులు సైతం స్వీకరించారు. ఈ సందర్భంగా టీడీపీ అరాచకాలను ధైర్యంగా ఎదుర్కోవాలని పార్టీ శ్రేణులకు సూచించారు. కష్టాలు ఎల్లకాలం ఉండవని, పోరాట పంథాను ఎంచుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కాగా, క్యాంపు కార్యాలయంలో వేద పండితులు వైఎస్ జగన్‌ను ఆశీర్వదించారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఆయన నివాసంలో వైఎస్సార్‌సీపీ నేతలు కలిశారు. వివిధ అంశాలపై వారితో వైఎస్ జగన్ చర్చించారు. వివిధ ప్రాంతాలకు చెందిన అనేక మంది వైఎస్ జగన్‌ను కలిసి వివాహ శుభ లేఖలు, వినతులు అందించారు. కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డితోపాటు వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు పి.రవీంద్రనాథరెడ్డి, అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్‌నాథరెడ్డి, చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, బద్వేలు ఎమ్మెల్యే డాక్టర్ సుధ, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి, ఎమ్మెల్సీలు పి.రామసుబ్బారెడ్డి, డీసీ గోవిందరెడ్డి, రామచంద్రారెడ్డి, రమేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యేలు రఘురామిరెడ్డి, అత్తార్ చాంద్‌బాషా, రాజంపేట పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్‌చార్జి కె.సురేష్ బాబు, రాష్ట్ర నాయకులు రెడ్యం వెంకటసుబ్బారెడ్డి తదితరులు వైఎస్ జగన్‌ను కలిసిన వారిలో ఉన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బుధవారం లింగాల మండలం ఇప్పట్ల గ్రామంలో పర్యటించనున్నారు. గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు సుధాకర్‌రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన కుటుంబ సభ్యులను వైఎస్ జగన్ పరామర్శించనున్నారు

‘మీరు తప్పు చేస్తున్నారు.. అందుకే ప్రజలకు, ప్రశ్నించే గొంతుకలకు భయపడుతున్నారు. ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య అధ్యక్షుడు కాకర్ల వెంకట్రామిరెడ్డి చేసిన తప్పేంటి? ఉద్యోగుల సమస్యలు పరిష్కరించమని అడగడమే ఆయన చేసిన నేరమా? ఉద్యోగులకు ఇచ్చిన హామీలు ఎప్పుడు అమలు చేస్తారని అడిగితే అతనిపై రెడ్‌బుక్ రాజ్యాంగాన్ని ప్రయోగించి అతన్ని డిస్మిస్ చేశారంటే మీరు భయపడిపోతున్నారనే కదా..’ అంటూ సీఎం చంద్రబాబుపై వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మండిపడ్డారు.సీఐ శంకరయ్య విషయంలోనూ మీరు ఇలాగే దుర్మార్గంగా వ్యవహరించారంటూ ఎత్తిచూపారు. ‘మీ ప్రభుత్వ హయాంలో ఏపీ ఎన్జీవోస్ అధ్యక్షుడిగా ఉన్న అశోక్‌బాబు మీ తరఫున కర్ణాటకలో ఎన్నికల ప్రచారం నిర్వహించలేదా? బీజేపీని ఓడించమని పిలుపు ఇవ్వలేదా? మరి ఎందుకు అతన్ని డిస్మిస్ చేయలేదు? అంటే మీ వాళ్లకు ఒక న్యాయం, పక్క వాళ్లకు మరో న్యాయమా?’ అని నిలదీశారు. ఈ మేరకు మంగళవారం ఆయన సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు చేశారు. ఆ పోస్టులో వైఎస్ జగన్ ఏమన్నారంటే.. “చంద్రబాబు గారూ.. ఇటీవల మీరు వ్యవహరిస్తున్న తీరు చూస్తుంటే మీరు బాగా భయపడి పోతున్నారని అర్థమవుతోంది. ఎన్నికల ముందు అధికారం కోసం నోటికి వచ్చిన వాగ్దానాలు ఇచ్చారు. సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ అంటూ ప్రతి సభలోనూ ఊదరగొట్టారు. ప్రతి ఇంటికీ వెళ్లి బాండ్లు సైతం ఇచ్చి ప్రతి కుటుంబాన్ని మోసం చేశారు. రెండేళ్లు అవుతున్నా మేనిఫెస్టోలో చెప్పినవి ఏవీ చేయకపోగా.. సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ అమలు చేసేశామని పచ్చి అబద్ధాలు చెబుతున్నారు. ఈ క్రమంలో రాష్ట్ర ప్రజల నుంచి, ఉద్యోగుల నుంచి వస్తున్న వ్యతిరేకతను తట్టుకోలేక ప్రశ్నించే గొంతుకలపై బ్రహ్మాస్త్రాలు ప్రయోగిస్తున్నారు.

## చంద్రబాబు, రేవంత్ రెడ్డి మధ్య రహస్య ఒప్పందాలు ఉన్నాయి

తన రాజకీయ స్వార్థం కోసం సీమ ప్రాజెక్టులను గాలికి వదిలేశారని ఆయన మండిపడ్డారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ ముందుచూపుతో చేపట్టిన రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పథకాన్ని చంద్రబాబు అడ్డుకున్నారని, దీనివల్ల సీమ రైతులకు తీరని అన్యాయం జరుగుతోందని ఆరోపించారు.చంద్రబాబు, రేవంత్ రెడ్డి మధ్య రహస్య ఒప్పందాలు ఉన్నాయని, అందుకే రాష్ట్ర ప్రయోజనాల విషయంలో బాబు మెతక వైఖరి అవలంబిస్తున్నారని ధ్వజమెత్తారు. రైతుల పేరు చెప్పుకుని ‘నీరు–చెట్టు’ పథకం ద్వారా గతంలో టీడీపీ నేతలు దోచుకున్నారని, ఇప్పుడూ అదే బాటలో సాగుతున్నారని విమర్శించారు. రాయలసీమను సస్యశ్యామలం చేస్తామని కల్లబొల్లి మాటలు చెప్పే చంద్రబాబు మెడలు వంచి ప్రాజెక్టులను సాధించుకుందామని, అందుకు రైతులందరూ సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.సీమకు నీటి కోసం పోరాటం చేయాల్సిన పరిస్థితి నెలకొందని వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. వైఎస్ జగన్ ముందు చూపుతో రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్‌ను ఏర్పాటు చేస్తే.. చంద్రబాబు తన స్వార్థం కోసం ఆపేసారంటూ మండిపడ్డారు. ఇక్కడ ఇంత పోరాటం చేస్తుంటే.. చంద్రబాబు మాత్రం కాసేపట్లో మమ్మల్ని టీడీపీ నాయకులతో తిట్టించే పని మొదలు పెడతారు” అంటూ కాకాణి ధ్వజమెత్తారు.చంద్రబాబు, రేవంత్ మధ్య చీకటి ఒప్పందం జరిగింది. ప్రతి విషయంలో ఇంతకన్నా దిగజారుడు అనుకున్న ప్రతి సారి చంద్రబాబు ఇంకా దిగజారి వ్యవహరిస్తున్నారు. ఏ రోజు చంద్రబాబు అధికారంలోకి వస్తాడో ఆ రోజు నుంచి రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటారు. రైతుల పేరుచెప్పుకొని నీరు–చెట్టు పేరుతో టీడీపీ నాయకులు దోచుకుంటున్నారు. రైతుల పేరుతో దోచుకోవడం తప్ప సాయం చేయడం చంద్రబాబుకు తెలియదు. ఏ ప్రాంత ప్రజల ఆత్మభిమానం కోసం చంద్రబాబు పని చేయడు ఆయనకు ఆత్మభిమానం లేదుచంద్రబాబు కన్ను అర్పకుండా చెబుతాడు రాయలసీమను సస్యశ్యామలం చేస్తానంటాడు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను గాలికి వదిలేసి కల్లబొల్లి మాటలు చెప్పడంలో దిట్ట. చంద్రబాబు మెడలు వంచి రాయలసీమ ప్రాజెక్టులను సాధించుకుందాం అందరూ సిద్ధం కావాలి” అంటూ కాకాణి పిలుపునిచ్చారు .ప్రాణాలను బలిగొన్న ఆ మారణకాండ దేశ ప్రజల మనసులను ఇంకా తొలిచివేస్తూనే ఉంది. ఆ చీకటి రోజును స్మరించుకుంటూ, ఉగ్రవాదం ముందు భారత్ ఎన్నటికీ తలొంచబోదని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. నేరస్తులకు శిక్ష ఖాయమంటూ, తమ ఆపరేషన్లు కొనసాగుతున్నాయని భారత సైన్యం ఉగ్రమూకలకు మరోమారు హెచ్చరికలు జారీ చేసింది.ఏప్రిల్ 22, 2025న జరిగిన పహల్గామ్ ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన 25 మంది పర్యాటకులతో పాటు స్థానిక పోనీ హ్యాండ్లర్ ఆదిల్ షాలకు దేశం ఘనంగా నివాళులర్పించింది.

## మాజీ సీఎం నాదెండ్ల భాస్కర్ రావు కన్నుమూత

పొందుతూ బుధవారం కన్నుమూశారు.1935 జూన్ 23న గుంటూరు జిల్లా, మద్రాస్ ప్రెసిడెన్సీ (బ్రిటిష్ ఇండియా)లో నాదెండ్ల భాస్కర్‌రావు జన్మించారు. ఉస్మానియా యూనివర్సిటీలో లా గ్రాడ్యుయేషన్ చేశారు. 1978లో ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీకి తొలిసారి ఎన్నికయ్యారు. చెన్నారెడ్డి హయాంలో మంత్రిగా పని చేశారు. అటుపై ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ 11వ సీఎంగా అత్యంత తక్కువ కాలం పని చేశారు.నాదెండ్ల భాస్కరరావు ఆంధ్రప్రదేశ్ రాజకీయ చరిత్రలో ఒక ప్రత్యేకమైన వ్యక్తి. తెలుగు దేశం పార్టీ స్థాపనలో ఎన్టీఆర్‌తో కలిసి కీలక పాత్ర పోషించారు. ఎన్టీఆర్ ముఖ్యమంత్రి అయిన తర్వాత.. భాస్కరరావు ఆర్థిక శాఖ మంత్రిగా పనిచేశారు. అయితే ఎన్టీఆర్ అమెరికాలో చికిత్స పొందుతున్న సమయంలో, కాంగ్రెస్ మద్దతుతో ఆయనను ముఖ్యమంత్రిగా నియమించారు. ఇది రాజకీయ దుమారం రేపింది. అయితే..ఆ తర్వాత ధర్మ యుద్ధం పేరిట పోరాటం చేసి ఎన్టీఆర్ తిరిగి అధికారం దక్కించుకున్నారు. తద్వారా 1984లో కేవలం 31 రోజులపాటే ముఖ్యమంత్రిగా నాదెండ్ల భాస్కర్‌రావు పనిచేసినట్లైంది. తెలుగు దేశం పార్టీ నుంచి బహిష్కరించాక నాదెండ్ల కాంగ్రెస్‌లో చేరారు. అటుపై ఖమ్మం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి 12వ లోక్‌సభ సభ్యుడిగా నెగ్గారు. 2019లో కాంగ్రెస్‌ను వీడి, భారతీయ జనతా పార్టీలో చేరారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కరరావు కన్నుమూశారు. అనారోగ్య కారణాలు, వృద్ధాప్య సమస్యలతో హైదరాబాద్ లోని కాంటినెంటల్ ఆసుపత్రిలో గత నెల రోజులుగా చికిత్స పొందుతున్న నాదెండ్ల... కాసేపటి క్రితం తుదిశ్వాస విడిచారు. ఆయన వయసు 90 సంవత్సరాలు. నాదెండ్ల భాస్కరరావు కుమారుడే ఏపీ మంత్రి నాదెండ్ల మనోహర్. ఆయన అంత్యక్రియలను పంజాగుట్ట శ్మశానవాటికలో రేపు సాయంత్రం 4 గంటలకు నిర్వహించనున్నట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. నాదెండ్ల మృతి పట్ల ఇరు తెలుగు రాష్ట్రాల రాజకీయ ప్రముఖులు సంతాపం వ్యక్తం చేస్తున్నారు. 1935 జూన్ 23న గుంటూరు జిల్లాలో నాదెండ్ల భాస్కరరావు జన్మించారు. కాంగ్రెస్ పార్టీ ద్వారా రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చిన ఆయన... 1978లో విజయవాడ తూర్పు నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 1982లో ఎన్టీఆర్ టీడీపీ స్థాపించిన సమయంలో ఆ పార్టీలో చేరారు. 1984లో చికిత్స కోసం ముఖ్యమంత్రి ఎన్టీఆర్ అమెరికా వెళ్లిన సమయంలో... కొంత మంది ఎమ్మెల్యేల మద్దతులో నాదెండ్ల సీఎం అయ్యారు. నెల రోజుల పాటు సీఎంగా ఉన్న నాదెండ్ల... ఆ తర్వాత మారిన రాజకీయ పరిణామాల నేపథ్యంలో సీఎం పదవికి రాజీనామా చేశారు. ఆ తర్వాత మళ్లీ కాంగ్రెస్ పార్టీలో చేరారు. 1989లో తెనాలి నుంచి కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలిచారు. 1994 ఎన్నికల్లో ఓటమిపాలయ్యారు. 1998లో ఖమ్మం నుంచి ఎంపీగా పోటీ చేసి గెలుపొందారు. ఆ తర్వాత నుంచి రాజకీయాలకు దూరంగా ఉన్నారు.

## దస్తగిరి హత్యతో చంద్రబాబు డైవర్షన్ రాజకీయం

ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్ చేస్తోందని మండిపడ్డారు. రియల్ ఎస్టేట్ వ్యాపారి హత్య కేసులో కడప మాజీ డిప్యూటీ మేయర్ నిత్యానందరెడ్డిని ఇరికించి చంద్రబాబు రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నాడని ఆరోపించారు. అందులో భాగంగానే వరుసగా మంత్రులను మీడియా ముందుకు పంపించి అసత్య ప్రచారం చేయిస్తున్నాడని చెప్పారు.వివేకా హత్య కేసు దర్యాప్తును కొనసాగించాల్సిన అవసరం లేదని సుప్రీంకోర్టు అభిప్రాయపడటంతో ఆ కేసుతో ఇక లాభం లేదనుకున్న చంద్రబాబు.. వైయస్సార్‌సీపీ మీద బురదజల్లి డైవర్షన్ పాలిటిక్స్ చేయడానికి దస్తగిరి మర్డర్‌ను వాడుతున్నారని స్పష్టం చేశారు. రాష్ట్రంలో హత్యా రాజకీయాలకు చంద్రబాబుకి పేటెంట్ ఉందని, ఆయన హయాంలోనే ప్రముఖ జర్నలిస్ట్ పింగళి దశరథరామ్, కాపు నాయకుడు వంగవీటి మోహనరంగాలను అతి కిరాతకంగా హత్య చేసిన విషయాన్ని గుర్తు చేశారు. అంతేకాకుండా వైయస్ రాజారెడ్డి హత్య కేసులో నిందితులకు చంద్రబాబు 30 రోజులు హైదరాబాద్‌లో షెల్టర్ కూడా ఇచ్చాడని ఆరోపించారు. చంద్రబాబు పాపం పండే రోజులు ఎంతోదూరంలో లేవని జూపూడి ప్రభాకర్‌రావు అభిప్రాయపడ్డారు. అధికారంలోకి వచ్చి రెండేళ్లవుతున్నా ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయకపోగా అనేక విషయాల్లో కూటమి ప్రభుత్వం విఫలమవుతూనే ఉంది. కూటమిని నమ్మి ఓటేసిన అన్ని వర్గాలను దారుణంగా వంచించారు. విజనరీనని చెప్పుకునే నిత్యం చంద్రబాబు తన అసమర్థతను బయటపెట్టుకుంటూనే ఉన్నాడు. రెండేళ్లు కాకుండానే ప్రభుత్వంపై తీవ్రమైన వ్యతిరేకత వచ్చింది. వాటి నుంచి ప్రజల దృష్టిని మళ్లించడానికి సమస్య వచ్చినప్పుడల్లా ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్ చేయడమే పనిగా పెట్టుకుంది. రైతులకు కనీసం యూరియా బస్తా కూడా అందించలేని దుస్థితిలో ప్రభుత్వం ఉంది. కడప రిమ్స్‌లో దస్తగిరి అనే రియల్ ఎస్టేట్ వ్యాపారిని గూండాలు చంపితే మంత్రులతో పదే పదే మీడియాతో మాట్లాడించి దాన్ని వైయస్సార్‌సీపీ మీదకు అంటగట్టే ప్రయత్నాన్ని చంద్రబాబు కొనసాగిస్తున్నాడు. కడపలోని రిమ్స్‌లో దస్తగిరి అనే వ్యక్తి దారుణహత్యకు గురైతే, దాన్ని ఎలాగోలా జగన్‌గారికి ఆపాదించేందుకు విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. మారెమ్మ జాతరలో డీజే సౌండ్స్‌కు సంబంధించి, చిన్న వివాదం తలెత్తి మరో వర్గం వారితో విభేదాలు మొదలయ్యాయి. అవి కాస్తా ఎక్కువై, దాడులు, ప్రతిదాడుల వరకు వెళ్లి దస్తగిరి ప్రత్యర్థి వర్గం అతడి కొడుకుపై దాడి చేశారు. తీవ్రంగా గాయపడిన ఆయన కడప రిమ్స్‌లో చికిత్స పొందుతున్నాడు. కొడుకును చూసేందుకు ఆస్పత్రికి వెళ్లిన దస్తగిరిని అక్కడే ప్రత్యర్థులు మాటు వేసి హత్య చేశారు. ఆ కేసును ఎలాగైనా వైయస్సార్‌సీపీకి అంటగట్టేందుకు అధికార పక్షం నానా తంటాలు పడుతోంది. ఇప్పటికే డీఎస్పీ సహా, దర్యాప్తు బృందాన్ని మార్చేశారు. తమకు కావాల్సిన వారిని ఆ కేసు దర్యాప్తులో వేశారు. కడప మాజీ డిప్యూటీ మేయర్ నిత్యానందరెడ్డికి దస్తగిరి హత్య కేసు అంటగడుతూ మంత్రులు మాట్లాడుతున్నారు.నిత్యానందరెడ్డి ఇంట్లో సోదా చేసి రూ.100 కోట్ల విలువైన పత్రాలు దొరికాయని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. మొన్న నిమ్మల రామానాయుడు, నిన్న కె.పార్థసారధి, ఇవాళ సవిత ఇష్టానుసారం ఆరోపణలు చేస్తున్నారు. మళ్లీ మళ్లీ అవే పచ్చి అబద్ధాలు.

## ఆస్పరి మండలంలో కొత్త సీఐకి ఘన స్వాగతం టీడీపీ నాయకుల ఐక్యతకు నిదర్శనం



ఆస్పరి ఏప్రిల్ 22 యువతరం న్యూస్ : ఆలూరు నియోజకవర్గం ఆస్పరి మండలంలో, తెలుగుదేశం పార్టీ ఇంచార్జి శ్రీమతి వైకుంఠం జ్యోతి ఆదేశాల మేరకు, ఆస్పరి మండల టీడీపీ నాయకులు నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సీఐ శ్రీనివాస్ నాయక్ మర్యాదపూర్వకంగా కలుసుకుని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఆస్పరి మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసులు తీసుకునే చర్యలకు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ప్రజల సమస్యల పరిష్కారంలో పోలీస్ శాఖతో సమన్వయంతో పనిచేస్తామని తెలిపారు. కొత్త సీఐ నాయకత్వంలో మండలంలో శాంతి భద్రతలు మరింత బలోపేతం అవుతాయని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆస్పరి మండల కన్వీనర్ గోవిందప్ప, మాజీ ఎంపీపీ కృష్ణ యాదవ్, సింగిల్ విండో డైరెక్టర్లు ముత్తుకూరు మల్లికార్జున, సంజన్న, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ సుదర్శన్ యాదవ్, బిఎస్ఎన్ఎల్ టెలికం అడ్వైజరీ కమిటీ సభ్యులు బత్తిని జీవన్ కుమార్, తంగర డోన ఏఎంసి మాబు,ఐటీడీపీ మండల అధ్యక్షులు వీరేష్,చిరుమానుదొడ్డి మాజీ సర్పంచ్ సోమలింగప్ప యాదవ్, ఆస్పరి రాఘవేంద్ర, నగరూర్ గోపాల్,కృష్ణమోహన్,తురవగల్లు ఓబులేసు, పోలీస్ హంపయ్య, తదితరులు నాయకులు పాల్గొన్నారు. ఈ కలయిక ఆస్పరి మండలంలో పార్టీ నాయకుల ఐక్యతను, ప్రజల సేవలో వారి కట్టుబాటును మరింత స్పష్టంగా తెలియజేసింది.

## సైబర్ మోసాలపై అవగాహన సదస్సు: గుర్ల ఎస్ఐ



విజయనగరం ప్రతినిది ఏప్రిల్ 21 యువతరం న్యూస్: గుర్ల పోలీస్ స్టేషన్ పరిధిలో పేటలో నిర్వహించిన గ్రామ సభలో ఎస్ఐ నారాయణ రావు పాల్గొన్నారు. గ్రామ ప్రజలకు సైబర్ మోసాలు, మాదకద్రవ్యాల వినియోగం, మహిళలపై జరిగే నేరాలు, క్రికెట్ బెట్టింగ్‌లపై అవగాహన కల్పించారు.ప్రజలు అపరిచిత వ్యక్తుల కాల్స్, మెసేజ్‌లపై అప్రమత్తంగా ఉండాలన్నారు. మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూచించారు.

## పన్నులు వసూలు గడువు ముగుస్తుంది
## వేగం పెంచండి: విజయనగరం కమిషనర్



విజయనగరం ప్రతినిది ఏప్రిల్ 22 యువతరం న్యూస్: క్షేత్రస్థాయి ఇబ్బందులను అధిగమించేందుకు పన్ను వసూళ్లు వేగవంతం చేయాలని విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ బాలస్వామి రెవెన్యూ సిబ్బందిని ఆదేశించారు. బుధవారం తన కార్యాలయంలో అధికారులతో పన్ను వసూళ్లపై సమీక్ష నిర్వహించారు.తక్కువ శాతం పన్నులు వసూలు చేసిన అడ్మిన్ కార్యదర్శులను మందలించారు. పనిలో మార్పు రాకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. గడువు ముగుస్తుండడంతో పన్నుల వసూళ్లపై దృష్టి పెంచాలన్నారు.

## పెద్ద ఎత్తున జన సమీకరణ జరగాలి



అనకాపల్లి ప్రతినిధి ఏప్రిల్ 22 యువతరం న్యూస్:సీఎం చంద్రబాబు నాయుడు రాంబిల్లి పర్యటనకు అనకాపల్లి నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున జన సమీకరణ జరగాలని చీపురుపల్లి నియోజకవర్గానికి చెందిన టీడీపీ నాయకుడు కిమిడి రామ్ మల్లిక్ నాయుడు విజ్ఞప్తి చేశారు. బుధవారం జనసేన పార్టీ కార్యాలయంలో కూటమి నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకుని ప్రతి గ్రామం నుంచి ప్రజలను తరలించాలన్నారు. ఇందుకు అవసరమైన బస్సులు ఏర్పాటు చేశామన్నారు.

## భూమిని కాపాడండి తాసిల్దార్ కు వినతిపత్రం.



అనకాపల్లి జిల్లా బుజ్జిగాడు మండలం వడ్డాది గ్రామములో గల ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా చూడాలని తాసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు. బుచ్చయ్య పేట మండలం తాసిల్దార్ లక్ష్మీ కి, ఎండిఓ ఆఫీస్ ఏవో కు వినతి పత్రం వడ్డాది పిఎసిఎస్ చైర్మన్ మరియు వడ్డాది టిడిపి టౌన్ అధ్యక్షులు శ్రీ దొండా నరేష్ చేతులమీదుగా ఇవ్వడం జరిగింది . ఈ కార్యక్రమంలో వడ్డాది టిడిపి టౌన్ ఉపాధ్యక్షులు ముత్యాల సూరిబాబు టిడిపి సీనియర్ నాయకులు కోరుకొండ గురుమూర్తి, తలారి శంకర్, దండి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు.

## నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు రాంబిల్లి పర్యటన



భద్రతా ఏర్పాట్లు సమీక్షించిన విశాఖ రేంజ్ ఐజి గోపీనాథ్: అనకాపల్లి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 23: అరుణభూమి న్యూస్: అనకాపల్లి జిల్లా రాంబిల్లి మండలం గజిరెడ్డిపాలెంలో ఈ నెల 23న జరగనున్న 'రెన్యూ ఫోటో వాల్టాయిక్స్' ప్లాంట్ భూమి పూజ కార్యక్రమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజరుకానున్న నేపథ్యంలో భద్రతను కట్టేదిట్టం చేశారు. విశాఖ రేంజ్ ఐజి గోపీనాథ్, జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్,ఎస్పీ తుహిన్ సిన్హా తో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించి భద్రత ఏర్పాట్లను సమీక్షించారు. హెలీఫ్యాడ్, సభా ప్రాంగణం, కాన్వాయ్ మార్గాల్లో పకడ్బందీ బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణ, అనుమానితులపై నిఘా, శాఖల సమన్వయంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.

## మంచినీటి సమస్య పరిష్కారం చేయాలి

బిందెలు పట్టుకొని

బిచ్చటన,ర్యాలీ,ధర్నా

సమస్య తీరకపోతే కాళీ బిందుల తో సచివాలయం

దగ్గర ధర్నా చేస్తామని హెచ్చరిక.





అనకాపల్లి ప్రతినిధి ఏప్రిల్ 22 యువతరం న్యూస్ : అనకాపల్లి జిల్లా రావికమతం మండలం కొత్తకోట మేజర్ పంచాయతీ పరిధిలో. అంబేద్కర్ కాలనీలో కూరపాటి శారద ఇంటి వద్ద వీధి . గత ఏడు నెలల నుండి మంచినీరు ఇవ్వడం లేదు. జల్ జీవన్ మిషన్ ద్వారా ఇంటింటా కొళాయిలు ఏర్పాటు చేశారు. వేసి 15 రోజులు మాత్రమే నిలిచారు. 7 కోట్ల66 లక్షల రూపాయలు నిధులు ఖర్చు పెట్టారు. 13-3-2024 స్థానిక శాసనసభ్యులు ధర్మశ్రీ ప్రారంభించారు. ఈ కొళాయిలు నీరు మొత్తం రావడం లేదు. నీళ కోసమే గత ఏప్రిల్ 5వ తేదీన ఆందోళన నిర్వహించడం జరిగింది. కొత్తకోట స్పెషల్ ఆఫీసర్. ఎంపీడీవో స్వయాన పరిశీలన చేసి మంచిని సమస్య పరిష్కారం చేస్తున్న ఆమె ఇచ్చారు.. నేటికీ కూడా నీళ్లు రాకపోవడంతో తేదీ:13-4-2026 నర్సీపట్నం ఆర్ డి ఓ గారికిూ+=ూ (ూచీూ 202604133808) ఫిర్యాదుని రిజిస్ట్రేషన్ చేసాము. నియోజకవర్గ ప్రత్యేక అధికారి వారికి దరఖాస్తును పరిశీలించాలని చెప్పడం జరిగింది. నేటికీ పది రోజులు అవుతున్న. పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కనీసం దళిత కాలనీలు వైపు చూడలేదు. నీళ్లు కోసం ఇతర వర్గాల వారి ఇంటికెళ్లి అడుక్కునే పరిస్థితి. డిప్యూటీ చీఫ్ మినిస్టర్ గారు. ఒక వ్యక్తికి 50 లీటర్లు రక్షిత మంచినీటి సరఫరా చేయాలని అధికారులు ఆదేశించిన. స్థానిక అధికారులు వీటిని మాత్రం పట్టించుకోలేదు. రాష్ట్ర ప్రభుత్వం దళితుల కనీసం మంచినీళ్లు సరఫరా చేయలేని పరిస్థితిలో ఉంది. ప్రతి ఇంటికి ఇంటి పన్ను చెల్లించాము. నీళ్లు మాత్రం ఇవ్వడం లేదు. తక్షణమే మంచినీటి సరఫరా చేయాలని. ఖాళీ బిందెలు పట్టుకొని బిక్షట ద్వారా ఇంటికి వెళ్లి నీళ్లను తెచ్చుకునే పరిస్థితి. తక్షణమే మంచిది పరిష్కారం కోరుతున్నాము ఈ కార్యక్రమానికి సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కే గోవిందరావు. కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు పూడి అర్జున్ రావు కే శారద. పూడి స్వర్ణకుమారి పూడి చిన్నమ్మలో బి దేవుడమ్మ తదితరులు పాల్గొన్నారు

## నంద్యాల పట్టణంలో మే,-9వ తేదీ జరిగే దళిత క్రైస్తవుల గర్జన'

పోస్టర్ విడుదల చేసిన నంద్యాల

ఎంపీ-డాక్టర్ బైరెడ్డి శబరి



నంద్యాల ఏప్రిల్ 22 యువతరం న్యూస్ :-నంద్యాల పట్టణంలోని, ఎంపీ కార్యాలయంలో మే 9వ తేదీ జరిగే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ దళిత క్రైస్తవుల గర్జన పోస్టర్ లను నంద్యాల ఎంపీ- డాక్టర్ బైరెడ్డి శబరి నాయకులు ఎనముల.రాజకుమార్, వేల్పుల విజయ్ కుమార్, కె.విశ్వనాథ్ బండి దేవాంతకుడు, విజయ్, తదితరులతో కలిసి బుధవారం విడుదల చేశారు.ఈ సందర్భంగా మే-9వ తేదీ జరిగే దళిత క్రైస్తవులు గర్జన, ఎస్పీజీ గ్రౌండ్ రైడర్ మెమోరియల్ హాల్ నందు నిర్వహించబోయే దళిత క్రైస్తవుల గర్జన పోస్టర్ ను విడుదల చేశారు. ఇటీవల సుప్రీంకోర్టు దళిత క్రైస్తవుల మతస్వేచ్ఛ విషయంలో ఇచ్చిన తీర్పు నేపథ్యంలో నిర్వహించబోతున్న ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, ఉద్యమకారులు, క్రైస్తవ మతపెద్దలు హాజరవుతున్నట్లు నిర్వాహకులు ఏనముల.రాజ్ కుమార్, వేల్పుల విజయ్ కుమార్, కేడెము విశ్వనాథ్, బండి దేవాంతకుడు, తదితర నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యాతిథులుగా నంద్యాల ఎంపీ-డాక్టర్ బైరెడ్డి శబరి, కర్నూలు ఎంపీ- బస్తిపాటి నాగరాజు, రాష్ట్ర మంత్రులు బీసీ.జనార్ధన్ రెడ్డి, ఎన్ఎండీ. ఫరూఖ్, టీజీ.భరత్, పద్మశ్రీ మందకృష్ణమాదిగ, తెలంగాణ ఎమ్మెల్సీ, విప్ అద్దంకి దయాకర్, క్రైస్తవ మత పెద్దలు కర్నూలు డయాసిస్ బిషప్(ఆర్సీఎం) గోరంట్ల జ్వాన్నేష్, సీఎస్ఐ నంద్యాల డయాసిస్ బిషప్ సంతోష్ ప్రసన్నరావు, నందికొట్కూరు శాసనసభ్యులు గిత్త.జయసూర్య, కోడుమూరు శాసనసభ్యులు బొగ్గుల దస్తగిరి, మాజీ ఎంపీ- జీవీ.హర్షకుమార్, నందికొట్కూరు మాజీ శాసనసభ్యులు తోగూరు.ఆర్థర్, ఏబీఎం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్.జయకాంత్ క్రిస్టియన్, క్రిస్టియన్ జేఏసీ ప్రధాన కార్యదర్శి మన్నెం జానయ్య, జాతీయ దళిత క్రిస్టియన్ నాయకులు నీలం సామేలు మోజెస్ తదితరులు హాజరవుతున్నారన్నారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి కర్నూలు, అనంతపురం, కడప, ప్రకాశం, మహబూబ్ నగర్ జిల్లాల నుంచి అధిక సంఖ్యలో దళిత క్రైస్తవులు హాజరవుతున్నారని తెలిపారు.

## అంగన్వాడి కేంద్రాలు ఆరోగ్య కేంద్రంలు!

సముతుల ఆహారంతో ... సంపూర్ణ ఆరోగ్యం!

ఏ సిడిపిఓ రెడ్డి రమణమ్మ,సూపర్వైజర్ గంగాదేవి!



అమడగూరు ఏప్రిల్ 22( యువతరం న్యూస్) : మండల పరిధిలోని ఆమడగూరు 2అంగన్వాడి కేంద్రంలో, ఏ సిడిపిఓ రెడ్డి రమణమ్మ, ఐసిడిఎస్ సూపర్వైజర్ గంగాదేవి ఆధ్వర్యంలో పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. పోషణ పక్కవాడ కార్యక్రమంలో భాగంగా చిన్నారులు , గర్భిణీ స్త్రీలు, బాలింతలు టెలివిజన్, సెల్ ఫోన్లు ఎక్కువగా వినియోగించడం వల్ల అనారోగ్యాలకు గురవుతరని, వాటి వల్ల ఎన్నో అనార్థాలకు దారి తీస్తుందన్నారు. వీటిని వినియోగించడం, తగ్గిస్తే మంచి ఆరోగ్యం వంతులుగా తయారవుతారన్నారు. అలాగే చిన్నారులు జింక్ ఫుడ్ , మసాలా దినుసులు, కురుకుర, తదితర జింక్ ఫుడ్ లకు దూరంగా ఉండి చిరుధాన్యాలు వినియోగించడం వల్ల సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చున్నారు.ఈ సందర్భంగా సిడిపిఓ రెడ్డి రమణమ్మ, ఐ సి డి ఎస్ సూపర్వైజర్ గంగాదేవి లు మాట్లాడుతూ రోజువారి ఆహారంలో భాగంగా పప్పు ధాన్యాలు, పప్పులు, కూరగాయలు, పండ్లు, పాలు, వంటి పోషకాలు సమతుల్యంగా ఉండాలని వారు తెలిపారు. అలాగే చిన్నారులకు, గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు ఆహారం ఎలా తయారుచేసి ఎలా వినియోగించు కావాలి అన్న వాటిపై అవగాహన నిర్వహించారు. అలాగే ఇంట్లో లభ్యమయ్యే వ్యర్థ పదార్థాలతో చిన్నారులకు ఉపయోగపడే విధంగా బొమ్మలు ఎలా తయారు చేయాలో చిన్నారుల తల్లిదండ్రులకు డెమో ద్వారా అర్థమయ్య రీతిలో చూపించి అవగాహన నిర్వహించారు. గ్రామంలో అంగన్వాడి కేంద్రాలకు బొమ్మలు, కథలు, పుస్తకాలు, ప్రీస్కూల్ విద్యకు సంబంధించిన మెటీరియల్ తో పాటు, మౌలిక సదుపాయాలు అందజేస్తున్నామన్నారు. అలాగే చిన్నారులు దైవ సేవతో సమానం కావడంతో పలువురు సేవా తత్పరులు అంగన్వాడి కేంద్రాలకు తగిన ప్రోత్సాహకాలు, విరాళాలు అందజేయాలని గ్రామస్తులను వారు కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు రమాదేవి, స్వర్ణ, కృష్ణమ్మ, స్వాతి, సరస్వతి, రామలక్ష్మమ్మ, మంజుల, సునీత,ఐ సి డి ఎస్ సిబ్బంది, ఆయాలు,చిన్నారుల తల్లిదండ్రులు, గ్రామస్తులు , తదితరులు పాల్గొన్నారు

## తహసిల్దార్,కార్యాలయం ఎదుట, చలివేంద్రం ప్రారంభం !

చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోండి తహసిల్దార్,మారుతి ప్రకాష్,




అమడగూరు ఏప్రిల్ 22( యువతరం న్యూస్) : ఆమడగూరు, మండల కేంద్రంలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయ ఆవరణంలో బుధవారం, తహసిల్దార్ మారుతి ప్రకాష్, ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ప్రారంభించారు. తొలిత చలివేంద్రాన్ని రిబ్బన్ కట్ చేసి చలివేంద్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మారుతి ప్రకాష్, మాట్లాడుతూ వేసవికాలం సందర్భంగా ప్రజలు, తహసిల్దార్ కార్యాలయానికి వచ్చే ప్రజలు, వృద్ధులు, వికలాంగులు సమస్యలు పరిష్కారం కోసం వచ్చే ప్రజల సౌకర్యం కోసం తాసిల్దార్ కార్యాలయం ఎదుట చలివేంద్రాన్ని ఏర్పాటు చేసామన్నారు. ముఖ్యంగా ఎండలు తీవ్రత దృష్ట్యా తాసిల్దార్ కార్యాలయానికి వచ్చే ప్రజల సౌకర్యార్థ కోసం చలివేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. మండలంలో వివిధ సమస్యల కోసం వచ్చే ప్రజలు వేషవి దృష్ట్యా త్రాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రజల దాహార్తి కోసం తాసిల్దార్ కార్యాలయం ఎదుటే చలివేంద్రం ఏర్పాటు చేశామన్నారు. మండల ప్రజలు, చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని తాసిల్దార్ ఏఎస్ మారుతి ప్రకష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ రామకృష్ణారెడ్డి, రెవెన్యూ సిబ్బంది, ఆపరేటర్ మంజునాథ్, శివరాం రెడ్డి, నరేష్ నాయకులు నంజప్ప, బోడెప్ప,తదితరులు పాల్గొన్నారు

## రైతు సేవ కేంద్ర సిబ్బందికి శిక్షణ కార్యక్రమం...






బుక్కరాయసముద్రం ఏప్రిల్ 22 యువతరం న్యూస్ :- బుక్కరాయసముద్రం మండలం పరిధిలో రైతు సేవ కేంద్రంలో ఏపీ సీఎం ఎఫ్ ఆధ్వర్యంలో ఆర్ ఎస్ కె సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు మండల వ్యవసాయ అధికారి శ్యాంసుందర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఆర్ ఎస్ కెసిబ్బందికి పిఎండిఎస్ పద్ధతి ద్వారా పశు వులకు మేత, పాల ఉత్పత్తి పెరుగుదల, నేల ఆరోగ్యం మెరుగుదల, వానపాముల పెరుగుదల, బయోమాస్ వృద్ధి వంటి ప్రయోజనాలపై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించారు ఎఫ్ ఎమ్ టీస్ రాజీవ్ గాంధీ, చిరంజీవి ఆఫ్ మూన్ మోడల్ పై వివరించి వర్షాబావ ప్రాంతాలలో అర్థ చంద్రకార మట్టికట్టల ద్వారా నీటి నిల్వ, నేల సంరక్షణ సాధ్యమవుతుంది అని తెలిపారు. సీడ్ పెంటైజేషన్ విధానంపై ప్రదర్శన నిర్వహించి విత్తనాలను బీజామృతం, బంక మట్టి, ఘనజీవామృతం, బూడిదతో శుద్ధిచేసి నీడలో ఆరబెట్టి విత్తుకోవాలని సూచించారు ఈ విధానం ద్వారా విత్తనాలు 6 నెలలో సజీవంగా ఉండి తగిన వర్షం పడగానే మొలకెత్తుతాయని వివరించారు ప్రకృతి వ్యవసాయ పద్ధతులను రైతులకు విస్తృతంగా పరిచయం చేయాలని అధికారులు సూచించారు ఈ కార్యక్రమంలో ఆర్ ఎస్ కె సిబ్బంది, ఏపీ సీఎం ఎఫ్ సిబ్బంది రాజీవ్ గాంధీ, చిరంజీవి, పెద్దన్న ,ప్రదీప్, రామలక్ష్మి రైతులు పాల్గొన్నారు

## వనితా వేవ్ నడక ను విజయవంతం చేయాలి

వి ఎం ఆర్ డి ఎ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్



ఉత్తరాంధ్ర ప్రతినిధి ఏప్రిల్ 22 యువతరం న్యూస్ : ఆంధ్రా యూనివర్సిటీ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా డాక్టర్ దుర్గాబాయి దేశ్ ముఖ్ సెంటర్ ఆధ్వర్యంలో వనిత వేవ్ ఏ100 పేరిట నిర్వహిస్తున్న నడక కార్యక్రమంలో మహిళలు, విద్యార్థినిలు పాల్గొని విజయవంతం చేయాలని వి ఎం ఆర్ డి ఎ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ కోరారు. బుధవారం ఉదయం ఆయన ఛాంబర్ లో ఏయూ ఉమెన్ స్టడీస్ డైరెక్టర్ ఆచార్య పల్లవి వనితా వేవ్ నడక లో పాల్గొనాలని ఆహ్వానం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 24 న (శుక్రవారం) ఉదయం ఆర్ కే బీచ్ కాళీమాత దేవాలయం నుంచి నడక సాగుతుందని తెలిపారు. ఆంధ్రా యూనివర్సిటీ శతాబ్ది ఉత్సవాలు రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందని పేర్కొన్నారు. అత్యంత వైభవంగా జరుగుతున్న ఈ ఉత్సవాల్లో ఎయు పరిధిలోని అనుబంధ కళాశాల ల కు చెందిన మహిళా సిబ్బంది, విద్యార్థినులు, వివిధ విభాగాల మహిళా ఉద్యోగినులు ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. ఆరోగ్యవంతమైన జీవనానికి నడక అవసరమని, నడక కు ఉన్న ప్రాధాన్యత ను దృష్టి లో ఉంచుకొని ఈ వనితా వేవ్ నడక కార్యక్రమం నిర్వహిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఆంధ్రా యూనివర్సిటీ ఉమెన్ స్టడీస్ డైరెక్టర్ ఆచార్య పల్లవి పాల్గొన్నారు.

## మనోధైర్యం నింపిన 'మనమూ మన బాధ్యత' కార్యక్రమం

మృతురాలి కుటుంబానికి అండగా మాజీ సర్పంచ్ రవీందర్



నాగర్ కర్నూల్ ప్రతినిధి ఏప్రిల్ 22 యువతరం న్యూస్ ; లింగాల మండలం అప్పాయిపల్లి గ్రామంలో మానవత్వం చాటుతూ బుధవారం మాజీ సర్పంచ్ రవీందర్ ఆధ్వర్యంలో "మనమూ -- మన బాధ్యత" కార్యక్రమం నిర్వహించారు. అనారోగ్యం తో మృతిచెందిన నర్స లక్ష్మమ్మ కుటుంబాన్ని పరామర్శించి, వారి కష్టసమయంలో అండగా నిలిచారు. ఈ సందర్భంగా మృతురాలి కుటుంబానికి 25 కిలోల బియ్యం మరియు రూ.5000 నగదు సహాయాన్ని అందజేశారు. ఈ సహాయాన్ని 6వ వార్డు సభ్యులు యాదగిరి, సలేశ్వరం అందించడం విశేషం. కుటుంబ సభ్యులతో మాట్లాడి, ఈ క్లిష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని, గ్రామస్థులంతా వారి వెంటే ఉంటారని భరోసా కల్పించారు. మాజీ సర్పంచ్ రవీందర్ మాట్లాడుతూ, గ్రామంలో ఎవరికైనా ఇలాంటి ఇబ్బందులు వచ్చినప్పుడు "మనమూ మన బాధ్యత" అనే భావనతో ముందుకు వచ్చి సహాయం చేయడం ప్రతి ఒక్కరి కర్తవ్యం అని తెలిపారు. మృతురాలి కుటుంబానికి అవసరమైన సహాయాన్ని భవిష్యత్తులో కూడా అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నెల్లికుదురు నరేష్, ఆవుల మల్లయ్య, ఆర్. నిరంజన్, రాజు గౌడ్, మురళి ప్రసాద్, నవీన్, శేఖర్ తదితరులు పాల్గొని, కుటుంబ సభ్యులకు తమ సానుభూతిని వ్యక్తం చేశారు. గ్రామస్థులు కూడా ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ, ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింతగా జరగాలని కోరుకున్నారు.

# శతాబ్ది ఉత్సవాలను ప్రముఖుల పర్యటనలను విజయవంతం చేయాలి

### సమీక్షా సమావేశంలో
### జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్





ఉత్తరాంధ్ర ప్రతినిధి, ఏప్రిల్ 22యువతరం న్యూస్ : ఈ నెల 27న జరిగే ఏయూ శతాబ్ది ఉత్సవ ముగింపు వేడుకులను, ప్రముఖుల పర్యటనలను సమష్టి కృషి.. సమన్వయం వహించి విజయవంతం చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ ఆదేశించారు. ఆంధ్ర విశ్వవిద్యాలయ శతాబ్ది ఉత్సవాల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లపై కలెక్టరేట్ మీటింగు హాలులో బుధవారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా, లోపాల్లేకుండా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. వీవీఐపీ, వీఐపీ ప్రోటోకాల్ అంశాలను అత్యంత ప్రాధాన్యంగా తీసుకుని, వేదికపై కూర్చోబోయే ప్రముఖుల జాబితాను ఖరారు చేయాలని, ప్రజాప్రతినిధుల వివరాలను సిద్ధం చేయాలని ఆదేశించారు. ఉప రాష్ట్రపతి హాజరు విషయమై నిర్ధారణ వచ్చిన వెంటనే గార్డ్ ఆఫ్ హానర్ ఏర్పాట్లు చేయాల్సి ఉందన్నారు. ముఖ్యమంత్రి రాక కోసం కోస్టల్ బ్యాటరీ హెలిప్యాడ్‌ను సిద్ధంగా ఉంచాలని పేర్కొన్నారు. వీవీఐపీలకు లైజన్ అధికారులను నియమించి, సమన్వయం కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో కాఫీ టేబుల్ బుక్ విడుదల, ఎంఓయూల సంతకాలు, ప్రముఖుల సన్మాన కార్యక్రమాలను ప్రణాళికాయుతంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. వేదిక అందంగా తీర్చిదిద్దడం, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ, గ్రీన్ రూములు, లాంజ్ గదులు ఏర్పాటు, గ్యాలరీలకు సూచిక బోర్డులు ఏర్పాటు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని చెప్పారు. పార్కింగ్, తాగునీరు, అల్పాహారం వంటి సౌకర్యాలను సమయానికి అందుబాటులో ఉంచాలని, మధ్యాహ్నం 2 గంటలలోపు విద్యార్థులంతా వచ్చి కూర్చునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అతిథుల స్వాగతం, ఇతర ప్రోటోకాల్ అంశాల్లో తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పార్కింగ్ ప్రాంతంలో లైటింగ్, ఎల్.ఈ.డి. స్క్రీన్లు, ఏయూ కన్వెన్షన్ సెంటర్లో తల్లిదండ్రులు, సాధారణ పౌరుల కోసం ప్రత్యేక ఎల్.ఈ.డి.లు పెట్టాలని, ప్రధాన కార్యక్రమాన్ని ఆన్లైన్ ద్వారా ప్రసారం చేయాలని చెప్పారు. ఎయిర్ పోర్టులో రిసెప్షన్ డెస్క్ పెట్టాలని సూచించారు. శానిటేషన్, పార్కింగ్ జోన్లు, హెలిప్యాడ్, వేదిక రెండు వైపులా మెడికల్ క్యాంపులు, ఏఎల్ఎస్ అంబులెన్స్, విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా జనరేటర్లు, ఫైర్ సేఫ్టీ దృష్ట్యా అగ్నిమాపక వాహనాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. తగిన వసతి సౌకర్యాలు కల్పిస్తూ, ఆంధ్ర విశ్వవిద్యాలయ అధికారులు, జిల్లా యంత్రాంగం సమన్వయం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరి, డీసీపీ విజయ్ మణికంఠ, ఇన్చార్జి డీఆర్వో టి. గోవిందు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# "'దండి మార్చ్ 2.0తో చరిత్ర పునరావృతం
# 1036 కిలోమీటర్ల యాత్రకు విశాఖలో ఘన స్వాగతం"



ఉత్తరాంధ్ర ప్రతినిధి ఏప్రిల్ 22 యువతరం న్యూస్ : వైబ్రంట్స్ ఆఫ్ కలామ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "దాండి మార్చ్ 2.0" యాత్ర విజయవంతంగా ముందుకు సాగుతోంది. మహాత్మా గాంధీ చరిత్రాత్మక ఉప్పు సత్యాగ్రహాన్ని స్ఫూర్తిగా తీసుకుని ఈ యాత్రను చేపట్టారు. దేశభక్తి, ఐక్యత, యువతలో జాతీయ భావజాలాన్ని పెంపొందించడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ యాత్రలో భాగంగా ఇప్పటికే 1036 కిలోమీటర్ల దూరాన్ని పూర్తి చేసిన యాత్రికులు విశాఖపట్నం చేరుకున్నారు. ఈ సందర్భంగా సిటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ వారిని అభినందిస్తూ, దేశ సేవలో యువత పాత్ర అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. క్రమశిక్షణ, సహనం, దేశభక్తి వంటి విలువలను అలవరుచుకోవాలని ఆయన సూచించారు. గాంధీగారి 1930 దండి యాత్రను ఆదర్శంగా తీసుకుని ఈ ఆధునిక యాత్రను రూపొందించారు. అప్పట్లో 78 మంది సభ్యులతో ప్రారంభమైన యాత్ర 240 మైళ్ళ దూరం ప్రయాణించి చరిత్ర సృష్టించినట్లే, ఇప్పుడు కూడా యువత భారీగా పాల్గొంటూ దేశవ్యాప్తంగా సందేశాన్ని విస్తరిస్తున్నారు. భగవాన్ శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ నుంచి ఆంధ్ర యూనివర్సిటీ వరకు సాగుతున్న ఈ యాత్ర, 13 జిల్లాలు దాటుతూ మొత్తం 17 రోజుల పాటు కొనసాగనుంది. ఏప్రిల్ 6న ప్రారంభమైన ఈ యాత్ర ఏప్రిల్ 22న విశాఖలోకి చేరుకుంది. ఈ యాత్రలో విజయ్ కలాం, టి. కృష్ణ, దుర్గానంద్, పద్మజా భాస్కర్, డాక్టర్ పాషా, యాకుబ్, ఎన్. రమేష్ వంటి ప్రముఖులు పాల్గొంటున్నారు. యాత్రలో భాగంగా 25 యూనివర్సిటీలు, పాఠశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ యువతలో దేశభక్తిని పెంపొందిస్తున్నారు. ఇప్పటివరకు 68 మంది ప్రముఖులు, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఈ యాత్రకు మద్దతు తెలిపారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేపట్టారు. దేశ చరిత్రను గుర్తుచేస్తూ యువతలో జాతీయ చైతన్యం రగిలిస్తున్న "దండి మార్చ్ 2.0" యాత్రకు విశాఖపట్నంలో ఘన స్వాగతం లభించింది.

# ఐ ఎన్ టి ఎస్ ఓ ఒలంపియాడ్ తుది ఫలితాలలో శ్రీ చైతన్య విద్యార్థుల సత్తా



అనంతపురం ఏప్రిల్ 22 యువత రం న్యూస్ : అనంతపురం జోన్ కి చెందిన శ్రీ చైతన్య విద్యార్థులు ఐ ఎన్ టి ఎస్ ఓ ఫైనల్ లెవెల్ ఒలంపియాడ్ పోటీలలో 13 గ్రాండ్ ప్రైజులతో రాష్ట్రస్థాయిలోనే అగ్రస్థానం ఆక్రమించారని అనంతపురం జోన్ శ్రీ చైతన్య విద్యాసంస్థల ఏజీఎం సుబ్బారెడ్డి తెలియజేశారు. స్థానిక కమ్మ భవన్ సమీపంలోని శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఏర్పాటుచేసిన అభినందన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై, ఐ ఎన్ టి ఎస్ ఓ తుది లెవెల్ ఫలితాలలో గ్రాండ్ ప్రైజ్ కింద 13 మంది విద్యార్థులకు లాప్ టాప్ లను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ల్యాప్ ట్యాపులను అందుకున్న విద్యార్థులు వరుసగా కమ్మ భవన్ దగ్గర ఉన్న శ్రీ చైతన్య పాఠశాలకు చెందిన తొమ్మిదవ తరగతి విద్యార్థి రఘువీర్, కోర్టు రోడ్డు శ్రీ చైతన్య పాఠశాలకు చెందిన ఐదవ తరగతి విద్యార్థి వైష్ణవి, కక్కలపల్లి దగ్గర ఉన్న శ్రీ చైతన్య బాలుర పాఠశాలకు చెందిన ఆరవ తరగతి విద్యార్థి నవనీత్, హౌసింగ్ బోర్డు శ్రీ చైతన్య బాలికల పాఠశాలకు చెందిన ఏడవ తరగతి విద్యార్థి జోష్ణవి, ఆర్టీసీ బస్టాండ్ దగ్గర గల శ్రీ చైతన్య పాఠశాలకు చెందిన ఎనిమిదవ తరగతి విద్యార్థి జోష్మిత, సీబీఎస్ఈ పామురాయ్ బ్రాంచ్ కు చెందిన ఏడవ తరగతి విద్యార్థి ఉదయ్ కుమార్ మరియు మూడవ తరగతి విద్యార్థి రిత్విక్, తాడిపత్రి శ్రీ చైతన్య పాఠశాలకు చెందిన ఆరవ తరగతి విద్యార్థి హిరణ్యకృతి, హిందూపురం శ్రీ చైతన్య పాఠశాలకు చెందిన తొమ్మిదవ తరగతి విద్యార్థి మోక్షజ్ఞ, కళ్యాణదుర్గం శ్రీ చైతన్య పాఠశాలకు చెందిన ఐదవ తరగతి విద్యార్థి దర్శన్, గుంతకల్ శ్రీ చైతన్య పాఠశాల ఒకటవ బ్రాంచ్ కు చెందిన ఎనిమిదో తరగతి విద్యార్థి కార్తీక్, గుంతకల్లు శ్రీ చైతన్య పాఠశాల రెండవ బ్రాంచ్ కు చెందిన 8వ తరగతి విద్యార్థి హ్రితిక్ సరోజ్, గుంతకల్లు శ్రీ చైతన్య పాఠశాల మూడవ బ్రాంచ్ కు చెందిన ఆరవ తరగతి విద్యార్థి ప్రియాంషూ సత్య ప్రజ్ఞ బెహరా ఉన్నారు. అనంతరం ఏజీఎం సుబ్బారెడ్డి మాట్లాడుతూ శ్రీ చైతన్య మేనేజ్మెంట్ రూపొందించిన పటిష్టమైన పాఠ్యప్రణాళిక, అత్యంత నిష్ణాతులైన మరియు అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల పర్యవేక్షణలో శిక్షణ ఇవ్వడం, ఇంతటి అత్యద్భుతమైన విజయం సాధ్యమైనదని అన్నారు. ఇందుకు సహకరించిన తల్లిదండ్రులకు మరియు ఉపాధ్యాయులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ, బహుమతులు పొందిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి అనంతపురం జిల్లాకు చెందిన శ్రీ చైతన్య స్కూల్ ప్రిన్సిపల్స్, అకడమిక్ కోఆర్డినేటర్లు, అకడమిక్ డీన్లు మరియు ఇన్చార్జిలు, ప్రైమరీ ఇన్చార్జులు, ఒలంపియాడ్ పరీక్షల ఇన్చార్జులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# మలేరియా నివారణ మన చేతుల్లోనే ఉంది

### డాక్టర్ సింధియా శుభప్రద విభాగాధిపతి, కమ్యూనిటీ మెడిసిన్ ఢ వైస్ ప్రిన్సిపల్, కేఎంసి.



కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 22 యువతరం న్యూస్ : మలేరియా నివారణ మన చేతుల్లోనే ఉందని ప్రతి ఒక్కరు వ్యాధిపై అవగాహన పెంచుకొని దోమకాటుకు గురికాకుండా కాపాడుకుంటే ఐదు రకాలైన వ్యాధుల నుంచి దూరంగా ఉండవచ్చునని కమ్యూనిటీ మెడిసిన్ విభాగాధిపతి ఢ కర్నూల్ మెడికల్ కాలేజీ వైస్ ప్రిన్సిపల్ డా. సింధియా శుభప్రద అన్నారు. ప్రపంచ మలేరియా దినోత్సవ కార్యక్రమాలను పురస్కరించుకొని కమ్యూనిటీ మెడిసిన్ విభాగం ఈ కార్యక్రమ నోడల్ ఆఫీసర్ డా. ప్రసన్న రాణి ఆధ్వర్యంలో దీన్నే దేవరపాడు గ్రామంలో గ్రామ ప్రజలకు, స్కూలు విద్యార్థులకు మలేరియా వ్యాధి గురించి దోమల నివారణ గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ అవగాహన కార్యక్రమంలో డాక్టర్స్ సింధియా శుభప్రద మాట్లాడుతూ 2026 థీమ్ "మలేరియా అంతానికి నడుం బిగిద్దాం.. ఇప్పుడు మనం చేయగలం, ఇప్పుడు మనం చేయాలి" ను వివరించారు. దోమ కాటుకు గురికాకుండా ఉండడం దోమలను నియంత్రించడం ద్వారా మలేరియా డెంగ్యూ చికెన్ గున్యా మెదడు వాపు వ్యాధి రాకుండా కాపాడుకోవచ్చునని తెలిపారు. దోమల నివారణకు నిల్వ ఉండే నీటిలో అవి గుడ్లు పెడతాయని అవి దోమలుగా అభివృద్ధి చెందక ముందే ఇళ్ళలో నీటి తొట్టి లను ప్రతి శుక్రవారం శుభ్రం చేసి బాగా ఎండిన తర్వాత ఉపయోగించాలని, వీధుల్లో ఉపయోగించిన టెంకాయ చిప్పలు, కొబ్బరి బోండాలు, ఖాళీ సీసాలు, పాత టైర్లు, నీళ్లు నిలువ ఉండే ప్రతి వాటిని నీరు నిలువ లేకుండా చూసుకోవాలని తెలిపారు. అదేవిధంగా వ్యాధి లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యులు సంప్రదించి చికిత్స ప్రారంభించాలన్నారు. కమ్యూనిటీ మెడిసిన్ దత్తత గ్రామమైన దిన్నదేవరపాడులో ఎఫ్ఎపి కార్యక్రమం కింద మెడికల్ కాలేజీ విద్యార్థులు ఇంటింటికి తిరిగి వ్యాధి గురించి వివరిస్తూ దోమల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను విపులంగా వివరించడం జరిగింది. అదేవిధంగా పాఠశాలలో విద్యార్థులకు పెద్ద విద్యార్థులు మలేరియా పై చక్కటి నాటిక వేసి ప్రదర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ మెడిసిన్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ పుష్పలత డాక్టర్ వైష్ణవి, సీనియర్ రెసిడెంట్లు డా. యాస్మిన్, డా. బ్రయాన్, లెక్చరర్ సురేష్ కుమార్, పీజీ వైద్యులు, డా. సభా బేగం,డా. పూజ,డా. శ్రీలక్ష్మి, హెల్త్ ఎడ్యుకేటర్ షణ్ముఖుడు, సూపర్వైజర్లు ప్రభాకర్ రెడ్డి, సాయిరాం, మాధవ రాజు, ఏ.ఎన్.ఏం లు నాగేశ్వరమ్మ సుభాషిని , యూజీ విద్యార్థులు పాల్గొన్నారు.

## నూతన తహసిల్దార్ పెరమల్ల రవిచంద్ర ను కలిసిన జై భీమ్ సభ్యులు



మంత్రాలయం రూరల్ ఏప్రిల్ 22 (యువతరం న్యూస్ ప్రతినిధి) : కౌతాళం మండలానికి కొత్తగా వచ్చిన నూతన తహసీల్దార్ పెరమల్ల రవిచంద్ర ను జై భీమ్ సభ్యులు బుధవారం కలిసి అభినందనలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మండలంలో ప్రజా సమస్యలపై సానుకూలంగా స్పందించి ప్రజలకు సహాయపడాలని అన్నారు. ఎందుకంటే ఇది కర్ణాటక సరిహద్దు మారుమూల ప్రాంతం జిల్లా కేంద్రానికి చాలా దూరంలో ఉండటం వల్ల జిల్లా అధికారులు ఇక్కడికి రాలేకపోవడం వల్ల ఎన్నో సమస్యలు పరిష్కారానికి నోచుకోక రైతులు మరియు ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జై భీమ్ అధ్యక్షులు ఎం అవతారం కౌతాళం మాజీ సర్పంచ్ పాల్ దినాకర్, కామవరం మాజీ సర్పంచ్ వసంత, కాకి ఆనంద్, ఉచ్చప్ప,మహాదేవ,నాగరాజు, అయ్యప్ప, ముకేశ్,బసవ,పాలయ్య, మోషే, చంద్ర పాల్గొన్నారు.

## కొత్తపల్లిలో మాన్యం భూముల కవులు వేలంపాట

### వేలంపాటలో తగ్గిన ఆదాయం



కొత్తపలి ఏప్రిల్ 22 యువతరం న్యూస్: మండల కేంద్రం కొత్తపల్లి తాండవ మల్లేశ్వర స్వామి ఆలయం శ్రీ ఆంజనేయ స్వామి ఆలయం ఈ రెండు ఆలయాలకు చెందిన భూములను కౌలుకు వేలంపాట వేయగా రూ.6,36000 ఆదాయం వచ్చిందని ఈవో కార్తీక్ అన్నారు. మండల కేంద్రంలోని శ్రీ పార్వతి సమేత తాండవ మల్లేశ్వరస్వామి, శ్రీ ఆంజనేయస్వామి వార్ల దేవస్థానా లకు చెందిన భూములు బహిరంగ వేలం పాటను బుధవారం నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రెండు దేవస్థానాలకు ఉన్న సుమారు 58 ఎకరాలను ఒక సంవత్సర కాలానికి వేలంపాట వేశామన్నారు. ఈ వేలంపాట లో రూ.6,36000 ఆదాయం వచ్చింద న్నారు.ఈ వేలంపాటలో పోలం దక్కించుకున్న వారు వచ్చే మార్చి నెల చివరి వరకు పోలం సాగుచేసుకునేందుకు హక్కు ఉంటుందన్నారు. ఈ భూములు గత ఎడాది వేలంపాట నిర్వహించగా రూ.6,76000 వచ్చిందని తెలిపారు. దింతో గత ఎడాది కంటే ఈ ఎడాది రూ. 40,000 ఆదాయం తగ్గినన్నారు. ఈ వేలంపాటలో దేవదాయశాఖ వారు, గ్రామ పెద్దలు, పాటదారులు పాటదారులు పాల్గొన్నారు.

## చందనోత్సవ విజయానికి అండగా నిలిచిన అధికారులకు సింహాచలం దేవస్థానం కృతజ్ఞతలు





ఉత్తరాంధ్ర ప్రతినిధి ఏప్రిల్ 22 యువతరం న్యూస్ : సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామివారి ప్రసిద్ధ చందనోత్సవ వేడుక విజయవంతంగా నిర్వహించడంలో కీలక పాత్ర పోషించిన జిల్లా పరిపాలనకు దేవస్థానం అధికారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సింహాచలం దేవస్థానం ఈవో వెంకటరావు, జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరిని మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. అదేవిధంగా జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్‌ను బుధవారం ఆయన ఛాంబర్‌లో కలిసి సత్కరించి జ్ఞాపిక అందజేశారు. వేడుకల నిర్వహణలో అన్ని విభాగాల సమన్వయం, భక్తులకు అందించిన సౌకర్యాలు ప్రశంసనీయమని ఈవో వెంకటరావు పేర్కొన్నారు. జిల్లా యంత్రాంగం సమర్థవంతమైన ప్రణాళికతో పాటు భద్రతా చర్యలు చేపట్టడం వల్లే ఈ ఏడాది చందనోత్సవం ఎటువంటి ఆటంకాలు లేకుండా ఘనంగా సాగిందని తెలిపారు. భక్తుల రద్దీని సమర్థంగా నియంత్రించడం, సౌకర్యాలు మెరుగుపరచడం వంటి అంశాల్లో అధికారులు చేసిన కృషి విశేషమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం మరియు జిల్లా అధికారుల మధ్య ఉన్న సమన్వయం భవిష్యత్‌లో కూడా ఇలాగే కొనసాగాలని ఆకాంక్షించారు.

## చోడవరం అన్నా క్యాంటీన్ కళకళ

### ప్రజల అపూర్వ స్పందన:




అనకాపల్లి జిల్లా ఇన్చార్జి ఏప్రిల్ 23అరుణభూమి న్యూస్: అనకాపల్లి జిల్లా చోడవరం మండల హెడ్ క్వార్టర్ లో,చోడవరం బస్టాండ్ ఎదురుగా ప్రారంభించిన అన్నా క్యాంటీన్ శ్రామికులు, ప్రయాణికులు, అన్నార్థల తో కలకలాడుతుంది. తక్కువ ధరకే రుచికరమైన భోజనం అందుబాటులో ఉండడంతో ప్రజలందరూ సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు కి ఏర్పాటుకు కృషిచేసిన చోడవరం నియోజకవర్గ ఎమ్మెల్యే రాజు కి ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.

## "పెద్దపాడు, దామోదరం సంజీవయ్య బాల సదన్ హాస్టల్ ను తనిఖీ చేసిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి "





కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 22 యువతరం న్యూస్ : బుధవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి బుధవారం పెద్దపాడు నందు గల దామోదరం సంజీవయ్య బాల సదన్ హాస్టల్ ను తనిఖీ చేశారు. బాల సదన్ లోని అపరిశుభ్ర పరిస్థితులను చూసి అక్కడ సిబ్బందిని బాలసదన్ పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు. అలాగే పిల్లలని అడిగి వారికందుతున్న భోజన వసతి సదుపాయాల గురించి విచారించగా పిల్లలు వారికి నాణ్యమైన భోజనం పెట్టడం లేదని గుడ్లు పిల్లలందరికి పెట్టడం లేదని జడ్జి కి విన్నవించారు. జడ్జిగారు అక్కడ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేసి పిల్లలకు సరైన భోజనం మరియు అందరికీ గుడ్లు కచ్చితంగా పంపిణీ చేయాలని ఆదేశించారు. బాలసదన్ లో తగినంత సిబ్బంది ఉన్నా కూడా ఇలా పిల్లల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యాలయాలకు సంబందించిన రిజిస్టర్ లను పరిశీలించి అసంతృప్తి వ్యక్తం చేశారు . ఏవైనా లోపాలు ఉంటే వాటి మీద అవసరమైన చర్యలు తీసుకోవడానికి సంబంధిత ఉన్నత అధికారుల దృష్టికి తీసుకొనివేళతాము అని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో ఆయా సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి పరిరక్షణకు విద్యార్థులు కృషి చేయాలి

### ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి ప్రకృతి పరిరక్షణకు కృషి చేయాలి
### ప్రధానోపాధ్యాయురాలు ఉమా రాజేశ్వరి వెల్లడి



పెద్దకడబూరు ఏప్రిల్ 22 (యువతరం న్యూస్ ప్రతినిధి) : మండల కేంద్రమైన పెద్దకడబూరు గ్రామంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం ధరిత్రి దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు ఉమా మహేశ్వరి మాట్లాడుతూ విద్యార్థులు చిన్నప్పటి నుంచే మొక్కలు నాటి, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి, ప్రకృతి పరిరక్షణకు కృషి చేయాలని సూచించారు. అలాగే జనవిజ్ఞాన వేదిక నాయకుడు శంకరయ్య మాట్లాడుతూ కార్బన్ ఉద్గారాల వల్ల పెరుగుతున్న ఉష్ణోగ్రతలను తగ్గించాలంటే మొక్కల పెంపకం అవసరమని తెలిపారు. చెట్ల పెంపకంతో ప్రకృతి పునర్నిర్మాణం అవసరమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

యువతరం న్యూస్ The Voice of youth
గురువారం 23-04-2026

# బుక్ కీపర్లకు 140 మొబైల్ ఫోన్ల పంపిణీ

## పంపిణీ చేసిన టీడీపీ ఇంచార్జి నల్ల గౌని రాఘవేంద్ర రెడ్డి





మంత్రాలయం రూరల్ ఏప్రిల్ 22 (యువతరం న్యూస్ ప్రతినిధి) : మంత్రాలయం నియోజకవర్గంలోని బుక్ కీపర్లకు డిజిటల్ సేవలను మరింత సమర్థవంతంగా అందించాలనే లక్ష్యంతో తెలుగుదేశం పార్టీ ఇంచార్జి ఎన్.రాఘవేంద్ర రెడ్డి 140 మొబైల్ ఫోన్లను బుధవారం ఘనంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామ స్థాయిలో సేవల అందజేతలో బుక్ కీపర్ల పాత్ర ఎంతో కీలకమని, ఆధునిక సాంకేతికతను అందుబాటులోకి తీసుకువచ్చి వారి పనితీరును మరింత వేగవంతం చేయడమే ఈ కార్యక్రమం ఉద్దేశమని తెలిపారు. అలాగే ప్రజలకు మెరుగైన సేవలు అందేలా ప్రతి విభాగంలో డిజిటల్ వినియోగాన్ని ప్రోత్సహించడంలో తాము ముందుంటామని పేర్కొన్నారు. ఈ చర్యతో గ్రామ స్థాయిలో పరిపాలన మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా మారుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, బుక్ కీపర్లు పాల్గొన్నారు.

# రీ సర్వేతో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం

## తాసిల్దార్ ఉమారాణి



కొత్తపల్లి ఏప్రిల్ 22 యువతరం న్యూస్ : భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపడమే రీ సర్వే ప్రధాన ఉద్దేశం అని కొత్తపల్లి తాసిల్దార్ ఉమారాణి అన్నారు. ఆమె బుధవారం మండల పరిధిలోని గోకవరం గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రీ సర్వే ప్రాజెక్టులో భాగంగా రీ సర్వే డిప్యూటీ తాసిల్దార్ పెద్దన్న ఆధ్వర్యంలో భూమి పూజ నిర్వహించి గ్రౌండ్ ట్రూ థింగ్ ప్రక్రియ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రీ--సర్వేతో భూ రికార్డుల శుద్ధి జరిగి రైతులకు స్పష్టమైన హక్కులు కలుగుతాయన్నారు. రీ--సర్వే ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా చేస్తామన్నారు.సుదీర్ఘకాలంగా, హద్దులు, తదితర సమస్యలకు సర్వేలో వేగంగా పరిష్కారం ఉంటుందని చెప్పారు. గ్రామాలలో రైతులు భవిష్యత్‌లో ఇబ్బందులు పడకూడదన్న ఉద్దేశంతో ప్రభుత్వం రీసర్వే నిర్వహిస్తున్నదన్నారు.రైతులు సహకరించాలని,వారి భూములు,పొలాలవివరాలును సక్రమంగా నమోదు చేయించుకోవాలన్నారు.సర్వే పూర్తయిన తర్వాత రైతులకు కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల సర్వే రాజశేఖర్, గ్రామ విఆర్ఓ శ్రీనివాసులు, రెవిన్యూ సిబ్బంది రైతులు పాల్గొన్నారు

# ప్రభుత్వ పాఠశాలల్లో మీ పిల్లలను చేర్పించండి..



కొత్తపల్లి ఏప్రిల్ 22 యువతరం న్యూస్ : ప్రభుత్వ పాఠశాలలో తల్లిదండ్రులు తమ పిల్లలను చేర్పించి నాణ్యమైన విద్యను పొందే అవకాశం ఉందని గోకవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుబ్బారాయుడు, తెలిపారు. ఈ సందర్భంగా వారు బుధవారం గోకవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరిధి ఎదురుపాడు గ్రామంలో బడి పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు కే.సుబ్బరాయుడు మాట్లాడుతూ విద్యార్థుల నమోదు పెంపు లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. అదేవిధంగా తల్లిదండ్రులకు విద్య ప్రాముఖ్యతను కూడా వివరించారు.నిష్ణాతులైన శిక్షణ పొందిన ఉపాధ్యాయులచే చక్కటి బోధన ఉంటుందని తెలపడం జరిగిందన్నారు. అంతేకాకుండా ప్రభుత్వ పాఠశాలలో లభించే ఉచిత సదుపాయాలు నాణ్యమైన విద్యను గూర్చి కూడా అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ప్రతి విద్యార్థి పాఠశాలలో చేరి విద్యను కొనసాగించాలన్న ఉద్దేశంతోనే ఈ ప్రచారాన్ని కొనసాగిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు జె వెంకటస్వామి, సురేంద్ర సింగ్, కరీముల్లా విజయలక్ష్మి కిరణ్ కుమార్, కృష్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.

# వర్క్ స్పేస్‌లో వర్త్‌ఫుల్‌గా..




కంప్యూటర్, ల్యాపీ లేకుండా ఒక్కరోజు గడవడం అసాధ్యం. ఐటీ జాబ్ చేసే ఉద్యోగి.. డిగ్రీ చదివే విద్యార్థి.. స్టార్టప్ నడిపే యువ ఆంత్రప్రెన్యూర్.. ఎవరైనా కావచ్చు. గంటలు గంటలు వాటిపైనే పని. ఈ క్రమంలో చాలామంది గమనించరు గానీ.. శరీరంలో అనేక మార్పులు చోటు చేసుకుంటాయి. మౌస్ ఎక్కువగా వాడటం వల్ల మణికట్టు దగ్గర నల్లగా కాయ కాసేస్తుంది. మోచేయి గుంజడం.. నడుం నొప్పి.. మెడ లాగడం.. కాళ్ల తిమ్మిర్లు ఇలా పలు రకాల సమస్యలు వస్తుంటాయి. వాటిని గమనించకపోతే, పెద్ద అనారోగ్య సమస్యలకు దారి తీయొచ్చు.అందుకే స్మార్ట్‌గా పని చేయాలి. అందుకే ఈ స్మార్ట్ గ్యాడ్జెట్‌లు. వీటిని వాడితే పని ప్రశాంతంగా సాగిపోతుంది! ప్రయత్నించి చూడండి.

### మోచేతికి మంచి సపోర్ట్

చేయి లాగడం.. భుజం నొప్పి సమస్యలకు ఆర్మ్ రెస్ట్ ప్యాడ్‌ను వాడొచ్చు. ఇది చేతికి, భుజానికి మంచి సపోర్ట్ ఇస్తుంది. దీన్ని టేబుల్, ఆఫీస్ డెస్క్‌కు సులభంగా అమర్చుకోవచ్చు. దీంట్లో ఉండే మెమరీ ఫోమ్ మెత్తగా ఉండి, మన చేతిమీద ఒత్తిడిని తగ్గిస్తుంది. దీంతో మెడ, చేతులు, భుజాల మీద ఎక్కువ స్ట్రెయిన్ పడదు. ఇది వాడేటప్పుడు చాలా సౌకర్యంగా అనిపిస్తుంది. ప్యాడ్‌ను 180 డిగ్రీల్లో ఎటైనా తిప్పుకోవచ్చు. కుడి, ఎడమ చేతులకు అనుకూలంగా దీన్ని మార్చుకోవచ్చు. ఐప్యాడ్‌లపై డ్రాయింగ్స్ వేసేవారికి కూడా చక్కగా ఉపయోగపడుతుంది. దీన్ని బ్యాగులో పెట్టుకుని ఎక్కడికైనా తీసుకెళ్లొచ్చు. ఎప్పుడైనా అవసరం లేకపోతే పక్కకు తిప్పి పెట్టుకోవచ్చు.

**ఫ్యాడ్ ధర రూ.999**

**దొరుకు చోటు:** https://bit.ly/3VoXy8m

**కాళ్ల తిమ్మిర్లకు చెక్**

**19**

ఇంటి నుంచి పని చేసేవారికి, ఆఫీసులో గంటల తరబడి కూర్చునే వారికి ఎర్గోనామిక్ ఫుట్‌రెస్ట్ చక్కని ఆప్షన్. వెన్ను, కాళ్లకు మంచి సపోర్ట్ ఇస్తుంది. కూర్చునే భంగిమ మెరుగుపడుతుంది. పాదాలు, కాళ్లు, వెన్నుకు సరైన సపోర్ట్ దొరుకుతుంది. కుర్చీలో కూర్చుని కాళ్లు దీనిపైన పెట్టుకోవచ్చు. ఈ ఫుట్‌రెస్ట్‌ను మనకు నచ్చిన విధంగా మార్చుకోవచ్చు. ఎత్తును ఆరు రకాలుగా అడ్జెస్ట్ చేసుకునే వీలుంది. సోఫా మీద కూర్చున్నప్పుడు కూడా చక్కగా వాడుకోవచ్చు. ఫుట్‌రెస్ట్ మధ్యలో ఉన్న 'మసాజ్ రోలర్స్'తో పాదాలను మసాజ్ చేసుకోవచ్చు కూడా. స్టాండ్ కింద ఉన్న యాంటి స్లిప్ ప్యాడ్స్.. ఫుట్‌రెస్ట్ జారకుండా పట్టుకుంటాయి. సైజు చిన్నగా ఉండటంతో ఎక్కడికైనా సులభంగా తీసుకెళ్లవచ్చు.

కంప్యూటర్, ల్యాప్‌టాప్.. దేనిపై పని చేస్తున్నా మౌస్ వాడకం అనివార్యం. ఈ క్రమంలో చేతి మణికట్టు నొప్పి, కీళ్ల సమస్యలు మామూలే.

# మెడికల్ కాలేజీలో ర్యాగింగ్ గుట్టు తేల్చిన పోలీసులు. గతంలో, ఇప్పుడు అదే సీనియర్ విద్యార్థుల ర్యాగింగ్ పేరుతో ఎన్ఎంసికి ఫిర్యాదులు

## మెడికల్ కాలేజీలో ఎటువంటి ర్యాగింగ్ జరగలేదు.

## గత ఫిర్యాదు గానీ ఇప్పటి ఫిర్యాదు విషయం లో కానీ. అడిషనల్ డీఎంఈ మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ కే చిట్టి నరసమ్మ.




కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 22 యువతరం న్యూస్ : సీనియర్ విద్యార్థుల అంతర్గత సమస్యలతోనే ర్యాగింగ్ పేరుతో ఫిర్యాదు. కాలేజీలో ఎటువంటి ర్యాగింగ్ జరగలేదని విచారణలో తేలింది. టూ టౌన్ సి.ఐ. శ్రీధర్. కర్నూలు మెడికల్ కాలేజీలో ర్యాగింగ్ పేరుతో రేగిన కళకలం ఎండ్ కార్డు పడింది. ర్యాగింగ్ పేరుతో వచ్చిన మెయిల్స్ లో సివియారిటీ ఉండటంతో ఎంటువంటి ఇబ్బంది పడకుండా నేరుగా తనవద్దకు వచ్చి కలవాలని రిప్లై మెయిల్ ఇవ్వగా స్పందించక పోవడం తన ఇంటికి అయినా తీసుకువెళతానని భయం అక్కర్లేదని కూడా బరోసా ఇస్తూ చెప్పినప్పటికీ ఎటువంటి రిప్లై రాకపోవడం తో ప్రిన్సిపల్ ఎస్పీ కి విషయం తెలపటం తో దీంతో రంగంలో దిగిన పోలీసులు ర్యాగింగ్ మెయిల్ ఆధారంగా విచారణ చేసి ర్యాగింగ్ గుట్టు ను తేల్చడం జరిగింది. గతంలో కూడా ర్యాగింగ్ పేరుతో ఇదే మెయిల్ నుంచి మెయిల్స్ వెళ్ళాయని తేలడం తో సదరు విద్యార్థులను నేరుగా ర్యాగింగ్ కమిటీ తో కలిసి విచారణ చేయగా మొదట ఒప్పుకోకపోవడంతో సాంకేతిక ఆధారాలన్ని( ఫోన్ ఐడి, మెయిల్ లాగిన్స్ ) బయట పెట్టడంతో అప్పుడు తామే చేసామని ఒప్పుకోవడం జరిగింది. ఈ విషయంపై బుధవారం ప్రిన్సిపల్ ఛాంబర్ లో జరిగిన ప్రెస్ మీట్ లో ప్రిన్సిపల్ డా.చిట్టి నరసమ్మ మాట్లాడుతూ మెడికల్ కాలేజీలో ఎటువంటి ర్యాగింగ్ జరగలేదని తల్లిదండ్రులు ఎవరు భయపడాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. ఫస్ట్ ఇయర్ విద్యార్థులకు సెపరేట్ గా వసతి ఉంటుందని ఎటువంటి భయం అక్కర్లేదని గతంలో కూడా ఇదే విషయం చెప్పామని పోలీసుల విచారణలో క్లియర్ గా ర్యాగింగ్ అంశము ఫేక్ అని తేలిందని అది సీనియర్ విద్యార్థులలో కొందరి విద్యార్థుల అంతర్గత సమస్యతో ఫిర్యాదు చేశారని తేలిందని తెలిపారు. ఈ అంశం పై చర్యల విషయం పై కమిటీ ల తో మాట్లాడి నిబంధనల మేరకు తదుపరి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇటువంటి చర్యలు మరల ఎవరైనా చేపడితే ఈసారి తీవ్రమైన చర్యలు తీసుకుంటామని ఇది మంచి పద్ధతి కాదని చదువుకోవడానికి వచ్చిన విద్యార్థులు తమ చదువుపై దృష్టికి కేంద్రీకరించాలని విద్యార్థులను హెచ్చరించారు. అన్నీ స్థాయిల్లో హాస్టల్లో, కాలేజీలో కమిటీలు ఏర్పాటు చేశామని చిన్న సమస్య కూడా నేరుగా ఫిర్యాదు చేయొచ్చని వెంటనే చర్యలు తీసుకుంటామనీ అందువల్లే ఎటువంటి ర్యాగింగ్ జరగడం లేదని తెలిపారు. టూ టౌన్ సిఐ శ్రీధర్ మాట్లాడుతూ ఎస్పీ ఆదేశాల మేరకు ర్యాగింగ్ మెయిల్స్ పై పూర్తి సాంకేతిక ఆధారాలు సేకరించామని ఇదే మెయిల్ నుంచి ఒకే మెయిల్ నుంచి గతంలో కూడా ఫిర్యాదులు వెళ్లాయని ఆ మెయిల్ సీనియర్ విద్యార్థులదని తేలిందనీ చివరికి వారు కూడా అంతర్గత సమస్యతో ఒత్తిడితో చేశామని ఇంకొకసారి ఇలాంటి తప్పు జరగదని ఒప్పుకోవడం జరిగిందని తెలిపారు. విద్యార్థుల పై చర్యలకు సంబంధించి కాలేజీ కమిటీలే చర్యలు తీసుకోవచ్చు అన్నారు. అయితే ప్రిన్సిపల్ సదరు విద్యార్థులని హాస్టల్ నుంచి బయటికి పంపామని వారికి హాస్టల్లో అవకాశం లేదని ఈమెయిల్ విషయంలో మరేవరి పాత్ర ఉన్నట్లు తెలిపే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ ప్రెస్ మీట్ లో వైస్ ప్రిన్సిపల్ లో డాక్టర్ శ్రీరాములు డాక్టర్స్ సింధియా శుభప్రద, యాంటీ ర్యాగింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ . రామ కృష్ణా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా బదిలీల కౌన్సిలింగ్ ప్రక్రియ చేపట్టిన... కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్








## 133 మంది పోలీసులకు బదిలీలు.

కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 22 యువతరం న్యూస్ : సాధారణ బదిలీల్లో భాగంగా బుధవారం కర్నూలు జిల్లాలోని పోలీసు స్టేషన్ లలో ఒకే చోట 5 ఏళ్ళు సర్వీసు పూర్తి చేసుకున్న పోలీసు సిబ్బందికి బదిలీల కౌన్సిలింగ్ ప్రక్రియను పారదర్శకంగా చేపట్టామని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ తెలిపారు. జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో జరిగిన బదిలీల కౌన్సిలింగ్ ప్రక్రియ కు మొత్తం 133 మంది హాజరయ్యారు. ఇందులో 15 మంది ఎఎస్సైలు, 25 మంది హెడ్ కానిస్టేబుల్స్ , 93 మంది కానిస్టేబుల్స్ ఉన్నారు. ఈ సందర్భంగా కర్నూలు ఎస్పీ పోలీసు సిబ్బందితో మాట్లాడారు. పలు సూచనలు చేశారు. ఒకే పోలీసుస్టేషన్ లో 5 సంవత్సరాలు పూర్తి చేసుకున్న పోలీసులకు నిబంధనల ప్రకారం పారదర్శకంగా బదిలీల ప్రక్రియ చేపట్టామన్నారు. గతంలో పని చేసిన పోలీసుస్టేషన్ లు కాకుండా , తమ స్వంత మండలం, నియోజకవర్గం మినహాయించి, ఇతర పోలీసు స్టేషన్ లు ఎంపిక చేసుకోవాలని తెలిపారు. ఖాళీల ఆధారంగా ఉన్న పోలీసు స్టేషన్ ల ను ఎంచుకోవాలని సూచించారు. విధుల పట్ల అలసత్వం వహించకుండా సంతృప్తికర బదిలీలతో మరింత భాధ్యతగా పని చేయాలన్నారు. పోలీసు సిబ్బందికి కోరుకున్న చోటుకే బదిలీలు జరగడంతో బదిలీల పట్ల పోలీసు సిబ్బంది అందరూ ఆనందం వ్యక్తం చేశారు. పోలీసు సిబ్బందిని కోరుకున్న ప్రాంతాలకు బదిలీ చేయడంతో జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు నాగరాజు , జిల్లా ఎస్పీ కి పోలీసు సిబ్బంది తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా , డిపిఒ ఎఓ విజయలక్ష్మీ , డిపిఓ సిబ్బంది ఉన్నారు.

# గ్రామాలలో పారిశుధ్యం, తాగునీరు, వీధి దీపాల నిర్వహణ లో లోపాలు ఉండకూడదు

## విధులపట్ల నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవు.

## బాల్య వివాహాలు అరికట్టడంలో గ్రామస్థాయి అధికారులు కీలక పాత్ర పోషించాలి.

## జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి.





కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 22 యువతరం న్యూస్: గ్రామాలలో పారిశుధ్యం, తాగునీరు, వీధి దీపాల నిర్వహణ మెరుగుపరచాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి ఎంపిడిఓ లను, పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో ఎంపీడీవోలు, డిప్యూటీ ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులతో పారిశుధ్యం, త్రాగునీరు, బాల్యవివాహాల నివారణ అంశాలపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాలలో పారిశుధ్యం, తాగునీరు, వీధి దీపాలను సక్రమంగా నిర్వహించడం పంచాయతీ కార్యదర్శుల ప్రాథమిక బాధ్యత అన్నారు. తన పర్యటనలో భాగంగా మండలాలు, గ్రామాలను సందర్శించినప్పుడు దాదాపు అన్ని చోట్లా చెత్త పేరుకుపోయి ఉండటాన్ని గమనించానన్నారు. ఇటీవల పత్తికొండ మండలం కొత్తపల్లి గ్రామంలో పర్యటించే సమయంలో పారిశుధ్యం లోపాన్ని గమనించడం జరిగిందన్నారు. తుగ్గలి, మద్దికెర, చిప్పగిరి, హోళగుంద, కోసిగి తదితర మండలాల్లో పారిశుధ్యం లోపాలు అధికంగా ఉన్నాయని, వాటిని మెరుగుపరిచే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. గ్రామాల్లో తడి చెత్త, పొడి చెత్త వేరు చేసి ఎస్ డబ్ల్యుపిసి షెడ్ ల వద్దకు తీసుకొని వెళ్లాలన్నారు. ఇన్ని సార్లు చెప్పిన తర్వాత కూడా పారిశుధ్యం పనులలో మార్పు రాకపోతే చర్యలు చాలా కఠినంగా ఉంటాయన్నారు. ఒక గ్రామం అభివృద్ధి, అందం ప్రధానంగా పారిశుధ్యంపై ఆధారపడి ఉంటుందన్నారు. బస్ స్టాండ్, రైల్వే స్టేషన్, శానిటేషన్, బ్యూటిఫికేషన్ వంటి అంశాలు గ్రామ ప్రతిష్టను ప్రతిబింబిస్తాయన్నారు. పారిశుధ్య పనుల కోసం ప్రభుత్వం అన్ని సదుపాయాలు కల్పించినప్పటికీ కేవలం పంచాయతీ కార్యదర్శుల పర్యవేక్షణ లోపం కారణంగా సమస్యలు వస్తున్నాయని కలెక్టర్ పేర్కొన్నారు. శానిటేషన్ అత్యంత ప్రాముఖ్యం అని, ఎక్కడా చెత్త కనిపించకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు. మేజర్ పంచాయతీల్లో చెత్త వేయరాదు అని సూచనలు ఉన్నా, అవి పట్టించుకోకుండా చెత్త వేస్తున్న ప్రదేశాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ డిపిఓ ను ఆదేశించారు. త్రాగు నీరు కు సంబంధించి జిల్లాలో ఉన్న 35 ఎస్ఎస్ ట్యాంకులను నింపడం జరుగుతోందన్నారు. ఏప్రిల్ 1వ తేదీ నుంచి ఏప్రిల్ 30వ తేదీ వరకు తుంగభద్ర ఎల్ఎల్‌సి (తుంగభద్ర ఎల్ ఎల్ సి ) కాలువ ద్వారా నీటి విడుదల ఉండడం వల్ల, నీళ్లను పంప్ చేస్తున్నామన్నారు. ఇప్పటికీ 70%, 60%, కొన్ని 90% వరకు కూడా నిండాయన్నారు. ఏప్రిల్ లో నింపిన నీరు జూలై సగం వరకువాడుకోగలమని, నీరు సమృద్ధిగా ఉన్నప్పటికీ వార్తాపత్రికల్లో ప్రతికూల వార్తలు వస్తున్నాయని కలెక్టర్ తెలిపారు. ఎక్కడైనా పైప్ లైన్ సమస్యలు ఉంటే వాటిని ముందుగానే గుర్తించి తాగునీటి సమస్య రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. త్రాగునీటి వనరులు పుష్కలంగా ఉన్నప్పటికీ, ప్రజలకు సమానంగా పంపిణీ చేయడంలో లైన్‌మెన్, వాటర్ మెన్ విఫలమవుతున్నారని, నీరు అందరికీ సమానంగా పంపిణీ చేయాలన్నారన్నారు. ఏ మండలాల్లో నీటి సమస్యలపై ప్రతికూల వార్తలు వస్తున్నాయో, ఆయా మండలాల అధికారులు వివరణ ఇవ్వాలన్నారు. పన్నుల ద్వారా వసూలు చేసిన మొత్తాన్ని కొంచెం వీధి దీపాలకు ఖర్చు చేయాలన్నారు. కనీసం అవసరమైన చోట రెండు దీపాలైనా ఏర్పాటు చేయాలని, ఏ ప్రాంతాన్ని చీకటిలో ఉంచకూడదన్నారు. త్రాగునీరు, పారిశుధ్యం, వీధి దీపాల విషయంలో మెరుగైన పనితీరు కనబరచాలని, అలాగే బాల్య వివాహాలను అరికట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఇంత చెప్పిన తర్వాత కూడా ఎవరైనా బాధ్యతారాహిత్యంగా ప్రవర్తిస్తే, వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రతి నెల మొదటి వారంలో డ్రైన్స్ అన్నిశుభ్రం చేయించాలన్నారు. వర్షాకాలం ప్రారంభమయ్యేలోపు, అంటే మే నెలాఖరు కల్లా అన్ని పైప్‌లైన్ రిపేర్లు, ట్యాంకుల క్లీనింగ్ పూర్తి చేయాలన్నారు. ఎక్కడైనా డ్రైనేజీలో వాటర్ పైప్‌లైన్లు ఉంటే చెక్ చేసి తీసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కలుషిత నీటికి సంబంధించి ఏదైనా ఒక్క కేసు నమోదైనా మీరే బాధ్యులని కలెక్టర్ హెచ్చరించారు. మంత్రాలయం మండలం రచ్చుమర్రి గ్రామంలో పర్యటిస్తున్న సమయంలో బాల్య వివాహాన్ని ఆపడం జరిగిందన్నారు. ఎక్కడైనా బాల్య వివాహం జరిగితే పంచాయతీ సెక్రెటరీ, వీఆర్వో, అంగన్‌వాడీ సిబ్బందిని బాధ్యులని తెలిపారు. బాల్య వివాహాలు నిర్మూలనకు ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకోవాలన్నారు. గత ఏడాది మన జిల్లాలో 83 బాల్య వివాహాలను అరికట్టామన్నారు. ఈ మూడు నెలల్లో కూడా మరో 40 కి పైగా బాల్య వివాహాలను ఆపగలిగామన్నారు. చదువు మధ్యలో ఆపేసిన పిల్లలందరినీ గుర్తించి, వారిని తిరిగి పాఠశాలల్లో చేర్పించాలన్నారు. ప్రస్తుతం 9, 10 తరగతుల అడ్మిషన్లు జరుగుతున్నాయి కాబట్టి వారిని మెయిన్ స్ట్రీమ్ లోకి తీసుకురావాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో డిపిఓ భాస్కర్, ఎంపీడీవోలు, డిప్యూటీ ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



# ఆర్‌ఎస్‌వీ ఇన్‌ఫెక్షన్ అంటే..

పిల్లల పెంపకం మా అన్నయ్య పాపకు తొమ్మిది నెలలు. వారం రోజుల క్రితం బాగా దగ్గు, జలుబు, జ్వరం వచ్చింది. మూడు రోజుల తర్వాత ఎగపోత మొదలైంది. న్యుమోనియా అనుకొని హాస్పిటల్‌కి తీసుకెళ్లాం. వైద్యులు న్యుమోనియా కాదన్నారు. అయిదు రోజులు హాస్పిటల్‌లో ఉన్నాం. ఆర్‌ఎస్‌వీ ఇన్‌ఫెక్షన్ వల్ల ఇలా అవుతున్నదని చెప్పారు. అసలు ఆర్‌ఎస్‌వీ అంటే ఏమిటి? దానిని టీకాలతో నివారించలేమా? రెస్పిరేటరీ సిన్సిషియల్ వైరస్ (ఆర్‌ఎస్‌వీ) వల్ల వచ్చే ఇన్‌ఫెక్షన్‌ని 'బ్రాంకియోలైటిస్' అంటారు. ఇది ఏడాదిలోపు చిన్న పిల్లల్లో ఎక్కువగా వస్తుంది. పెద్దలకూ రావొచ్చు. కానీ, సాధారణ జలుబులాగా ఉంటుంది. వయసు ఎంత తక్కువగా ఉంటే అంత ఎక్కువ ప్రభావం చూపుతుంది. ఒకటి, రెండేళ్ల పిల్లల్లో దాదాపు పది రోజులు ఇన్‌ఫెక్షన్ ఉంటుంది. మూడు నాలుగు రోజుల తర్వాత దీని లక్షణాల తీవ్రత పెరుగుతుంది. దగ్గు, జలుబు, జ్వరంతో ఖంగు ఖంగుమని ఏకధాటిగా దగ్గుతుంటారు. కొంతమంది పిల్లల్లో ఆయాసం వస్తుంది. ఆక్సిజన్ లెవెల్ తగ్గుతుంది. మూడు నాలుగు రోజులు అలా ఉండి తగ్గుతుంది.

# బతుకమ్మపై సర్కారు శీతకన్ను



సోయిలేని కాంగ్రెస్ పాలనలో బతుకమ్మ తీరు మారింది. స్వరాష్ట్ర ఉద్యమానికి నేపథ్యంలా నిలిచిన ప్రజల పండుగ అయిన బతుకమ్మకు ఆదరణ కరువై కళ తప్పుతున్నది. ఉమ్మడి రాష్ట్రంలో తిరుగుబాటు బావుటాలా ఎగిసిన బతుకమ్మ, కేసీఆర్ పాలనలో కీర్తి బావుటాలా విలసిల్లిన బతుకమ్మ, కాంగ్రెస్ ప్లుజావా అని స్వరాష్ట్రంలో అనాదరణకు గురవుతున్నది. మార్పు పేరిట అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పాలకులు చిన్న గా చిన్న మార్పుతో మొదలుపెట్టి ఏకంగా తెలంగాణ తల్లినే మార్చేశారు. అమ్మ చేతిలో బతుకమ్మను మాయం చేశారు. ఇవీ తెలంగాణ తల్లి పట్ల, ఆ తల్లి గుండెల్లో నెలకొన్న బతుకమ్మ పట్ల వారికున్న భక్తిశ్రద్ధలు. ఇప్పుడు బతుకమ్మపైనే శీతకన్ను వేసి ప్రజల సెంటిమెంటుతో ఆటాడుకుంటున్నారు. కాంగ్రెస్ పాలనలో బతుకమ్మ కష్టాలు అన్నీఇన్నీ కావు. సంబురాలు జరిపేందుకు పంచాయతీలకు ఇచ్చే నిధులకు మొండిచేయి చూపింది సర్కారు. బతుకమ్మ అంటేనే గుర్తొచ్చే చీరల పంపిణీకి రెండో ఏడాదీ ఎగనామం పెట్టింది. 60 లక్షల మందికి ఒక్కొక్కరికి ఒకటి కాదు, రెండు ఇస్తాం.. 1.2 కోట్ల చీరలు పంచి వస్తున్నాయని ఊరించిన సర్కారు చివరకు ఒక్కటీ ఇవ్వకుండా చేతులెత్తేసింది. ఆడపడుచుల ఆశలపై నీళ్లు గుమ్మరించింది. అటు కాంగ్రెస్ మార్కు కరెంటు కష్టాలతో సద్దుల బతుకమ్మకు కూడా సెల్‌ఫోన్ వెలుగులే దిక్కయ్యాయి. బతుకమ్మను రాష్ట్ర ఉత్సవంగా గుర్తించేందుకు కాంగ్రెస్ సర్కారుకు మనసు రాలేదు. ప్రజల పండుగ అంటున్నారు మరి ప్రజలే జరుపుకోవాలి అన్నట్టుగా చేతులు ముడుచుకుని కూర్చున్నది. హైదరాబాద్‌లో ఘనంగా పండుగ జరుపుకొనే సంప్రదాయాన్ని అటకెక్కించింది. పండుగ సందర్భంగా గుర్తుండుకునే గొప్ప కార్యక్రమం ఏదీ సర్కారు చేపట్టకపోవడం కొట్టొచ్చినట్టు కనిపించింది. నగర కూడళ్లలో కళావిహీనమైన రబ్బరు ట్యూబుల బతుకమ్మలు పేర్చి తన కళాపోషణను చాటుకున్నది. నగర వీధులను హోరెత్తించే బతుకమ్మను సరూర్‌నగర్ స్టేడియంలోకి నెట్టేసి ఇంతే సంగతులు అనిపించింది. ఓ వెయ్యిమంది అక్కడ బతుకమ్మ ఆడితే ఇదే ప్రపంచ రికార్డు అని టాంటాం వేసుకుంటున్నది. ఆ మాత్రానికే మురిసిపోతే ఎలా? హనుమకొండ వేయిస్తంభాల గుడి, పద్మాక్షి గుట్ట, కరీంనగర్ సర్కస్ గ్రౌండ్, మానేరు తీరం, సిద్దిపేట కోమటిచెరువు గట్టున జరిగిన బతుకమ్మల్లో వేలాదిగా పాల్గొన్న బతుకమ్మల రికార్డు ఎక్కడికి పోవాలి? ఉద్యమకాలంలో, స్వరాష్ట్ర సాధన తర్వాత నెక్లెస్ రోడ్డును అలంకరించిన బతుకమ్మ ఏమైపోవాలి? పండుగ గురించి సర్కారు పెద్దలు, పాలకవర్గీయులు చేసిన వ్యాఖ్యలు కొన్ని గందరగోళానికి దారితీస్తే మరికొందరు ఒక్కొక్కరు ఒక్కో రకం పేర్లతో నవ్వు తెప్పించారు. ఒకరు ఇది గిరిజనుల పండుగ అని సరికొత్త భాష్యం చెప్పారు. మరొకరు జానపద నృత్యాల రాగాలు తీశారు. అసలు బతుకమ్మ ఆత్మను మాత్రం కాంగ్రెస్ సర్కారు పట్టుకోలేదు, ఆ మాటకు వస్తే పట్టించుకోలేదు. 'జై తెలంగాణ' అనేందుకు నోరు రాని ముఖ్యమంత్రి, 'సజ్జల' బతుకమ్మను, సద్దుల బతుకమ్మను తేడా తెలియని మంత్రుల పరిపాలనలో బతుకమ్మ ఆగమాగం కాక ఏమవుతుంది? తల్లి తెలంగాణ నగలు వలిచినోళ్లు బతుకమ్మను నిరాదరణకు గురిచేయడంలో ఆశ్చర్యం ఏముంది? అందుకే బతుకమ్మ వేదికలు సర్కారు వ్యతిరేక నినాదాలతో ప్రతిధ్వనించాయి.

## రాత్రిపూట ఈ లక్షణాలు కనిపిస్తే యమడేంజర్.. మీ కిడ్నీలను కాపాడుకోండి..




శరీరంలోని ముఖ్యమైన అవయవాల్లో మూత్రపిండాలు ఒకటి.. ఇది శరీరం నుండి మలినాలను తొలగించడానికి పనిచేస్తుంది. కిడ్నీలు లేకుండా శరీరం పనిచేయడం కష్టం. కిడ్నీ వైఫల్యానికి ముందే, మన శరీరం సంకేతాలను ఇవ్వడం ప్రారంభిస్తుంది. రాత్రి నిద్రపోతున్నప్పుడు కనిపించే ఈ లక్షణాలను విస్మరించకూడదని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ˊరీరంలోని అతి ముఖ్యమైన అవయవాల్లో మూత్రపిండాలు (కిడ్నీలు) ఒకటి.. కిడ్నీలు శరీరం నుంచి మలినాలను తొలగించడానికి పనిచేస్తాయి.. మూత్రపిండాలు లేకుండా, శరీరం పనిచేయడం కష్టం. మూత్రపిండాలు సరిగ్గా పనిచేయకపోతే, అనేక తీవ్రమైన వ్యాధులు వస్తాయి.. అందుకే మూత్రపిండాలను ఆరోగ్యంగా ఉంచుకోవడం అవసరం. మూత్రపిండాల వైఫల్యానికి ముందే, మన శరీరం సంకేతాలను ఇవ్వడం ప్రారంభిస్తుంది. అయితే.. కిడ్నీ వ్యాధులకు సంబంధించి రాత్రిపూట కొన్ని సంకేతాలు కనిపిస్తాయని.. వాటిని ఎప్పుడూ నిర్లక్ష్యం చేయొద్దని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.

**మూత్రపిండాల దెబ్బతిన్నప్పుడు.. రాత్రి వేళ కనిపించే లక్షణాలేంటో తెలుసుకోండి..**

రాత్రిపూట తరచూ మూత్ర విసర్జన: మూత్ర విసర్జన శరీరం సాధారణ పని.. కానీ రాత్రిపూట అధికంగా మూత్ర విసర్జన చేయడం మూత్రపిండాల వైఫల్యానికి సంకేతం. మూత్రపిండాలలో ఏదైనా సమస్య మొదట మూత్రం ఏర్పడటాన్ని ప్రభావితం చేస్తుంది. మీరు నిద్రలో కూడా మూత్ర విసర్జన చేస్తుంటే.. ఈ లక్షణాన్ని విస్మరించవద్దు. అధికంగా చెమటలు: వేసవిలో అందరికీ చెమటలు పడతాయి, కానీ రాత్రిపూట అధిక చెమటలు పట్టడం మూత్రపిండాల వైఫల్యానికి హెచ్చరిక సంకేతం కావచ్చు. దీనివల్ల శరీరంలో క్రియాటినిన్ స్థాయిలు పెరుగుతాయి.. తీవ్రమైన రక్తపోటు: అధిక రక్తపోటు మూత్రపిండాలు దెబ్బతిన్నాయనడానికి సంకేతం కావచ్చు. మూత్రపిండాలలో లోపం ఉన్నప్పుడు, అవి క్రియేటినిన్‌ను ఫిల్టర్ చేయలేవు, అటువంటి పరిస్థితిలో, క్రియేటినిన్ రక్త నాళాలలో పేరుకుపోవడం ప్రారంభమవుతుంది. ఇది రక్త నాళాలను విస్తరిస్తుంది.. అంతేకాకుండా.. ఇది రక్త ప్రసరణను ప్రభావితం చేసి.. రక్తపోటును పెంచుతుంది. వాంతులు వికారం: వాంతులు కూడా మూత్రపిండాల వైఫల్యానికి సంకేతం. రాత్రి భోజనం తర్వాత మీరు తరచుగా వాంతులు చేసుకుంటే లేదా వికారం అనిపిస్తే, అది మూత్రపిండాలు దెబ్బతిన్నాయనడానికి సంకేతం. అటువంటి లక్షణాలను విస్మరించడం ప్రమాదకరం. పాదాల నొప్పి: ఎటువంటి కారణం లేకుండా మీ పాదాలలో నొప్పి ఉంటే, అది సాధారణం కాదు. శరీరంలో క్రియాటినిన్ స్థాయి పెరిగినప్పుడు, పాదాల నొప్పి సమస్య తలెత్తుతుంది. ఎందుకంటే పాదాలలో క్రియాటినిన్ పెరిగిన మొత్తం పేరుకుపోతుంది. కావున ఈ లక్షణాలను అస్సలు విస్మరించవద్దని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. మీకు ఏమైనా సమస్యలుంటే వెంటనే వైద్య నిపుణులను సంప్రదించి చికిత్స పొందండి..

## వామ్మో ఈ పువ్వులో ఉన్న రహస్యం తెలిస్తే అస్సలు వదలరు..! ఇది నిజం



ఈ మసాలా చర్మాన్ని ప్రకాశవంతంగా, ఆరోగ్యంగా మార్చడంలో సహాయపడుతుంది. ఈ మసాలా నిద్ర నాణ్యతను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. స్టార్ సోంపును సాంప్రదాయకంగా దగ్గు, జలుబు, ఉబ్బసం వంటి శ్వాసకోశ సమస్యలకు చికిత్స చేయడానికి ఉపయోగిస్తారు. స్టార్ పువ్వు రెగ్యులర్ డైట్ లో చేర్చుకోవడం వల్ల పుష్కల పోషకాలు ఉంటాయి. శరీరానికి మేలు చేస్తాయి. స్టార్ అనైజ్ డైట్‌లో చేర్చుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలు తెలుసుకుందాం.. ఈ భారతీయ మసాలా దినుసు ఆరోగ్య ప్రయోజనాలు మిమ్మల్ని ఆశ్చర్యపరుస్తాయి. ఇందులో ఉండే యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ సి శరీర రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తాయి. ఇది వ్యాధులతో పోరాడటానికి సహాయపడుతుంది. స్టార్ సోంపు జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. అపానవాయువు, మలబద్ధకం, అజీర్ణం వంటి సమస్యల నుండి ఉపశమనం కలిగిస్తుంది. స్టార్ సోంపును సాంప్రదాయకంగా దగ్గు, జలుబు, ఉబ్బసం వంటి శ్వాసకోశ సమస్యలకు చికిత్స చేయడానికి ఉపయోగిస్తారు. స్టార్ పువ్వు రెగ్యులర్ డైట్ లో చేర్చుకోవడం వల్ల పుష్కల పోషకాలు ఉంటాయి. శరీరానికి మేలు చేస్తాయి. స్టార్ అనైజ్ డైట్‌లో చేర్చుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలు తెలుసుకుందాం.. స్టార్ సోంపులో యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే నష్టం నుండి శరీరాన్ని రక్షించడంలో సహాయపడతాయి. ఈ మసాలా బాక్టీరియల్, ఫంగల్ ఇన్ఫెక్షన్లతో పోరాడటానికి సహాయపడుతుంది. స్టార్ సోంపులో యాంటీ బాక్టీరియల్, యాంటీ ఫంగల్ లక్షణాలు ఉన్నాయి. ఇవి బ్యాక్టీరియా, వైరస్‌లను తొలగించడంలో సహాయపడతాయి. ఇందులో యాంటీ వైరల్ గుణాలు ఉంటాయి. అంటే ఇది ముఖ్యంగా జలుబు, రొంప సమస్యలకు మంచి ఔషధం అని చెప్పాలి. దీంతో సహజసిద్ధంగా ఇమ్యూనిటీ వ్యవస్థను బలపరుస్తుంది. ఈ మసాలా చర్మాన్ని ప్రకాశవంతంగా, ఆరోగ్యంగా మార్చడంలో సహాయపడుతుంది. ఈ మసాలా నిద్ర నాణ్యతను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. ఈ మసాలా గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. స్టార్ అనైజ్ షుగర్ వ్యాధిగ్రస్తులకు కూడా మంచిది. రక్తంలో చక్కెర స్థాయిలను హఠాత్తుగా పెరగనివ్వకుండా కాపాడుతుంది. షుగర్ బాధితుల్లో మెటబాలిజం రేటు పెంచుతుంది. స్టార్ అనైజ్ షుగర్ వ్యాధిగ్రస్తులకు కూడా మంచిది. రక్తంలో చక్కెర స్థాయిలను హఠాత్తుగా పెరగనివ్వకుండా కాపాడుతుంది. షుగర్ బాధితుల్లో మెటబాలిజం రేటు పెంచుతుంది.

# బువ్వ



'నమస్తే తెలంగాణ–ముల్కనూరు సాహితీపీఠం' సంయుక్తంగా నిర్వహించిన 'కథల పోటీ–2025'లో ప్రత్యేక బహుమతి రూ.5 వేలు పొందిన కథ. కుమారస్వామికి నిద్ర పట్టలేదు. పదేపదే వైకుంఠప్ప అన్న మాటలే గుర్తుకొస్తున్నాయి. అతను పడే వేదనలో అర్థముంది. కడుపునిండా తిని, కంటి నిండా నిద్రపోయే వాళ్లకు ఈ విధమైన ఆలోచనలు ఉండవు. వైకుంఠప్ప పనికి వచ్చినా రాకపోయినా.. అతను లేవనెత్తిన అంశమైతే తీసివేయదగ్గది కాదు. పనోడు చెప్పినా, మనోడు చెప్పినా.. హితకరమైనదైతే వినాలి, ఆచరించాలి. కొందరు మహానుభావులతోపాటు ప్రకృతిలో ఉన్న చెట్టూ–చేమ, పురుగూ–పుట్రల్ని చూసి మనిషి తనను తాను చాలా మార్చుకున్నాడు. రాత్రి పన్నెండు గంటలు దాటింది. తాగునీళ్ల కోసం అటుగా వచ్చిన కుమారస్వామి కొడుకు మిథున్.. అమ్మానాన్నల గదిలో ఇంకా లైటు వెలుగుతుండటం చూసి, చిన్న అనుమానంతో..

**"అమ్మా.. నాన్నా!" అంటూ తలుపు తట్టాడు.**

**కుమారస్వామి భార్య రేణుకకు అప్పుడప్పుడే నిద్ర పట్టింది. తలుపు కొడుతున్న చప్పుడు వినబడేసరికి**

**లేవబోయింది.**

**"నేను వెళ్తాలే.. నువ్వు పడుకో" అని శ్రీమతిని వారించిన కుమారస్వామి, వెళ్లి తలుపు తీశాడు.**

**ఎదురుగా మిథున్ నిలబడి ఉన్నాడు.**

**"ఏంటి నాన్నా! రోజూ పది గంటలలోపే నిద్రపోయేవారు. ఇంతవరకు మేలుకున్నారేంటి? ఏమైనా హెల్త్ ప్రాబ్లమా!" అన్నాడు.**

**"అదేం లేదు చిన్నా! పట్టించుకుంటే పెద్దది, చూడనట్టు వదిలేస్తే చిన్న సమస్య. కానీ విలువైనది" అన్నాడు కుమారస్వామి.**

**"వావ్ ఇంట్రెస్టింగ్! ఏమిటది?" తెలుసుకోవాలన్న ఉత్సుకతతో అడిగాడు మిథున్.**

"ఇప్పటికిప్పుడు తొలగిపోయేది కాదులేరా. బాగా పొద్దుపోయింది. రేపు పొద్దున్నే చెప్తాను. అయినా.. నువ్వింకా నిద్ర పోలేదా" అన్నాడు కొడుకుని. "కెనడాలో ఉన్న సాయికిరణ్ చాన్నాళ్ల తర్వాత ఫోన్ చేశాడు నాన్నా. వాడితో మాట్లాడుతుంటే ఇంతసేపయింది. సరే నాన్నా.. నేను వెళ్తాను. గుడ్ నైట్!" అంటూ తన గదివైపు వెళ్లాడు మిథున్. మిథున్ బెంగళూరులో పేరుగాంచిన ఒక కంపెనీలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పని చేస్తున్నాడు. ఉద్యోగంలో చేరి రెండేళ్లు అయింది. దూర ప్రాంతాల్లో జాబ్ ఆఫర్స్ వచ్చినా వెళ్లలేదు. భవిష్యత్తులో విదేశాలకు వెళ్లే ఆలోచన అస్సలు లేదు. జీతం తక్కువైనా సొంత ఊరికి దగ్గరగా ఉంటున్నాడు. అమ్మానాన్నలంటే అతనికి పిచ్చి ప్రేమ. ఉన్న ఏకైక సంతానంపై రెండు ప్రాణాలు పెట్టుకున్న కొండంత ప్రేమకు ప్రతిరూపం మిథున్. కొడుకు ఒక్కవారం ఇంటికి రాకపోయినా విలవిల్లాడుతారు కుమారస్వామి–రేణుక. సాధారణంగా సాఫ్ట్‌వేర్ రంగంలో ఉన్నవారు వారానికి ఐదు రోజులు కంప్యూటర్ ముందు కష్టపడి.. వారాంతంలో పూర్తిగా రెస్ట్ తీసుకొంటుంటారు. లేకుంటే మనసుకు ఆహ్లాదం కలిగించే ప్రకృతి యాత్రలు చేస్తుంటారు. మిథున్ అలా కాదు. కొంచెం డిఫరెంట్‌గా ఆలోచిస్తాడు. మంచి సబ్జెక్టు దొరికితే ఫ్రెండ్స్‌తో కలిసి వాటికి తగ్గ లొకేషన్స్ వెతుక్కుని సందేశాత్మకమైన షార్ట్ ఫిలిమ్స్ తీస్తుంటాడు. నేషనల్ లెవెల్లో కొన్నిటికి అవార్డ్సు కూడా వచ్చాయి. ఒకరకంగా పని రాక్షసుడు అనవచ్చు. ఈసారి వారాంతంతోపాటు సోమవారం పండగసెలవు రావడంతో ఇంటికి వచ్చాడు. కుమారస్వామి ఉదయం ఆరుగంటలకు వాకింగ్‌కు వెళ్తాడు. చాలా ఏళ్లుగా అది అతని దిన చర్య. మిథున్ ఇంట్లోనే ఎక్సర్‌సైజ్ చేస్తాడు. లేదా తన షెడ్యూల్‌ను బట్టి బయటికి వెళ్తాడు. ఆరోజు తండ్రి వెంట వాకింగ్‌కు వెళ్లాలనుకుని ముందే రెడీ అయి కూర్చున్నాడు.

**వాళ్ల నాన్న రాగానే..**

**"నేనూ మీతో వస్తా నాన్నా" అన్నాడు.**

**"ఎప్పుడూ రానిది ఇప్పుడేమిట్రా! ఓకే!" అన్నాడు మిథున్ వీపు తడుతూ.**

"నాన్నా.. మీరు రోజూ వెళ్లే జూనియర్ కాలేజ్ గ్రౌండ్‌కు కాకుండా చెరువు కట్టవైపు వెళ్దాం. చాలా కాలమైంది అటువైపు వెళ్లి" అన్నాడు.

కొడుకుతో కలిసి వాకింగ్ చేస్తుంటే.. ఆరోజు ఎందుకో కొత్తగా ఉంది కుమారస్వామికి. తండ్రితో కలిసి నడుస్తున్నందుకు మిథున్ కూడా అదే అనుభూతికి లోనవుతున్నాడు. ఇద్దరూ చెరువుకట్టను సమీపించారు. చెరువులో మట్టితోడి రెండు ట్రాక్టర్లలో వేస్తున్న నలుగురు కూలీలు తప్ప.. నరసంచారం ఏదీ లేదక్కడ. రకరకాల చెట్లున్న కొండ వైపునుంచి వస్తున్న చల్లటి గాలి, జంట గుట్టల మధ్య లేస్తున్న సూర్యుని వెచ్చటి కిరణాలతో మనసును పులకింపజేసే వాతావరణం ఉందక్కడ. "ఇప్పుడు చెప్పండి నాన్నా! రాత్రి మీ నిద్రలేమికి కారణం ఏంటి?" అన్నాడు మిథున్.. శిథిలావస్థలో ఉన్న తూమువైపు చూస్తూ. "చిన్నా! కర్నాటక సరిహద్దులో ఉన్న ఈ ఊరు.. చుట్టుపక్కల ఇరవై గ్రామాలకు మండల కేంద్రంగా ఉన్నా, పెద్దగా ఎదుగూబొదుగు లేకుండా నిలిచిపోయింది. ఇప్పుడు మన క్లాత్ షోరూమ్‌కు ఎదురుగా మొన్నటిదాకా ఒకపెద్ద వేపచెట్టు ఉండేది. దానికింద మా నాన్న రెండు కుక్కి మంచాలు వేసుకొని బట్టల వ్యాపారం చేసేవాడు. ఆయన దగ్గరే నేను వ్యాపారానికి సంబంధించిన కొన్ని కిటుకులు నేర్చుకున్నాను. మా నాన్న ఉన్నట్లే నేను మన షోరూం ఉన్న స్థలం కొన్నాను. ఆయన చనిపోయిన పదేళ్లదాకా నాకు షాపు కట్టడానికి కావలసిన డబ్బు సమకూరలేదు. వ్యాపారం అంత మందకొడిగా సాగేది. షోరూం కట్టిన ఐదేళ్ల తర్వాత కొంత సొమ్ము మిగిలొచ్చింది. ఎవరో అవసరానికి అగ్గువగా అమ్ముతున్నారని తెలిసి ఊరి బయట ఎకరం స్థలంకొన్నాను. బెంగళూరు నగరం దగ్గర ఉన్న పుణ్యమేమో! ఈ నాలుగైదేళ్లుగా చుట్టుపక్కల చిన్నాపెద్దా ఫ్యాక్టరీలు పడుతుండటం వల్ల.. ఈ ప్రాంతం అభివృద్ధిలో కదలిక మొదలైంది. జనసంచారం బాగా పెరిగింది. రోడ్ల వెడల్పులో భాగంగా మన షాపు ఎదురుగా ఉన్న వేపచెట్టును కొట్టేశారు. అప్పుడు మా నాన్న ఇంకోసారి చనిపోయిన బాధ కలిగినా.. 'ఇప్పుడు బట్టల వ్యాపారం బాగా సాగుతోంది. అభివృద్ధి ఊపందుకుంది కదా!' అని సంతోషించాను. ఈ ఊర్లో శుభకార్యాలు చేయడానికి అనువైన ఫంక్షన్ హాలు ఒకటీ లేదు. కోట లోపల రెండు హాళ్లు ఉన్నా.. అవి ఇప్పుడు చాలా పాతబడ్డాయి. ఎక్కువమంది అతిథులు వస్తే అకామిడేషన్, పార్కింగ్ సౌకర్యం కూడా లేదు. అందరూ దూర ప్రాంతాల్లోని మండపాలను బుక్ చేసుకొని వెళ్తున్నారు. అందుకే ఊరి బయట ఉన్న మన ఎకరా స్థలంలో కల్యాణ మండపం కట్టాలని నిశ్చయించుకున్నాను. తర్వాత పనులు ఎలా చకచకా జరిగాయో, మన నియోజకవర్గ ఎమ్మెల్యే గారి చేతులమీదుగా ఎలా ప్రారంభోత్సవం జరిగిందో, ఆ మరుసటి రోజునుంచే మన మండపం ఎలా ప్రజాదరణకు నోచుకుందో నీకు తెలుసు. కల్యాణమండపం అంటే మాటలా.. వంటవాళ్లు, డెకరేషన్ చేసేవాళ్లు, శుభకార్యాలు జరిగినప్పుడు పని చేసేవాళ్లు అందుబాటులో ఉండాలి. అవన్నీ సమకూర్చుకోగలిగాను గానీ రెగ్యులర్‌గా మండపం దగ్గర ఉంటూ పనిచేసే వాళ్లను వెతుక్కోలేక పోయాను. ఈ విషయం మనకు రోజూ పాలు పోసే బసంపల్లి రాంరెడ్డికి చెప్పాను. అతను వైకుంఠప్ప–నారాయణమ్మ అనే అరవై ఏళ్లు పైబడిన దంపతుల్ని పిలుచుకొని.. మన షాపు దగ్గరికి వచ్చి పరిచయం చేశాడు. 'అన్నా! నాకు బుద్ధొచ్చినప్పటి నుంచి గమనిస్తున్నాను. వీళ్లు మా ఊరి పొలాల్లో దినకూలీలుగా పనిచేస్తూ జీవనం గడుపుతున్నారు. పాపం పిల్లోళ్లు పుట్టలేదు. ఒకరికి ఒకరు.. వాళ్లే పిల్లోళ్లు. మా ఊరు పొలాలు తప్ప బయట ప్రపంచం వీళ్లకు అంతగా తెలీదు. కూలీకి పిలిచిన యజమాని చేనులో ఉన్నా లేకున్నా శ్రద్ధగా పనిచేస్తారు. ఊర్లో వీళ్లకు ఆస్తి పాస్తులు ఏమీ లేవు. ఉంటున్న గుడిసె కూడా కూలిపోయే స్థితిలో ఉంది. మా ఊరి వాళ్లకు ఇప్పటి నుంచీ వీళ్లు లేని లోటైతే పూడ్చలేనిదే. అయితే గాలికి, ఎండకి కొట్టుకొని ఎన్నాళ్లని పనిచేస్తారు. ముసలి ముప్పున అయినా నీడ పాటున

**ఉంటారని ఒప్పించి తీసుకొచ్చాను' అన్నాడు.**

నేను వాళ్లకు మండపం పక్కన కట్టిన రెండు గదుల ఇంటిని చూపించి అందులో ఉండమని చెప్పాను. వాళ్లు నిత్యం చేయాల్సిన పనులు వరుసగా చెప్పి.. 'ఇద్దరికీ కలిపి నెలకు పదివేలు జీతం ఇస్తాను. ఫంక్షన్లు చేసుకునే వాళ్లుకూడా అంతో ఇంతో ఇచ్చిపోతారు. ఇంకా ఏమైనా అవసరమైతే మొహమాటం లేకుండా నన్ను అడగండి' అని చెప్పాను. కొత్త కల్యాణ మండపం సకల సౌకర్యాలతో ఆకర్షణీయంగా ఉంది. ముహూర్తాలు లేనిరోజులు మినహా.. నెలలో ఇరవై రోజులు మండపం సందడిగా ఉంటోంది. వైకుంఠప్ప దంపతులు సొంత ఇంటిలా మండపాన్ని చూసుకుంటున్నారు. ఇట్లా ఒక నెల దినాలు గడిచాయి. ముప్పై ఒకటో దినం వైకుంఠప్ప వచ్చి మండపం తాళం చెవులు నా చేతిలో పెట్టి, కారణం చెప్పకుండా.. 'మేము ఇక్కడ ఉండలేము సారూ..' అని జీతం కూడా అడక్కుండా భార్యను పిలుచుకొని వాళ్ల ఊరికి వెళ్లిపోయాడు. నాకు ఏమీ పాలు పోలేదు. లోపం నాలో అయితేలేదు. మరెక్కడుంది? అసలేమి జరిగింది? ఏదైనా కనుక్కోవాలని రాంరెడ్డిని వెంటపెట్టుకొని వైకుంఠప్ప ఇంటికి పోయాను.

**అప్పుడు వైకుంఠప్ప అన్న మాటలే నన్ను రాత్రి నిద్రకు దూరం చేశాయి"..**

**ఆసక్తికరంగా సాగుతున్న కుమారస్వామి మాటలు అక్కడ ఆగిపోయాయి.**

**వాకింగ్ చేస్తున్న అతను ఒక చెట్టు కింద నిలబడిపోయాడు.**

**"ఏమైంది నాన్నా. ఏం మాటలవి?" నిలబడి ఉన్నచోట పైనుంచి పండుటాకులు రాలుతుండగా అడిగాడు మిథున్.**

**మళ్లీ చెప్పడం మొదలుపెట్టాడు కుమారస్వామి..**

"నేను మీపై నమ్మకంతో ఏదో ఈ వయసులో మీకు సులకాగ ఉండే పని కల్పిద్దామని ఈ పూరిగుడిసెకు దూరంగా మంచి ఇల్లు ఇప్పించి పని చూపిస్తే.. ఏంది వైకుంఠప్పా! నాకు చెడ్డ పేరువచ్చేలా ఇట్లా చేస్తిరి మీరు" విచారంగా అన్నాడు రాంరెడ్డి.

**"అయ్యా! మీరు దయ చూపించినదైతే నిజమే! మీ రుణం తేర్చుకోలేనిదే! కానీ, మాకు అక్కడ ఉండటానికి మనసొప్పడం లేదు"..**

లోలోన నలుగుతున్నట్లుగా అన్నాడు వైకుంఠప్ప. "ఏమి వైకుంఠప్పా! ఒంటరిగా ఏమైనా ఉండమన్నామా! ఆలుమగలు ఇద్దరూ కలిసేకదా ఆడన ఉన్నారు. అడవిలో ఏమైనా ఇడిచిపెట్టినామా!? మనుషుల మధ్యనే కదా ఉండమన్నాము. ఏమీ తోచకపోతే ఊర్లోకి కూడా అట్లా పోయి సినిమానో గినిమానో చూసిరావచ్చు కదా! ఈ ఊర్లో మీకు ఏమి ఆస్తులు ఉన్నాయని బెంగపెట్టుకుని ఎనక్కి వచ్చినారు? ఆ ఏరియాలో దెయ్యాలు ఏమైనా కనిపించినాయా? ల్యాక ఎవరైనా బెదిరించినారా?" కాస్త దురుసుగానే అన్నాడు రాంరెడ్డి. "మా బాధ అది కాదయ్యా! ఈ నెల దినాల్లో శానా ఫంక్షన్లు జరిగినాయి. మాకు మూడు పూటలా తిండి గడిచింది. అంతో ఇంతో దుడ్లు కూడా ఇచ్చినారు. లోటు చేశారని లొట్టకూతలు కూయకూడదు. ఈ ముసలి ప్రాణాలకు దెయ్యాలు, మనుసులతో యా భయమూ లేదు. మేము గాదిరాకు, బలుసాకు తినిపించిన కరువు కాలం నుంచీ ఈ భూమిపైన ఉంటాన్నాము. సంగటి కడికి దిక్కులేక కావుకావుమని కాకుల్లా అరిచినాము. బువ్వ లేనప్పుడు బావినీళ్లు తాగి బోర్లా పడుకున్నాం. నీళ్లు లేక ఎండిన చెరువుల్ని చూసినాము. చేన్లనూ చూసినాము. ఇప్పుడేదో కాలం మారిపోయి కూలికి పోయినా, పోకపోయినా.. గవుర్నమెంటు స్టోరు బియ్యం వొనగూడి ఉపాసమైతే ఉంటలేము"..

**వైకుంఠప్ప ఏదో విడమరిచి చెబుతున్నాడని, కుమారస్వామి, రాంరెడ్డి ఇద్దరూ చెవులొగ్గి వింటున్నారు.**

"నీకు తెలీదా రాంరెడ్డీ! ఒక ధాన్యం గింజ పండించడానికి కూలీలు ఎంత కష్టపడతారో! రైతులు ఎన్ని నిద్రలేని రాత్రులు గడుపుతారో! ఎన్ని గాయాలు తగిలించుకుని ప్రాణాలు అడ్డుగా పెడతారో! ఒగొగ గింజా ఏకమైతేనే కదప్పా పిడస బువ్వ అయ్యేది. బువ్వంటే ఎంత అపురూపం. బువ్వే కదా.. మనుసుల ప్రాణాలు నిలిపేది. బువ్వనే కదా మనం పూజించాల్సింది. పదిమందికీ పెట్టి సంతృప్తి పడేది. అట్లాంటి బువ్వను ఏందయ్యా.. ఆ మండపంలో పెళ్లిళ్లకి పేరంటాలకి వొచ్చిన సుట్టాలు, పట్టాలు ఏందో కాలితో తన్నినట్లు అట్లా వృథా చేస్తాన్నారు? అంతంత బువ్వ పెట్టించుకోవడం యాలనో, పారేయడం యాలనో! అదేమీ కడుపుమంటో! పెట్టినోడు నాశనమై పోనీ అన్నట్లు ఉంటాంది వాళ్ల వాలకం. పాడు కడుపు ఒక పూట తిన్నా ఉంటుంది. తినకున్నా తట్టుకుంటుంది. ఒకపక్క 'బీపీ ఉంది. సుగరు వ్యాధి ఉంది' అంటుంటారు. ఇంకోపక్క ప్లేటు నిండుగా బువ్వ పెట్టించుకుని పారేస్తుంటారు. ఒకపూట కడుపు నింపడానికి కార్యాలు చేసేవాళ్లు అన్నన్ని రకాల తిండి పదార్థాలు పెట్టడం అవసరమా చెప్పు! పల్లెల్లో అయితే తట్టల్లో మిగిలింది కుడితికి పోస్తే జీవాలు తిని తాగుతాయి. యక్కడా మెతుకు పక్కకి పోదు. ఎవరూ తినకుండా నేలపాలు చేసేది ఏందయ్యా!? దీనివల్ల డబ్బులు పెట్టినోడు బాగు పడినట్లనా, పారేసినోడు బాగుపడినట్లనా?"..

**మనసులోని బాధ మాటల ద్వారా బహిర్గతమవుతున్నా.. ఇంకా దేన్నో భరిస్తున్నట్టు చెప్పాడు వైకుంఠప్ప.**

**వైకుంఠప్ప ఆవేదనలో అర్థం ఉంది. కుమారస్వామి ఆలోచనలో పడ్డాడు.**

"పెద్ద మండపాల్లో శుభకార్యాలు చేస్తున్నారంటేనే.. వాళ్లు రవంత కలిగినోల్లని తెలుసుకోవాల! నీ జీతం నువ్వు తీసుకొని గమ్మనుండల! అంతేగానీ వాళ్లు ఏమి తింటేనేమి? ఏమి పారేస్తేనేమి? ఐటమ్లు తగ్గిస్తే.. 'పీనాసి నాకొడుకు ఏమీ పెట్టలేదు' అంటారు. దండిగా ఆకు నిండా నింపితే.. 'వానికేం తక్కువ! పెట్టనీలే' అంటారు. దేనికని ఓర్చుకునేది. పూర్వానికి పెద్దవాళ్లు చెప్పినారుకదా.. పెట్టి, పోసి గొప్పవాళ్లు అనిపించుకోలేమని! అయినా తప్పుదుకదా.. పడితీరల కాలానికి తగ్గట్టు మారిపోవాల!" అన్నాడు రాంరెడ్డి.. వైకుంఠప్పతో. "మేము ఏందైనా ఓర్చుకుంటాము గానీ.. బువ్వ పారేస్తే సహించలేమయ్యా! అందుకే ఆ బిల్డింగులో కన్నా మా గుడిసెనే బాగుందని వచ్చేసినాము". ఎఆ మాటలకు.. ఎ"ఓర్నీ! మీరెక్కడి తెల్లబట్ట మనుసులయ్యా!" అనే ఒక్కమాట అని, నాలుక తడారిపోయినట్టు ఊరుకున్నాడు రాంరెడ్డి. కుమారస్వామికి తలసుడిలో వెంట్రుకలు గిర్రునతిరిగినాయి.

**"ఇంకేమీ మాట్లాడొద్దు! రాంరెడ్డీ పోదాం పదా!?" అని అక్కడినుంచి వచ్చేసినారు.**

"మనం నాగరికలమని చెప్పుకొంటున్నాం గానీ.. అసలైన నాగరికం వాళ్లను చూసే నేర్చుకోవాలి. నాకు కళ్లలో నీళ్లు తిరిగినాయి. వాళ్లు ఎలాగూ రారు. బలవంతం బాధ్యత ముందు పనిచేయదు. అయితే సమస్యమాత్రం పరిష్కారం కావాల!" అంటున్న కుమారస్వామి.. తండ్రి మాటలు వింటున్న మిథున్ కళ్లలోనూ నీళ్లు తిరిగాయి.

**అనుకోకుండా కడుపుని అరచేత్తో తడిమి చూసుకున్నాడు.**

ఇంటికి పోయి స్నానం చేసి అమ్మ పెట్టిన టిఫిన్ తింటున్నప్పుడు కూడా వైకుంఠప్ప మాటలే గుర్తుకొస్తున్నాయి మిథున్‌కు. ఎప్పుడూ ఎంతో కొంత ఆహారం ప్లేట్లో వదిలేసే అలవాటున్న అతను.. ఈరోజు కొంచమే వడ్డించుకుని పూర్తిగా తినేశాడు. వాళ్ల అమ్మ ఆశ్చర్యంగా చూసింది. కుమారస్వామి ఇది గమనించాడు.

**మిథున్ ఆదివారం రాత్రి బయలుదేరి బెంగళూరులోని ఆఫీసుకు వెళ్లాలి. కానీ వారం రోజులు సెలవు పెట్టినాడు.**

**"సెలవు ఎందుకు పెట్టావురా!?" అని నాన్న అడిగితే.. తర్వాత చెప్తానన్నాడు.**

**ఎక్కడికో వెళ్తున్నాడు వస్తున్నాడు.**

ఐదు రోజుల తర్వాత పది నిమిషాల నిడివి గల ఒక వీడియోతో కుమారస్వామి ముందునిలిచాడు మిథున్. దాన్ని చూస్తున్నంత సేపూ వైకుంఠప్పే కనిపించాడు కుమార స్వామికి. ప్రపంచంలో ఎంతోమంది ఒక్కపూట ఆహారం దొరక్క అలమటిస్తున్నారు. బువ్వ కోసమే చాలా సంసారాలు తట్ట బుట్ట నెత్తినెత్తుకొని వందల మైళ్లు వలసబోతున్నాయి. కానీ తావలో కావలి కాస్తున్నాయి. ధాన్యం పండించడానికి రైతులు, రైతు కూలీలు రేయింబవళ్లు వాతావరణ మార్పులకు తట్టుకుంటూ ఎలా కష్టపడతారో.. హృదయ విదారకంగా వివరణాత్మకంగా ఉందా వీడియోలో. చివర్లో.. 'మండపంలో మిగిలిన ఆహారం వృద్ధాశ్రమాలకు, అనాథాశ్రమాలకు పంపిస్తాం! దయచేసి ఆహారం వృథా చేయకండి' అనే విన్నపాన్ని జతచేశారు.

"నాన్నా! దీన్ని మన కల్యాణమండపం డైనింగ్ హాల్‌లో అందరికీకనిపించేలా ప్రొజెక్టర్ ద్వారా టిఫిన్లు, భోజన సమయాల్లో ప్రసారం చేద్దాం. దీన్ని చూశాక కూడా మారనివాళ్లను మూరు?లని కచ్చితంగా చెప్పొచ్చు. మార్పు వస్తుందనే ఆశిద్దాం. దీనికి ఏర్పాట్లు చేస్తాను. అలాగే నీటి ప్రాముఖ్యతను తెలిపే ఫ్లెక్సీలను అవసరమైన చోట ఏర్పాటు చేద్దాం. భోజనాలు వడ్డించే వారికి కూడా మితంగా వడ్డించమని గుర్తుచేసే బాధ్యత కూడా మనమే తీసుకుందాం. దీనివల్ల అటు వినియోగదారులకూ మేలు చేసినట్లు అవుతుంది. మన మండపం పట్ల సదభిప్రాయం కూడా కలుగుతుంది" అన్నాడు మిథున్.

**కొడుకును మనసారా అభినందించాడు కుమారస్వామి.**

బసంపల్లి సర్పంచ్ కూతురు కృష్ణవేణి పెళ్లి.. కుమారస్వామి కల్యాణమండపంలో జరపడానికి తలపెట్టినారు. పెండ్లికి ట్రాక్టర్లో కూర్చుని వైకుంఠప్ప భార్యా సమేతంగా వచ్చినాడు. డైనింగ్ హాల్‌లో ప్రసారం అవుతున్న వీడియోను చూశాడు. భోజనాలు చేస్తున్న జనాలు ఇప్పుడు చాలా ఆకుల్లో మెతుకు మిగల్చడంలేదు. సర్వం సద్వినియోగం అవుతోంది.

కుమారస్వామిని కలిసిన వైకుంఠప్ప..

"శానా మంచి పని చేశారయ్యా! ఇదే నేను కోరుకున్నది" అన్నాడు.

"అంతా నీచలవే వైకుంఠప్పా! మొత్తానికి భూమిపైన ఉండాల్సిన వాడివే. ఇప్పటికైనా ఇక్కడ ఉండటానికి మీరు ఒప్పుకొంటారా" అన్నాడు కుమారస్వామి. "సంతోషంగా ఉంటామయ్యా!".. చేతులెత్తి నమస్కరిస్తూ చెప్పాడు వైకుంఠప్ప..

## ఈ చిత్రంలో దాగిన 9 జంతువులు కనిపెడితే మీ చూపు డేగ చూపే.. 90 శాతం మంది ఫెయిల్



మన దృష్టికి, మెదడుకు పని కల్పించే ఆప్టికల్ ఇల్యూషన్లు, బ్రెయిన్ టీజర్లు తరచుగా సోషల్ మీడియాలో వైరల్ అవుతూ ఉంటాయి. అలాంటి పజిల్స్ పరిష్కరించడం కష్టమే అయినప్పటికీ.. ఈ సవాళ్లను ఎదుర్కోవడంలో ఆనందం భిన్నంగా ఉంటుంది. ఇప్పుడు చాలా కష్టమైన ఆప్టికల్ ఇల్యూషన్ చిత్రం ఒకటి వైరల్ అవుతోంది. ఈ చిత్రంలో ఎన్ని జంతువులు ఉన్నాయో మీరు గుర్తించాలి. కొంతమందికి గమ్మత్తైన పజిల్స్ ను పరిష్కరించడంలో అమితమైన ఆసక్తి.. వాటిని చూస్తూ.. జవాబుని తెలుసుకునే ప్రయత్నంలో ఎంత సమయం గడిచిపోయిందో కూడా తెలియదు. చాలా మంది ఇలాంటి ఆప్టికల్ ఇల్యూషన్ పజిల్స్‌ను పరిష్కరించడానికి ఆసక్తి చూపుతారు. అయితే కొన్ని చిత్రాలను చూసిన వెంటనే సమాధానం కనుగొనడం కష్టం కావచ్చు. భ్రమలో చిక్కుకున్న సమాధానం కోసం ఎన్నిసార్లు ప్రయత్నించినా, సరైన సమాధానం దొరకదు. ఇప్పుడు కూడా ఇలాంటి గమ్మత్తైన ఆప్టికల్ ఇల్యూషన్ చిత్రం వైరల్ అవుతోంది. ఈ చిత్రంలో దాగి ఉన్న తొమ్మిది జంతువులను కనిపెట్టాలనే సవాలు ఇవ్వబడింది. మీరు ఈ పజిల్‌ను పరిష్కరించడానికి సిద్ధంగా ఉంటే ఒక్కసారి చిత్రాన్ని పరిశీలన శక్తితో చూడండి.

**ఈ చిత్రంలో ఏముంది?**

X Uºô @InterstingSTEM ద్వారా షేర్ చేయబడిన ఈ ఆప్టికల్ ఇల్యూషన్ చిత్రం పరిశీలన నైపుణ్యానికి పరీక్ష. ఈ చిత్రం "ఇది ఒక క్లాసిక్ బ్రెయిన్ టీజర్. మీరు ఎన్ని జంతువులను చూస్తున్నారో సమాధానం చెప్పండి అనే శీర్షికతో షేర్ చేశారు. ఈ చిత్రాన్ని చూసి అందులో ఎన్ని జంతువులు ఉన్నాయో చెప్పుకొండి చూద్దాం." ఈ చిత్రంలోని జంతువులూ ఒకదానితో ఒకటి ముడిపడి ఉన్నాయి. దీంతో పజిల్‌ను మరింత క్లిష్టతరం చేస్తుంది. దృష్టిని చిత్రంపై కేంద్రీకరించి సరైన సమాధానాన్ని ఊహించడానికి ప్రయత్నించండి. అయితే ఈ పజిల్‌ను పరిష్కరించడానికి సమయ పరిమితి లేదు.

## మహారాష్ట్ర ఎన్నికల్లో పోటీకి కాంగ్రెస్ రెండో జాబితా



మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ కోసం కాంగ్రెస్ పార్టీ రెండో జాబితా ప్రకటించింది. మరో 23 మంది అభ్యర్థుల పేర్లను ఖరారు చేసింది. కాంగ్రెస్ సెంట్రల్ ఎలక్షన్ కమిటీ (సీఈసీ) సమావేశం తర్వాత రెండో జాబితాను శనివారం విడుదల చేసింది. కాంగ్రెస్, శివసేన (యూబీటీ) మధ్య వివాదంగా మారిన నాగ్‌పూర్ సౌత్ సీటు కాంగ్రెస్‌కు దక్కింది. ఈ నియోజకవర్గం నుంచి గిరీష్ కృష్ణరావు పాండవ్ బరిలోకి దిగనున్నారు. కాగా, తొలి జాబితాలో 48 మంది అభ్యర్థులను కాంగ్రెస్ ప్రకటించింది. వీరిలో 25 మంది సిట్టింగ్ ఎమ్మెల్యేలు. తాజాగా 23 మందితో రెండో జాబితా రిలీజ్ చేసింది. దీంతో కాంగ్రెస్ పార్టీ ఇప్పటి వరకు 71 మంది అభ్యర్థులను ప్రకటించింది. మరోవైపు మహారాష్ట్రలో ప్రతిపక్ష కూటమి అయిన మహా వికాస్ అఘాడి (ఎంవీఏ)లో ఎలాంటి విభేదాలు లేవని కాంగ్రెస్ పార్టీ స్పష్టం చేసింది. శనివారం సాయంత్రంలోగా భాగస్వామ్య పక్షాల మధ్య తుది సీట్ల పంపకం ఖరారవుతుందని పేర్కొంది. కాగా, మహారాష్ట్రలోని 288 అసెంబ్లీ స్థానాలకు ఒకే విడతలో నవంబర్ 20న పోలింగ్ జరుగనున్నది.

## జీఐఎస్‌కు ససేమిరా సర్వేకు అడుగడుగునా వ్యతిరేకత

**అనుమానాలను నివృత్తి చేయడంలో బల్దియా విఫలం**

**మూడు నెలలు గడిచినా.. 15వేల ఆస్తులు మాత్రమే గుర్తింపు**

**రాబోయే 15 నెలల్లో 20 లక్షల ఆస్తుల గుర్తింపు అసాధ్యమే..**

**అభిప్రాయపడుతున్న నిపుణులు**

**అందరి ఆమోదం తర్వాతే సర్వే చేయాలని డిమాండ్**




బీ గ్రేటర్‌లో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జియోగ్రాఫిక్ ఇన్ఫర్మేషన్ సిస్టం(జీఐఎస్) సర్వేకు ప్రజల నుంచి అడుగడుగునా వ్యతిరేకత ఎదురువుతున్నది. 'ఇంటికి సంబంధించిన వివరాలు బల్దియా వద్ద ఉన్నాయి. ప్రాపర్టీ ట్యాక్స్ కడుతున్నాం'.. మళ్లీ సమాచారం కావాలం'టూ.. రావడంపై ప్రజలు అధికారులపై ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు. ఎందుకు సర్వే చేస్తున్నారో అధికారులు స్పష్టత ఇవ్వకపోవడం, అనుమానాలను నివృత్తి చేయకపోవడంతో ప్రజలు సహకరించడం లేదు. సర్వేకు అడ్డంకులు వస్తుండటంతో నిర్ణీత గడువులోగా లక్ష్యం దాటడం కష్టమేనన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. స్థానికంగా సమావేశాలు ఏర్పాటు చేసి, అందరి ఆయోదం తర్వాతే సర్వే ప్రక్రియ చేపట్టాలని నిపుణులు చెబుతున్న మాట. జీహెచ్ఎంసీ పరిధిలో జీఐఎస్ సర్వే ప్రక్రియ ఈ ఏడాది జూలై 30న ప్రారంభించారు. ఈ జీఐఎస్ సర్వేకు జీహెచ్ఎంసీ దాదాపు రూ. 21 కోట్లు ఖర్చు చేస్తున్నది. గ్రేటర్ పరిధిలో ప్రతి ఆస్తిని, నిర్మాణాన్ని, ఖాళీ ప్లాట్లను, నివాసాలను, వ్యాపార భవనాలను గుర్తించి.. మ్యాపింగ్ చేసేందుకు గరిష్ఠంగా 18 నెలల గడువు తీసుకుని 20 లక్షల ఆస్తులను గుర్తించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. అయితే గడిచిన మూడు నెలల్లో 15వేల ఆస్తులను మాత్రమే లెక్కించినట్టు అధికారులు చెబుతున్నారు. మూడు నెలల్లో కనీసం 15వేల ఆస్తుల గుర్తింపునకే పరిమితమైతే వచ్చే 15 నెలల్లో 20 లక్షల ఆస్తుల గుర్తింపు సాధ్యమేనా అన్న ప్రశ్న తలెత్తుతున్నది. ఈ సర్వేపై అధికారుల పర్యవేక్షణ లేకపోవడం, బాధ్యతాయుతంగా వ్యవహరించకపోవడంతో ఈ ప్రక్రియ కేవలం ప్రకటనలకే పరిమితమైందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఎన్ని ప్రాంతాల్లో సర్వే చేశారు..? ఎన్ని ఆస్తులను గుర్తించారు? డ్రోన్ సర్వేలు ఎక్కడెక్కడ చేశారు? ఇంటింటి సర్వేలు ఏ ప్రాంతాల్లో పూర్తి చేశారు..? అనేది గోప్యంగా ఉంచడం మరిన్ని అనుమానాలకు తావిస్తున్నది.

### ఇంటింటికీ డిజిటల్ డోర్ నంబర్లు

ఇంటింటికీ ప్రత్యేకంగా డిజిటల్ డోర్ నంబర్లు ఇస్తామని, దానిపై క్యూఆర్ కోడ్ వల్ల ఆ ఇంటికి లేదా వీధిలో ఎలాంటి సేవలు అందుతాయనే విషయాలు క్షణాల్లో తెలిసిపోతాయని చెప్పారు. డోర్ టు డోర్ సర్వేలో అవసరమైన సపోర్ట్ డాక్యుమెంట్లతో పాటు ప్రాపర్టీస్, యుటిలిటీస్ , ఇన్ఫ్రాస్ట్రక్చర్స్‌కు సంబంధించిన సమాచారాన్ని మాత్రమే సేకరిస్తారని స్పష్టం చేశారు. కాగా, అధికారులు క్షేత్రస్థాయి పర్యటనలో ప్రజల నుంచి సేకరిస్తున్న వివరాలతో చాలా మంది ఆందోళన చెందుతున్నారు. సర్వేకు వచ్చిన అధికారులు, సిబ్బంది జీహెచ్ఎంసీకి సంబంధించిన వారేనా? లేదంటే ప్రైవేట్ వ్యక్తులా? అన్న కోణంలో కొందరు? సమగ్ర వివరాలు ఇస్తే ..ఆస్తిపన్ను భారం మరింత పడుతుందని మరికొందరు? జీహెచ్ఎంసీ వద్ద వివరాలు ఉన్నప్పటికీ మళ్లీ ఎందుకు అడుగుతున్నారని మరికొందరు సర్వేకు దూరంగా ఉంటున్నారు.

### ఫిజికల్ సర్వేకు ప్రజలు దూరం

అర్బన్ ప్లానింగ్, రిసోర్స్ మేనేజ్‌మెంట్ మెరుగుపరిచేందుకు జీహెచ్ఎంసీ పరిధిలోని అన్ని ఆస్తులు, యుటిలిటీస్ మ్యాప్ చేయడానికి ఇంటిగ్రేటెడ్ జియోగ్రాఫిక్ ఇన్ఫర్మేషన్ సిస్టం సర్వేను నిర్వహిస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు. జీఐఎస్‌తో బల్దియా మొత్తాన్ని డ్రోన్ ద్వారా సర్వే చేసి రికార్డు చేస్తున్నామని, దీంతో ప్రభుత్వ భూములు, చిన్న, పెద్ద రోడ్లు, చెరువులు, సరస్సులు ఇలా సిటీ మొత్తం మ్యాపింగ్ జరుగుతుందన్నారు. డ్రోన్ సర్వే పూర్తయ్యాక ప్రతి అంశం మ్యాపింగ్ ఉంటుందని, తద్వారా వీధుల్లో విద్యుత్ దీపాల దగ్గరి నుంచి చెత్త సేకరణ వరకు ప్రతి అంశం జీహెచ్ఎంసీకి సమగ్ర వివరాలు అందుతాయని అధికారులు పేర్కొంటున్నారు. ఆస్తిపన్ను మదింపులోనూ చాలా సులభతరం అవుతుందని పేర్కొంటున్నారు.

## సైనిక స్థావరాలే లక్ష్యంగా ఇరాన్‌పై ఇజ్రాయెల్ వైమానిక దాడులు





అన్నంతపని చేసింది. ఇరాన్‌పై ప్రతికారేచ్చతో రగిలిపోతున్న టెల్‌అవీవ్.. టెహ్రాన్‌పై బాంబులతో విరుచుకుపడింది. ఇరాన్‌కు చెందిన సైనిక స్థావరాలే లక్ష్యంగా శనివారం తెల్లవారుజామున నుంచి ఇజ్రాయెల్ దళాలు దాడులు చేస్తున్నాయి. టెహ్రాన్‌తోపాటు సమీప స్థావరాలపై పలు పేలుళ్లు జరిగినట్లు అక్కడి మీడియా వార్తలు వెల్లడించింది. ఈనెల 1న ఇజ్రాయెల్‌పై ఇరాన్ క్షిపణులతో విరుచుకుపడిన విషయం తెలిసిందే. దాదాపు 200 మిసైల్స్‌ను టెల్‌అవీవ్‌పై ప్రయోగించింది. ఈ దాడులకు ప్రతీకారం తీర్చుకుంటామని ఇజ్రాయెల్ అప్పట్లోనే ప్రతిజ్ఞ చేసింది. తాజాగా ఇరాన్‌పై ఐడీఎఫ్ ఎదురుదాడులతో విరుచుకుపడుతున్నది. ఇజ్రాయెల్‌పై ఇరాన్ తరచూ దాడులకు దిగుతున్నది, ప్రతీకరంగా ఎదురు దాడులు ప్రారంభించామని ఐడీఎఫ్ అధికార ప్రతినిధి డేనియల్ హగారీ తెలిపారు. ప్రస్తుతం ఇరాన్‌లోని సైనిక లక్ష్యాలపై ఇజ్రాయెల్ రక్షణ దళాలు ఖచ్చితమైన దాడులు నిర్వహిస్తున్నాయని వెల్లడించారు. ఇజ్రాయెల్‌కు వ్యతిరేకంగా ఇరాన్ చేసిన దాడులకు ప్రతిస్పందనగా ఐడీఎఫ్ దాని సైనిక స్థావరాలే లక్ష్యంగా దాడులు చేస్తున్నదని పేర్కొన్నారు. ప్రపంచంలోని అన్ని సార్వభౌమ దేశాల మాదిరిగానే ఇజ్రాయెల్‌కు ప్రతిస్పందించే హక్కు, బాధ్యత తమకు ఉందన్నారు. మా దేశాన్ని, ప్రజలను రక్షించుకునేందుకు ఏదైనా చేస్తామని స్పష్టం చేశారు. కాగా, ఇరాన్‌పై ప్రతీకారంగా ఇజ్రాయెల్ చేస్తున్న వైమానిక దాడుల్లో అమెరికా ప్రమేయం లేదని అమెరికాకు చెందిన ఓ అధికారి వెల్లడించారు. అయితే ఈ దాడులకు సంబంధించి అమెరికాకు ముందే సమాచారం ఉన్నట్లు సమాచారం. ఇక వైమానిక దాడుల నేపథ్యంలో ఇరాక్ తన విమానాశ్రయాల్లో రాకపోకలను నిలిపివేసింది.

## రోజూ ఉదయాన్నే ఒక కప్పు బూడిద గుమ్మడికాయ జ్యూస్‌ను తాగితే



బూడిద గుమ్మడికాయల గురించి అందరికీ తెలిసిందే. చాలా మంది ఇవి కేవలం దిష్టి తీసేందుకే పనికొస్తాయని అనుకుంటారు. వాస్తవానికి బూడిద గుమ్మడికాయలను మనం తినవచ్చు. కొందరు వీటితో పలు రకాల వంటకాలను కూడా చేస్తుంటారు. బూడిద గుమ్మడికాయలను తినడం వల్ల ఎన్నో ప్రయోజనాలు కలుగుతాయి. వీటి జ్యూస్‌ను కూడా తీసి తాగవచ్చు. చైనా, ఇండియాలలో ఈ కాయలను ఎక్కువగా పండిస్తారు. ఈ క్రమంలోనే రోజూ బూడిద గుమ్మడికాయ జ్యూస్‌ను తాగడం వల్ల అనేక అద్భుతమైన ప్రయోజనాలను పొందవచ్చు. అనేక వ్యాధులను తగ్గించడంలో ఈ జ్యూస్ అద్భుతంగా పనిచేస్తుంది. బూడిద గుమ్మడికాయ జ్యూస్‌ను రోజూ తాగడం వల్ల అనేక పోషకాలను పొందవచ్చు.

### పోషకాలకు నెలవు..

బూడిద గుమ్మడికాయల్లో క్యాల్షియం, మెగ్నిషియం, పొటాషియం, జింక్, విటమిన్ సి, బి కాంప్లెక్స్ విటమిన్లు ఉంటాయి. అలాగే అల్సర్లను నయం చేసే అల్సర్ ఇన్‌హిబిషన్ లక్షణాలు కూడా ఈ కాయల్లో ఉంటాయి. అదేవిధంగా యాంటీ యాంజియోజెనిక్, రెనాల్ ప్రొటెక్షన్, యాంటీ డయేరియల్, యాంటీ ఇన్‌ఫ్లామేటరీ, అనాల్జెసిక్ గుణాలు, యాంటీ డయాబెటిక్, యాంటీ డిప్రెసెంట్ లక్షణాలు కూడా బూడిద గుమ్మడికాయల్లో ఉంటాయి. అందువల్ల మనల్ని రోగాల బారి నుంచి రక్షించడంలో ఈ కాయలు అద్భుతంగా పనిచేస్తాయని వైద్యులు చెబుతున్నారు.

### పైల్స్ నుంచి ఉపశమనం..

బూడిద గుమ్మడికాయ జ్యూస్‌ను రోజూ ఉదయం ఒక కప్పు మోతాదులో తాగడం వల్ల మెదడు పనితీరు మెరుగు పడుతుంది. మెదడు యాక్టివ్‌గా మారుతుంది. రోజంతా ఉత్సాహంగా ఉంటారు. శరీరంలోని శక్తి స్థాయిలు పెరుగుతాయి. రోజంతా చురుగ్గా పనిచేస్తారు. బూడిద గుమ్మడికాయకు చలువ చేసే గుణం ఉంటుంది. కనుక దీని జ్యూస్‌ను తాగితే శరీరంలోని వేడి తగ్గిపోతుంది. దీంతో శరీరం చల్లగా మారుతుంది. పైల్స్ సమస్య ఉన్నవారికి ఈ జ్యూస్ ఎంతగానో పనిచేస్తుంది. పైల్స్ దెబ్బకు తగ్గుముఖం పడతాయి. ఈ జ్యూస్‌ను రోజూ తాగడం వల్ల మలబద్దకం నుంచి కూడా ఉపశమనం లభిస్తుంది. గ్యాస్, కడుపులో మంట, నొప్పి తగ్గుతాయి.

### ఎలాగైనా తాగవచ్చు..

బూడిద గుమ్మడికాయ జ్యూస్‌ను తాగడం వల్ల శరీరానికి చలువ చేస్తుంది కనుక కఫం ఎక్కువగా తయారయ్యేవారు, దగ్గు, జలుబు సమస్యలు ఉన్నవారు ఈ జ్యూస్‌ను తాగకపోవడమే మంచిది. బూడిద గుమ్మడికాయ జ్యూస్‌ను రకరకాలుగా తయారు చేసుకుని తాగవచ్చు. ఇందులో నిమ్మరసం, ఉప్పు, పుదీనా రసం, కొత్తిమీర రసం కలిపి తాగవచ్చు. లేదా ఈ జ్యూస్‌క్షల పుచ్చకాయ రసం, నీటు ,, పెరుగు, తేనె కలిపి జ్యూస్‌లా చేసి తాగవచ్చు. బూడిద గుమ్మడికాయ జ్యూస్‌లో పెరుగు, నిమ్మరసం, ఉప్పు, మిరియాల పొడి, జీలకర్ర పొడి కలిపి తీసుకోవచ్చు. లేదా ఈ జ్యూస్‌లో నిమ్మరసం, మిరియాల పొడి, ఉప్పు కలిపి తాగవచ్చు. ఇలా పలు రకాలుగా బూడిద గుమ్మడికాయ జ్యూస్‌ను తీసుకోవచ్చు. దీంతో అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. అన్ని విధాలుగా ఆరోగ్యంగా ఉండవచ్చు.

## హైబీపీ తగ్గాలంటే ఈ డైట్‌ను పాటించండి రిజల్ట్ మీరే చూస్తారు

ఆరోగ్యంగా ఉండాలంటే డైట్‌ను కచ్చితంగా పాటించాలి. మనం పాటించే డైట్ వల్లే మనం ఆరోగ్యంగా ఉంటాం. ఎలాంటి వ్యాధులు రాకుండా ఉంటాయి. అయితే హైబీపీని తగ్గించుకునేందుకు కూడా డైట్‌ను పాటించాల్సి ఉంటుంది. హైబీపీ అనేది ప్రస్తుతం చిన్న వయస్సులో ఉన్నవారికి కూడా వస్తోంది. అలాంటి వారు డాష్ డైట్‌ను పాటిస్తే ఫలితం ఉంటుంది. దీన్నే డైటరీ అప్రోచెస్ టు స్టాప్ హైపర్ టెన్షన్ (%ణూూాం%) అని కూడా అంటారు. ఈ డైట్ ప్రస్తుతం బాగా ట్రెండ్ అవుతోంది. హైబీపీ తగ్గాలంటే ఈ డైట్‌ను పాటించాలని పోషకాహార నిపుణులు సైతం చెబుతున్నారు. ఇక ఈ డైట్‌ను ఏమిటో, ఇందులో భాగంగా ఎలాంటి ఆహారాలను తీసుకోవాలో ఇప్పుడు తెలుసుకుందాం.

### ప్రాసెస్డ్ ఫుడ్స్ తినకూడదు..

డాష్ డైట్ అనేది ప్రాసెస్ చేయబడిన ఆహారాలకు దూరంగా ఉండాలనే నియమాన్ని సూచిస్తుంది. ఈ డైట్‌ను పాటించే వారు అలాంటి ఆహారాలను అసలు తీసుకోకూడదు. అందుకు బదులుగా పండ్లు, కూరగాయలు, తృణ ధాన్యాలు, ప్రోటీన్లు ఉండే ఆహారాలు, ఆరోగ్యకరమైన కొవ్వులను తినాలని ఈ డైట్ సూచిస్తుంది. ఇందులో భాగంగా చక్కెర తీసుకోవడాన్ని తగ్గించాలి. అనారోగ్యకరమైన కొవ్వులు ఉండే ఆహారాలను, సోడియం ఎక్కువగా ఉండే ఆహారాలను కూడా తీసుకోవడం మానేయాలి. అప్పుడు డాష్ డైట్ పాటించినట్లు అవుతుంది.

### తృణ ధాన్యాలను ఎక్కువగా తినాలి..

ఈ డైట్‌లో భాగంగా విటమిన్లు, మినరల్స్, యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉండే ఆహారాలను తినాల్సి ఉంటుంది. ఇవి బీపీని తగ్గిస్తాయి. అన్ని విధాలుగా మనల్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. తృణ ధాన్యాలను తినడం కూడా డాష్ డైట్‌లో ఒక భాగం. తృణ ధాన్యాలను రోజువారి ఆహారంలో కచ్చితంగా తీసుకోవాలి.




ముఖ్యంగా బ్రౌన్ రైస్, క్వినోవా, గోధుమలతో చేసిన బ్రెడ్‌ను తినాల్సి ఉంటుంది. ఈ ఆహారాల్లో ఫైబర్ సమృద్ధిగా ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగు పరుస్తుంది. దీంతో రక్తంలోని చక్కెర స్థాయిలు తగ్గుతాయి.

### అనారోగ్యకరమైన కొవ్వులను తీసుకోవద్దు..

డాష్ డైట్‌లో భాగంగా లీన్ ప్రోటీన్లను ఎక్కువగా తీసుకోవాల్సి ఉంటుంది. అంటే చికెన్, చేపలు, బీన్స్, నట్స్ అన్నమాట. అదేవిధంగా మటన్ తినడం తగ్గించాలి. అలాగే కొవ్వు ఎక్కువగా ఉండే పాలు, పెరుగు తీసుకోరాదు. దీంతోపాటు గుండె ఆరోగ్యంపై దృష్టి పెట్టాలి. గుండె ఆరోగ్యాన్ని మెరుగు పరిచే ఆహారాలను తినాలి. ఇక డాష్ డైట్ ప్రధాన ఉద్దేశం ఏమిటంటే.. సోడియంను దాదాపుగా చాలా వరకు తగ్గించాలి. సోడియం తీసుకోవడాన్ని పూర్తిగా తగ్గిస్తే బీపీ తగ్గుతుంది. దీంతో హైబీపీ నియంత్రణలో ఉంటుంది. ఇలా డాష్ డైట్‌ను పాటించడం వల్ల హైబీపీని ఎవరైనా సరే సులభంగా కంట్రోల్ చేయవచ్చు. ఇక హైబీపీ కంట్రోల్ అవ్వాలంటే బరువును నియంత్రణలో ఉంచుకోవాల్సి ఉంటుంది. గుండె ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలి. బీపీ, షుగర్ రెండూ ఉన్నవారు షుగర్‌ను కూడా కంట్రోల్ చేయాలి. దీంతో అన్ని అవయవాలు ఆరోగ్యంగా ఉంటాయి. ముఖ్యంగా హార్ట్ ఎటాక్ రాకుండా చూసుకోవచ్చు.

## సైకిలే ఆమె ప్రపంచం







సైకిల్ తొక్కడం పిల్లలకు సరదా. యువతకు సాహసం. పెద్దలకు ఆరోగ్యం. అమెరికా అమ్మాయి లేల్ విల్‌కాక్స్‌కి సైకిలే ప్రపంచం. స్నేహం, సాహసం, ప్రేమ, ప్రయాణం, జీవితం.. తనకన్నీ సైకిలే అంటుందామె. అబ్బాయి ప్రేమలో పడి సైక్లింగ్ అలవాటు చేసుకున్న ఆ అమ్మాయి.. బ్రేకప్ అయినా సైకిల్ రైడ్‌ని బ్రేక్ లేకుండా సాగించింది. అదే సైకిల్‌పై ప్రపంచాన్ని చుట్టొచ్చి గిన్నిస్ రికార్డులకెక్కింది! ఆ సాహస ప్రేమగాథే ఈ సైకిల్ రైడ్! లేల్ విల్‌కాక్స్ అమెరికాలోని అలస్కాలో పుట్టి పెరిగింది. నేచురల్ సైన్స్, ఫ్రెంచ్ సాహిత్యంలో బ్యాచ్‌లర్ డిగ్రీ చదివింది. పదిహేనేండ్ల కిందట నికొలస్ కమన్ అనే అబ్బాయి ఆమెకు పరిచయమయ్యాడు. అతని ప్రేమలో పడింది. అతనితోపాటే సైకిల్ ప్రేమలోనూ పడింది. ప్రేమ, సైకిల్ రైడ్ రెండే ప్రపంచం అన్నట్టుగా సాగిపోయారిద్దరూ. ప్రేమికుడితో కలిసి సైకిల్ రైడ్ మొదలుపెట్టింది. ప్రేమలో అలా సాగిపోతున్న ఆ జంట లక్ష్యం.. లక్ష మైళ్ల దూరం కలిసి ప్రయాణించడం. అందుకోసం 30కి పైగా దేశాలు పర్యటించాలని అనుకున్నారు. అమెరికాలోని కొన్ని నగరాల్లో సైకిళ్లపై విహరించారు. ఈ ప్రయాణంలో పాఠశాల పిల్లల కోసం సైకిళ్లను సేకరించడం, విద్యార్థులకు సైకిల్ మరమ్మతులు నేర్పించడం లాంటివి చేసేవారు. ఈ క్రమంలో విల్‌కాక్స్ %ఱత్మీఅం ాూఎ% 2016 పోటీల్లో పాల్గొంది. పోటీలో భాగంగా అమెరికా పశ్చిమ తీరం నుంచి బయలుదేరి తూర్పు తీరానికి చేరుకోవాలి. 4,400 మైళ్ల దూరాన్ని 18 రోజుల్లో అలవోకగా పూర్తి చేసింది విల్‌కాక్స్. సైక్లిస్టులు ధరించే ప్రత్యేకమైన దుస్తులు లేకుండా, సాధారణ డ్రెసింగ్‌తో పోటీపడ్డ ఆమె గెలుపును చూసి అందరూ ఆశ్చర్యపోయారు. ఈ రైడ్‌ను పూర్తి చేసిన తొలి మహిళగా, గెలిచిన మొదటి అమెరికన్‌గా రికార్డ్ సృష్టించింది. ఆ తర్వాత లెక్కలేనన్ని సైకిల్ రైడ్స్‌లో గెలిచింది. ఎంత గెలిచినా ప్రపంచ సైకిల్ యాత్ర చేయాలన్న కోరిక తీరలేదు. ఆ లక్ష్యం కోసం ప్రణాళికలు రూపొందించుకుని సాగుతున్న విల్‌కాక్స్, కమన్ జోడీ 2017లో విడిపోయింది. ఉత్సాహంగా సాగిన వాళ్ల ప్రయాణానికి బ్రేక్ పడింది.

### ప్రపంచ యాత్ర

కమన్‌తో ప్రేమ చెడినా అతని వల్ల అలవడిన సైకిల్ రైడ్‌ని విల్‌కాక్స్ వదిలిపెట్టలేదు. చికాగో నగరంలో మే 26న ప్రపంచ సైకిల్ యాత్రను మొదలుపెట్టింది. 1,268 కిలోమీటర్ల దూరంలో ఉన్న న్యూయార్క్ చేరుకొని తొలి లక్ష్యాన్ని విజయవంతంగా పూర్తిచేసింది. ఆ తర్వాత ఐరోపా యాత్ర కోసం విమానంలో బయలుదేరి పోర్చుగల్‌లో వాలింది. అక్కడి నుంచి తూర్పు దిశగా సవారీ చేస్తూ స్పెయిన్, ఫ్రాన్స్, బెల్జియం, నెదర్లాండ్, జర్మనీ, స్విట్జర్లాండ్, ఇటలీ, ఆస్ట్రియా, స్లొవేకియా, క్రొయేషియా, బోస్నియా, సెర్బియా, బల్గేరియా, టర్కీ, జార్జియా దేశాల మీదుగా సైకిల్ యాత్ర కొనసాగించింది. రెండో దశలో 7,683 కిలోమీటర్ల భారీ దూరాన్ని సులభంగా దాటేసింది. అంతే ఆత్మవిశ్వాసంతో ఆస్ట్రేలియాలోని పెర్త్‌లో అడుగుపెట్టింది. జూలై మాసమంతా ఆ దేశంలోనే గడిపింది. తర్వాత న్యూజిలాండ్‌కు చేరుకొని వారంలో అక్కడ పర్యటన ముగించింది. అక్కడి నుంచి ఉత్తర అమెరికా బయలుదేరింది. అలస్కాలోని ఆంకోరేజ్ నుంచి సైకిల్ యాత్ర ప్రారంభించింది. ఆంకోరేజ్ నుంచి పశ్చిమ కెనడాకు దిగువగా తీర ప్రాంతంలో సైకిల్ యాత్ర సాగిస్తూ లాస్ ఏంజెల్స్ మీదుగా మొట్టమొదట తాను బయలుదేరిన చికాగోకు చేరుకుంది. ఇలా సెప్టెంబర్ 11న ప్రపంచ సైకిల్ యాత్రను ముగించింది.

### ప్రేమ యాత్ర

108 రోజుల 12 గంటల 12 నిమిషాల సుదీర్ఘమైన ప్రయాణంలో 18,125 మైళ్లు ప్రయాణించింది విల్‌కాక్స్! రోజుకు సగటున 166 మైళ్ల దూరం ప్రయాణం చేసిందంటే ఆమె సంకల్ప బలాన్ని అర్థం చేసుకోవచ్చు. కొండ ప్రాంతాలు, ఎగుడు దిగుడు దారుల్లోనూ మొక్కవోని దీక్షతో ప్రయాణం సాగించింది. మంచి రోడ్డు మార్గం ఉన్న రోజు 200 మైళ్ల దూరాన్ని అలవోకగా సైక్లింగ్ చేశానని విల్‌కాక్స్ చెప్పుకొచ్చింది. ఈ సుదీర్ఘ ప్రయాణంతో సైకిల్‌పై ప్రపంచాన్ని వేగంగా చుట్టొచ్చిన మహిళగా ఆమె ప్రపంచ రికార్డు నెలకొల్పింది. స్కాటిష్ సైక్లిస్ట్ జెన్నీ గ్రహమ్ ఆరేండ్ల క్రితం%ౌ% 124 రోజుల 11 గంటలు సైకిల్‌పై ప్రయాణించి గిన్నిస్ రికార్డుల కెక్కింది. ఆ రికార్డుని విల్‌కాక్స్ అధిగమించి చరిత్రకెక్కింది. 38 సంవత్సరాల వయసులో ఈ రికార్డ్ సాధించడం మరో అద్భుతం.

### సైకిల్ సవారీ అంటే సుదూర

ప్రయాణమే కాదు.. అదో సాహసం. ఎత్తయిన పర్వతాలు, లోతట్టు ప్రాంతాలు, మంచు ఎడారులు, తుఫానులు, దుర్గమ అరణ్యాలు, నదులు దాటేందుకు ఎన్నో సాహసాలు చేస్తూ రాత్రీ పగలు ప్రయాణించాలి. అలసట తప్ప భీతి లేని ఈ ప్రయాణంలో ఆమెకు మరో తోడు దొరికింది. రిగులే అనే ఫొటో జర్నలిస్ట్‌ని వివాహమాడింది. ఆయన కూడా ఆమెతో కలిసి సైకిల్ రైడ్ మొదలుపెట్టాడు. విల్‌కాక్స్ సైకిల్ యాత్రలను డాక్యుమెంటరీలు తీసి భార్యపై ప్రేమను చాటుకున్నాడు.

### హిమాలయాల కన్నా ఎత్తు

సముద్రాలు, అగ్ని పర్వతాలు, ఎడారులతో ఉన్న భూమిపై ఒకచోట నుంచి బయలుదేరి ప్రపంచమంతా సైకిల్‌పై చుట్టి రావడం సాధ్యం కాదు. కాబట్టి, గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సైకిల్ యాత్రికులకు కొన్ని మినహాయింపులు ఇచ్చింది. ఒక ఖండం నుంచి మరో ఖండానికి ప్రయాణించడానికి ఇతర ప్రయాణ మార్గాలు ఎంచుకునే వెసులుబాటు కల్పించింది. కానీ, మొత్తం యాత్ర 18,000 మైళ్ల దూరానికి తగ్గ కూడదు. ఉత్తర, దక్షిణ ధృవ సమీప ప్రాంతాల మధ్య సైకిల్ యాత్ర కొనసాగించాలనే నిబంధనా ఉంది. ఈ షరతులకు అనుగుణంగా తన ప్రపంచ యాత్ర లక్ష్యాన్ని నిర్దేశించుకుని సునాయాసంగా విల్‌కాక్స్ లక్ష్యం చేరుకుంది. గిన్నిస్ రికార్డులకెక్కింది. విల్‌కాక్స్ ప్రపంచ యాత్ర ద్వారా దూరంతోపాటు భూగోళాన్ని కింది నుంచి పైకి ఎగబాకిందని చెప్పాలి. అలా గుండ్రంగా ఉన్న భూమిపై ఆమె 6,29,880 అడుగుల ఎత్తుకు సైకిల్‌పై ఎగబాకింది! ఈ ఎత్తు హిమాలయాల కంటే 21 రెట్లు ఎక్కువన్నమాట. ఆశ్చర్యంగా ఉంది కదా!

# ఇంకా ఎన్ని ప్రయోగాలు చేస్తారు మేడం కీర్తి...?



మహానటి సినిమాతో పాన్ ఇండియా స్టార్ హీరోయిన్‌గా పాపులారిటీ సొంతం చేసుకున్న కీర్తి సురేష్ ఆ తర్వాత తెలుగులో ఆశించిన స్థాయిలో సక్సెస్‌లను సొంతం చేసుకోవడంలో విఫలం అయింది. అయితే మహానటి సినిమా కారణంగా ఇప్పటికీ కీర్తి సురేష్‌కి టాలీవుడ్‌లో మోస్ట్ పాపులర్ స్టార్ ఇమేజ్ ఉంది. అందుకే ఈ అమ్మడు ఏ సినిమా చేసినా కూడా ప్రేక్షకులు ఆసక్తి చూపిస్తున్నారు, ఈసారి అయినా కీర్తి సురేష్ మంచి సినిమాతో వచ్చి ఉంటుందేమో అనుకుంటున్నారు. కానీ కీర్తి సురేష్ ఎప్పటికప్పుడు తన అభిమానుల, ప్రేక్షకుల అంచనాలను అందుకోవడంలో విఫలం అవుతూనే వచ్చింది. ఈ మధ్య కాలంలో కీర్తి సురేష్ బాలీవుడ్‌లోనూ అడుగు పెట్టింది.తెలుగులో కీర్తి సురేష్ సినిమాలు చేయడం లేదని అభిమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్న ఈ సమయంలో 'ఉప్పు కప్పురంబు' సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. కీర్తి సురేష్ ఈ సినిమాలో మెయిన్ లీడ్‌లో కనిపించింది. ఈ సినిమాలో సుహాస్ ముఖ్య పాత్రలో కనిపించాడు. కీర్తి సురేష్ పల్లెటూరు అమ్మాయిగా, అమాయకపు ఊరు పెద్ద పాత్రలో నటించింది. తండ్రి మరణించడంతో ఊరు పెద్ద బాధ్యత ను కీర్తి సురేష్ తన భుజాలపై వేసుకోవాల్సి వస్తుంది. ఆ సమయంలో ఎదుర్కొన్న ఇబ్బందులను ఫన్నీగా చూపించే కథతో ఉప్పు కప్పురంబు సినిమా రూపొందింది. ఈ మధ్య కాలంలో ఓటీటీలకు ఉన్న ప్రాధాన్యత నేపథ్యంలో ఈ సినిమాను ఓటీటీలో డైరెక్ట్ రిలీజ్ చేశారు.అమెజాన్ ప్రైమ్ వీడియో ఓటీటీ ద్వారా ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఉప్పు కప్పురంబు సినిమాకు మిశ్రమ స్పందన వచ్చింది. కంటెంట్ పరంగా పర్వాలేదు, కానీ ఇది కీర్తి సురేష్ స్థాయి పాత్ర కాదు, ఆమె స్థాయికి తగ్గ సినిమా కాదు అంటూ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి పాత్రతోనే గతంలో కీర్తి సురేష్ ఒక సినిమాను చేసింది. ఆ సినిమా సైతం తీవ్రంగా నిరాశ పరచింది. అయినా కూడా కీర్తి సురేష్ తన తప్పు తెలుసుకున్నట్లుగా లేదు. అందుకే మరోసారి అదే తప్పును చేసింది అని విశ్లేషకులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. లేడీ ఓరియంటెడ్ సినిమాలు చేయాలని అనుకోవడం మంచి నిర్ణయం, కానీ తన స్టార్‌డంకు తగ్గ పాత్రను ఒప్పుకోవాల్సిన అవసరం ఉంది.కీర్తి సురేష్ ఇప్పటికే చాలా ప్రయోగాలు చేసింది, ఆ ప్రయోగాల్లో చాలా వరకు నిరాశను మిగిల్చాయి. ప్రయోగం కమర్షియల్‌గా సక్సెస్ కాకున్నా కనీసం నటిగా ఆమెకు గుర్తింపు తెచ్చి పెట్టే విధంగా ఉండాలి. కానీ ఉప్పు కప్పురంబులోని అపూర్వ పాత్ర ఏ మాత్రం ఆకట్టుకోలేదు, అందులో ఆమె పాత్ర గురించి ఆహా.. ఓహో అన్నట్లుగా లేదు. ఈ మధ్య కాలంలో చాలా చిన్న సినిమాలు మంచి విజయాన్ని సొంతం చేసుకుంటున్నాయి. అయితే చిన్న సినిమాలను, కంటెంట్ ఓరియంటెడ్ సినిమాలను చిన్న నటీనటులతో చేస్తేనే బాగుంటుంది, కీర్తి సురేష్ సినిమా అనగానే అంచనాలు పెరుగుతాయి. ఆ అంచనాలను ఉప్పు కప్పురంబు మేకర్స్ అందుకోవడంలో విఫలం అయ్యారు. కీర్తి సురేష్ ఇప్పటికి అయినా ప్రయోగాలను ప్రయోగాత్మకంగా చేయడం మానేస్తే ఉత్తమం అనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది.

# స్కూల్ నుంచి పారిపోయి దొరికిపోయా!



బాలీవుడ్ స్టార్ హీరోయిన్ కాజోల్ తన చదువుకునే రోజుల్లో ఫేస్ చేసిన ఓ సాహసాన్ని రీసెంట్ గా ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు. అమ్మమ్మపై ఉండే ప్రేమ కాజోల్ ను ఓ సారి ఇరికించేసిందని ఆమె తెలిపారు. కాజోల్ కు తన అమ్మమ్మ అంటే ఎంతో ఇష్టమట. తాను బోర్డింగ్ స్కూల్ లో చదువుకునేటప్పుడు ఓ సారి తన అమ్మమ్మకు హెల్త్ బాలేదని తెలిసిందట.దీంతో వెంటనే ఎలాగైనా అమ్మమ్మను చూడాలనుకున్నారట కాజోల్. కానీ తన తల్లికి ఫోన్ చేస్తే ఎగ్జామ్స్ ఉన్నాయని ఇంటికి రావొద్దని చెప్పారట. డిసెంబర్ లో సెలవులిస్తారులే అప్పుడు ఇంటికి రావొచ్చన్నారని, కానీ తనకు అమ్మమ్మ ఆరోగ్యం గురించి తెలిశాక అక్కడ అస్సలు ఉండబుద్ధి కాలేదని, అప్పటికే తన ఫ్రెండ్ కూడా ఏదో బాధలో ఉండటంతో ఇద్దరం కలిసి స్కూల్ నుంచి పారిపోయి ముంబై వెళ్లాలని డిసైడైనట్టు చెప్పారు.అలా స్కూల్ నుంచి పారిపోయి బయటకు వచ్చిన తాను అదే టౌన్ లో ఉన్న తన మామయ్యను కలిసి అమ్మ ఫోన్ చేసి ఇంటికి రమ్మని చెప్పింది, బస్టాండ్ కు తీసుకెళ్లమని అడిగానని, తను చెప్పింది నమ్మి ఆయన బస్టాప్ కు తీసుకెళ్లగా అక్కడ ప్లాన్ మొత్తం బెడిసి కొట్టిందని, బస్టాండ్ కు వెళ్లేసరికి స్కూల్ లో వర్క్ చేసే నన్స్, తనను, తన ఫ్రెండ్ ను వెతుక్కుంటూ వచ్చి చెవులు మెలిపెట్టి మరీ మళ్లీ స్కూల్ కు తీసుకెళ్లారని కాజోల్ ఎవరికీ తెలియని విషయాన్ని బయటపెట్టారు.అయితే కాజోల్ చదువుకునే స్కూల్ పంచంగి లో ఉంటే, తన ఇల్లు ముంబైలో ఉంది. పంచంగి నుంచి ముంబై వెళ్లాలంటే ఎంతలేదన్నా ఐదు గంటల టైమ్ పడుతుందట. తన అమ్మమ్మకు బాలేదని తెలియడంతో ఎలాగైనా ఇంటికి వెళ్లిపోవాలనుకున్నానని, అప్పుడు తన వయసు 11 ఏళ్లేనని ఆమె పేర్కొన్నారు. కాగా కాజోల్ నటించిన తాజా సినిమా మా రీసెంట్ గానే రిలీజైంది.

# కింగ్ డమ్.. రిలీజ్ డేట్ కోసం హై వోల్టేజ్ ట్రీట్!




టాలీవుడ్ రౌడీ స్టార్ విజయ్ దేవరకొండ ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న చిత్రం "కింగ్ డమ్". గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో రూపొందుతున్న ఈ స్పై యాక్షన్ థ్రిల్లర్ పై మొదటి నుంచి భారీ అంచనాలు ఉన్నాయి. విజయ్ గత సినిమాల ట్రాక్, గౌతమ్ టేకింగ్ మీద నమ్మకంతో ఈ సినిమా పట్ల మంచి బజ్ క్రియేట్ అయింది. అయితే విడుదల తేదీ విషయంలో ఇప్పటివరకు స్పష్టత లేకపోవడంతో కాస్త నిరాశ చెందుతున్నారు అభిమానులు.ఇక లేటెస్ట్ గా, "కింగ్ డమ్" రిలీజ్ డేట్ అనౌన్స్‌మెంట్ కోసం మేకర్స్ మాస్ ట్రీట్ ప్లాన్ చేసినట్టు సమాచారం. ఇది యాక్షన్ ప్యాక్డ్ టీజర్ రూపంలో రానుంది. ఈ టీజర్‌నే విడుదల తేదీ ప్రకటించేందుకు వేదికగా ఉపయోగించబోతున్నారని తెలుస్తోంది. ఈ టీజర్ కోసం ప్రత్యేకంగా గ్రాండ్ లెవెల్‌లో ఎడిటింగ్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ డిజైన్ జరుగుతోందని చిత్రబృందం వర్గాల నుండి సమాచారం.దీని ద్వారా రిలీజ్ డేట్‌తో పాటు సినిమాపై మళ్లీ హైప్ క్రియేట్ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారట. ఇప్పటికే "కింగ్ డమ్" టీజర్‌కు ఎన్టీఆర్ వాయిస్ ఓవర్ రూపంలో వచ్చిన రెస్పాన్స్ బాగుండటంతో, మేకర్స్ ఈ సారి మరింత హైప్ ఇచ్చేలా ప్లాన్ చేస్తున్నారు. టీజర్‌లో ఉన్న యాక్షన్ బ్లాస్ట్, విజయ్ లుక్, అనిరుధ్ మ్యూజిక్.. సాలీడ్ ఇంపాక్ట్ ఇచ్చేలా ఉంటుందని తెలుస్తోంది. ముఖ్యంగా ఈసారి విడుదల తేదీపై ఎలాంటి గందరగోళం ఉండకుండా స్పష్టంగా తెలియజేయనున్నారని ట్రేడ్ టాక్.ప్రస్తుతం సినిమా పూర్తిగా పోస్ట్ ప్రొడక్షన్ దశలో ఉంది. అనిరుధ్ రవిచందర్ ప్రస్తుతం "కూలీ" సినిమాతో బిజీగా ఉన్నా, "కింగ్ డమ్" కోసం ప్రత్యేకంగా టైమ్ కేటాయిస్తున్నట్టు తెలుస్తోంది. టీజర్‌కు సెట్ చేసే బీజీఎమ్ చాలా పవర్‌ఫుల్‌గా ఉంటుందని మేకర్స్ నమ్మకంగా ఉన్నారు. మేకర్స్ నుంచి వచ్చే అప్డేట్ ద్వారా ఈ సినిమా జూలై 31న విడుదలయ్యే ఛాన్సెస్ పక్కాగా ఉన్నాయని ఇండస్ట్రీలో చర్చ జరుగుతోంది.ఇదిలా ఉంటే, విజయ్ ఈ సినిమాలో ఒక పవర్‌ఫుల్ రోల్‌లో కనిపించనున్నాడు. ఈ కథలో శ్రీలంక శరణార్థుల నేపథ్యంలో కొన్ని సంచలన అంశాల్ని చూపించబోతున్నారని సమాచారం. గౌతమ్ తిన్ననూరి తన స్టైల్ లో సీరియస్ డ్రామా, యాక్షన్ మిక్స్ చేస్తూ సరికొత్త ప్రెజెంటేషన్ ఇవ్వబోతున్నాడు. ఇందులో భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా నటిస్తోంది. మొత్తానికి, "కింగ్ డమ్" మళ్లీ ట్రాక్‌లోకి వస్తోంది. టీజర్‌తో కలిసి రిలీజ్ డేట్ వచ్చే అవకాశం ఉండటంతో ఫ్యాన్స్ ఉత్సాహంగా ఉన్నారు. ఎట్టకేలకు గందరగోళానికి చెక్ పెట్టే టైమ్ వచ్చిందని అందరూ భావిస్తున్నారు. మరి ఈ యాక్షన్ టీజర్ ఎంత వరకు హైప్ పెంచుతుందో చూడాలి.



# శ్రావంతి చొక్కారపు..
## చిరిగిన జీన్సులో అందమైన వయ్యారం!

తాజాగా శ్రావంతి ట్రావెల్ లుక్‌తో మరోసారి అందరినీ ఆకట్టుకున్నారు. బుల్లితెర ప్రియులకు శ్రావంతి చొక్కారపు పేరు ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. తన యాక్టింగ్‌తో, హోస్టింగ్ స్కిల్స్‌తో టీవీ ప్రేక్షకుల మనసులను దోచేసిన ఈ యాంకర్, సోషల్ మీడియాలోనూ తన అందంతో ఎప్పటికప్పుడు ట్రెండ్ అవుతుంటారు. తాజాగా శ్రావంతి ట్రావెల్ లుక్‌తో మరోసారి అందరినీ ఆకట్టుకున్నారు. కులాలా లంపూర్ రోడ్లలో పింక్ గార్ఫీల్డ్ ప్రింటెడ్ టాప్, బ్లూ డిస్ట్రెస్ జీన్స్ ధరించి నడుచుకుంటూ తీసుకున్న ఫోటోలు ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్ అయ్యాయి. స్టైల్‌కు తగ్గట్టు హ్యాండ్‌బ్యాగ్, మోడ్రన్ షేడ్స్‌తో ఆమె లుక్ మరింత హైలైట్ అయ్యింది. ప్రత్యేకంగా చెప్పుకోవలసింది.. శ్రావంతి పెర్ఫెక్ట్ హేయర్‌స్టైల్, ఆమె స్మైల్. ఈ రెండు ఆమె లుక్‌ను మరింత ఫ్యాషన్ ఐకాన్‌గా నిలబెట్టాయి. ఇటీవల బిగ్ బాస్ షో ద్వారా మరింత ప్రజాదరణ పొందిన శ్రావంతి, ఇప్పుడు తన కెరీర్‌ను మరో లెవెల్ కు తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నారు. టీవీ షోలు, ఈవెంట్ హోస్టింగ్‌తో పాటు సోషల్ మీడియా పేజ్‌లలో సూపర్ యాక్టివ్‌గా ఉంటున్నారు. తక్కువ కాలంలోనే ఈ మోడ్రన్ యాంకర్‌గా పేరు సంపాదించుకోవడం ఆమె స్టైల్‌కు, కాన్ఫిడెన్స్‌కు నిదర్శనం. ఆమె ఫోటోషూట్స్ ఎప్పుడూ కూడా వైరల్ అవుతుంటాయి. ప్రతి ఫోటోతో కొత్త ఆహ్లాదకరమైన ఫీల్‌ను క్రియేట్ చేయగల శ్రావంతి, ఈ సారి స్ట్రీట్ స్టైల్‌ను హైలైట్ చేస్తూ తన ట్రావెల్ లుక్‌తో ఫ్యాషన్ స్టేట్మెంట్ ఇచ్చారు. ఈ పిక్స్ చూసిన నెటిజన్లు శ్రావంతి స్టైల్‌ను మెచ్చుకుంటూ కామెంట్స్ చేస్తున్నారు. ఇప్పుడు శ్రావంతి తన గ్లామర్ లుక్‌తో పాటు యాక్టింగ్ ప్రతిభతో మరింత అవకాశాలను దక్కించుకుంటున్నారు. ప్రస్తుతం ఆమె కొత్త టీవీ ప్రాజెక్టులతో బిజీగా ఉంటోంది, త్వరలోనే వెబ్ సిరీస్‌లోనూ కనిపించబోతున్నట్లు సమాచారం. శ్రావంతి ఇలా ప్రతిసారి తన కొత్త లుక్, హాట్ ప్రెజెన్స్‌తో టాక్ ఆఫ్ ది టౌన్ అవుతుంటారు. ఈ పిక్స్ ఆమె ఫ్యాన్ ఫాలోయింగ్‌ను మరింత పెంచుతాయనడంలో సందేహమే లేదు.

# రష్మిక అడగడం కాదు
# వాళ్లే పెంచేస్తారు..!



ఐతే రష్మిక్ సినిమాలో ఉంది అంటే ఆ పాత్రకు పూర్తిస్థాయి న్యాయం జరిగినట్లు. నేషనల్ క్రష్ రష్మిక కెరీర్ ఒక రేంజ్ ఫాం లో కొనసాగుతుంది. అదేంటో రష్మిక చేసిన సినిమాలన్నీ వరుస బ్లాక్ బస్టర్స్ అవుతున్నాయి. బాలీవుడ్ లో యానిమల్ తో సెన్సేషనల్ హిట్ అందుకున్న అమ్మడు లేటెస్ట్ గా పుష్ప 2 తో మరోసారి అదరగొట్టేసింది. పుష్ప 2 సినిమాలో శ్రీవల్లి పాత్రలో రష్మిక సూపర్ అనిపించేసింది. పుష్ప 1 లో కన్నా ఈ పార్ట్ లో ఆమెకు కాస్త స్కోప్ ఎక్కువ దొరికేసింది. ఇక దొరికిందే ఛాన్స్ అన్నట్టుగా రష్మిక ఇంప్రెస్ చేసింది. ఐతే రష్మిక్ సినిమాలో ఉంది అంటే ఆ పాత్రకు పూర్తిస్థాయి న్యాయం జరిగినట్టు. పుష్ప 2 లో శ్రీవల్లి పాత్రతో అది మరోసారి ప్రూవ్ చేసింది అమ్మడు. యానిమల్ హిట్ తోనే రష్మిక కు భారీ ఆఫర్లు వస్తుండగా పుష్ప 2 ఎఫెక్ట్ తో మరిన్ని క్రేజీ ఛాన్స్ లు వచ్చేలా ఉన్నాయి. అంతేకాదు రష్మిక మరీ ఆలోచిస్తే ఆమె తీసుకుంటున్న రెమ్యునరేషన్ కి ఇంకా పెంచి ఇచ్చేలా చూస్తున్నారు. హిట్ కొట్టిన హీరో అయినా హీరోయిన్ అయినా రెమ్యునరేషన్ టాప్ లేపేస్తారని తెలిసిందే. యానిమల్ హిట్ అయిన టైంలోనే రష్మిక రెమ్యునరేషన్ గురించి ప్రత్యేక డిస్కషన్ జరగ్గా ఇప్పుడు అది నిజం చేసేలా ఉంది. కథ నచ్చితే రెమ్యునరేషన్ గురించి హీరోయిన్స్ పెద్దగా పట్టించుకోరు కానీ ఆమెకు మార్కెట్ లో ఉన్న డిమాండ్ ను బట్టి నిర్మాతలే సినిమా సినిమాకు కథానాయికల రెమ్యునరేషన్ పెంచేస్తారు. అందులోనూ వరుస బ్లాక్ బస్టర్ హిట్ కొడుతున్న హీరోయిన్ అయితే మాత్రం అడిగిన దానికన్నా ఎక్కువే ఇస్తారు. పుష్ప 2 కోసం రష్మిక దాదాపు రెండు సినిమాలకు ఇవ్వాల్సిన డేట్ ఇచ్చిందట. ఆ విషయాన్ని నిర్మాత చెప్పి షాక్ ఇచ్చారు. సో ఆమెలా సినిమా కోసం కమిటెడ్ గా ఉన్న కథానాయికలకు రెమ్యునరేషన్ కాస్త ఎక్కువ ఇచ్చినా పర్లేదని చెప్పొచ్చు. పుష్ప 2 ప్రమోషన్స్ లో పాల్గొనడమే కాదు సోషల్ మీడియాలో పుష్ప 2 గురించి పెట్టే ప్రతి కామెంట్ కు రష్మిక ఓపికగా రెస్పాండ్ అవుతుంది. రష్మిక డెడికేషన్ తో ఆడియన్స్ ని ఆమె ఫ్యాన్స్ గా మార్చేసుకుంటుంది. ప్రస్తుతం రష్మిక కుబేర, గర్ల్ ఫ్రెండ్, సికిందర్ సినిమాల్లో నటిస్తుంది. కుబేర సినిమాలో కూడా ఆమెకు మంచి రోల్ దక్కిందని తెలుస్తుంది.

# ఫిష్ వెంకట్ ను ప్రభుత్వం తరపున ఆదుకుంటాం: తెలంగాణ మంత్రి



టాలీవుడ్ సినీ ఇండస్ట్రీలో తన యాక్టింగ్, కామెడీ, రౌడీయిజం తో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటుడు ఫిష్ వెంకట్.. ఇప్పుడు చావుబతుకుల మధ్య ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్నారు. ఆయన ఆరోగ్యం క్షీణిస్తుండడంతో అభిమానులు, సినీ ప్రియులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కుటుంబ సభ్యులు ఆవేదన చెందుతున్నారు.కొన్నేళ్లుగా రెండు కిడ్నీలు పాడవడంతో డయాలసిస్ ద్వారా ఫిష్ వెంకట్ చికిత్స పొందుతున్నారు. ఇప్పుడు మేడ్చల్ జిల్లా బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ లో ఉన్న ఆర్ బీఎం హాస్పిటల్ లో ట్రీట్మెంట్ అందుకుటున్నారు. ప్రస్తుతం ఆయన వెంటిలేటర్పై ఉన్నారు. దీంతో సినీ ఇండస్ట్రీలో నుంచి ఎవరైనా వచ్చి ఆదుకోవాలని కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారుతాజాగా ఆయనను తెలంగాణ పశుసంవర్ధక, క్రీడలు, యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీహరి పరామర్శించారు. తక్షణ వైద్య ఖర్చుల కోసం ఫిష్ వెంకట్ కుటుంబానికి లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. వారితో మాట్లాడి ధైర్యం చెప్పారు. పలువురు వైద్యులతో చర్చించి ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకున్నారు. ఫిష్ వెంకట్ పరిపూర్ణ ఆరోగ్యవంతులుగా మారి మళ్లీ నటనా జీవితం కొనసాగించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.ఫిష్ వెంకట్ అన్న పరిస్థితి కోసం వాట్సాప్ గ్రూపుల్లో చూసి బాధపడ్డానని చెప్పారు. ఏం జరిగిందో తెలుసుకుని పరామర్శించడానికి వచ్చానని అన్నారు. తెలంగాణ మారుమూల యాసను వెండితెరకు పరిచయం చేసిన వారిలో ఫిష్ వెంకట్ ఒకరని తెలిపారు. చాలా కింద స్థాయి నుంచి కళా నైపుణ్యంతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారన్నారు.ఫిష్ వెంకట్ ఆరోగ్యం మెరుగుపడాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ఆయనకు మంచి జరగాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. కుటుంబసభ్యులతో మాట్లాడినట్లు వెల్లడించారు. చికిత్స విషయంలో ఇంకా ఏమైనా అవసరం ఉంటే ఆదుకుంటామని చెప్పినట్లు పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం తరపున సహాయం చేస్తామన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి విషయం తెలియజేస్తానని వెల్లడించారు.

%Editor, Printed, Published and Owned by RACHAKONDACHANDRASEKHAR RAO%, »»%HNO-14-15/3, INDIRA GANDHI NAGAR, VELDURTHI, VELDURTHI MANDAL, KURNOOL DIST, ANDHRAPRADESH..RNI APTEL/2023/88231 Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A. BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP . E-mail: yuvatharamtelugudaily@gmail.com, Cell: +9199899 24749.